
గృహలక్ష్మి

VOL. 20. NO. 2.
FEBRUARY 1951.



AS. 6

GRIHA LAKSHMI


LADIES' HOME JOURNAL

గృహలక్ష్మి

స్త్రీల సచిత్ర మాసపత్రిక

GRIHALAKSHMI

LADIES' TELUGU MONTHLY




'GRIHALAKSHMI' GRIHA

సంపాదకుడు

డాక్టరు కె. యన్. కేసరి

సంపుటము ౨౦ ఫిబ్రవరి 1951 సంచిక ౨



సాలుచందా మొదలగునవి

ఈ సచిత్రమాసపత్రిక సాలుచందా **రు.4-8-0.** అర్ధసంవత్సరపు చందా **రు.2-8-0.** అంతకు తక్కువ కాలపరిమితి చందా పద్ధతిలేదు. విడికాపి ఆరు అణాలు. చందాదారులు ఏమాసమునుండియైన ప్రారంభము చేయవచ్చును. విడికాపీలు వలయువారు వాని విలువకొఱకు తపాలాబిళ్లలు పంపవలయును. వీ. పీ. పద్ధతి వ్యయమూలకము. బర్మాకు రేట్లు ప్రత్యేకము.

ప్రకటనలు

ముఖ్యముగా స్త్రీలకందీయవలసిన వస్తువులనుగూర్చి ప్రకటించుటకీపత్రిక ఎంతయు అనువైనది. ప్రకటన చార్జీలు ప్రతిమాసము ముందుగానే చెల్లింపవలయును. కాలుపులకు తక్కువయైన ప్రకటనలు చేకొనజాలము. రేట్లకొఱకు వ్రాయునది.

వ్యాసములు వ్రాయువారికి

వ్యాసముల ముఖ్యోద్దేశము స్త్రీజనాభ్యుదయమైయుండవలెను. అవి సంగ్రహముగ నున్న శీఘ్ర ప్రచురణకు వీలగును. ఒకేప్రక్క సిరాతో స్పష్టముగ తప్పులులేక వ్రాయవలెను. భాష గ్రాంధికముగాని, వ్యావహారికముగాని కావచ్చును; రెండును కలిపి వ్రాసిన అంగీకరింపబడవు. వ్యాసముల ప్రకటించుటలో సంపాదకులకు సర్వహక్కులు గలవు. ప్రకటింప నంగీకరింపబడినపుడు మాత్రము రచయితల కట్లు తెలుపబడును. విమర్శనార్థము పంపు గ్రంథములు రెండుప్రతులు పంపవలెను. రిప్లైకార్డు వ్రాసిననే బదులివ్వబడును.

సంచికలు చేరనిచో

సంచికలు చేరనిచో ఆయామాసములందు వెంటనే మాకు తెలుపవలయును. చిరునామామార్పును తెలుపకుండుటచే కాపీలు చేరనివారికి తిరుగ పంపజాలము. సంచికలు చేరనివారు తమతమ పోస్టాఫీసులలో కంప్లైంటును చేయునది.

చిరునామా మార్పు

చిరునామాయందు మార్పుఉండుచో ముందుగానే తెలుపవలయును. ఇట్లు తెలుపనిచో కాపీలు తిరుగ పంపజాలము.

ముఖ్యమైన గమనింపు

చందాదారులుగ చేర్చుకొనుమని వ్రాయు ఉత్తరములు, ఇతరమైన ఉత్తరములు మానేజరు, గృహలక్ష్మి, రాయపేట, మదరాసు అను చిరునామాకే వ్రాయవలయును. చెక్కులు, మనియార్డర్లు, పోస్టలు ఆర్డర్లు 'కేసరికుటీరం లిమిటెడ్' పేర పంపవలెను.

చెక్కులు మద్రాసు బ్యాంకులపైననే పంపవలెను.

శోభనాచలవారి "తిలోత్తమ" లో
అంజలీదేవి - నాగేశ్వరరావు

విషయసూచిక



ప్రధానవ్యాసం : త్యాగరాజరాధనోత్సవములు 65
శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారిని :
    శ్రీ రాజాజీ ప్రశంసించుట 67
గృహలక్ష్మి : తంగిరాల శ్రీనివాసులు
    ,, భళ్లముడి సీతారామమూర్తి 68
"గృహలక్ష్మి స్వర్ణకంకణము" : 69
22-వ అఖిలభారత మహిళా మహాసభ, బెంగుళూరు :
హన్నాసేన్ సతిగారి అధ్యక్షోపన్యాసము 70
శారదలేఖలు 73
కొలుట్లాధిప చెన్నకేశవరమా కాంతా మనోనాయకా:
    గంటి కృష్ణవేణమ్మగారు 77
ఐక్యరాజ్య సమితికి చెందిన 22 దేశాల సాంఘిక
    వ్యవహార ప్రతినిధులు : (పటము) 78
ఆకుకూరలు వాట్ల ప్రాముఖ్యం :
    పంద్రంగి వెంకట లక్ష్మమ్మగారు 79
గృహపరిశ్రమ పాఠ్యప్రణాళిక :
    శ్రీమతి కె. వి. యల్. సావిత్రీదేవిగారు 82
ఎలిజబెత్ రాకుమారి రెండవసంతానం కుమార్తె,
    నామకరణ మహోత్సవం : (పటము) 88
పాకకళ :
అత్రేయపురపు సుందరీశ్వరీజ్ఞాన ప్రసూనాంబ 89
గృహవైద్యము 90
బ్రతుకుతెరువు 92
బ్రిటిష్ సైన్యంలో దాదులుగా పనిచేయను తర్ఫీదు
ఆయిన సోదరీమణులు ఉద్యోగపు దుస్తులలో
బారులుదీరి నిల్చియున్నారు: (పటము) 94
ఇంటిపనులలో మెళుకువలు : లీలావతిగారు 96
త్యాగమూర్తి :
    శ్రీమతి ఆర్. యస్. అన్నపూర్ణాదేవిగారు 97
భాగ్యవతి : వేంకటేశ్వరశాస్త్రిగారు 100
సాధ్వి : వంగల వాణీబాయిగారు 101
పుణ్యస్మృతి : స్వస్తిశ్రీగారు 103
ముక్తాంబ : దేశిరాజు భారతీదేవిగారు 106
ఆదర్శమిథునం :
    శ్రీ చీమలపాటి సూర్యనారాయణగారు 110
లోకవార్తలు 113
తీర్మానములు 115
పుష్పచయము 116
సంపాదకీయములు 119
హారతిగీతము : సూ. రామమోహనరావుగారు 121
స్వీకారము 122
పంచాంగము 128






త్యాగసేవాసక్త, గానకళా విశారద, విద్యాసుందరి

బెంగుళూరి నాగరత్నంగారు

నృత్యశాస్త్రం లక్షణములు వివరించిన

దివ్యనాటకమూర్తి



జయజయ గృహలక్ష్మీ సఖి ! జయజయ లలితాంధ్ర మధుర సారస్వతమా !
జయజయ లలనా రత్నమ ! జయజయ విద్యాప్రబోధ ! జయ కల్యాణీ !



త్యాగరాజారాధనోత్సవములు

యథారీతి ఈ సంవత్సరమున్నూ తిరువాయూరునందు శ్రీ త్యాగరాజారాధనోత్సవములు కడువైభవముగా జరిగినవి. ఈ సంవత్సరమున విశేషమేమనగా ఆహ్వాన మొనర్చినది గౌ. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పాకల రాజమన్నారుగారు. ప్రారంభోత్సవము సల్పినవారు భారతరిపబ్లిక్ హోంశాఖామంత్రి, మాజీ గవర్నర్ జనరల్ శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు. అయితే వారుభయులున్నూ తమ తమ అధికారాధిక్యతలమరచి త్యాగరాజు భక్తకోటిలో తాము నొక్కొక్కరుగా భావించుకొని వారితోకలిసిమెలిసి శ్రీ త్యాగరాజ స్వాములయందు తమభక్తి ప్రపత్తులను వెల్లడించి ప్రబోధముల గావించిరి.

ఈ ఆరాధనములు కొలది స్వరూపస్వభావముల నేర్పరచుటయేగాక, గుర్వారాధన యందును ఇరుపక్షములై ఉన్న విద్వాంసుల నేకమొనర్చి, త్యాగరాజస్వామి తన గానామృతమున తన్పుచు నుపాసించిన అద్వైతభావము నాచరణలో చూపిన స్వాముల ప్రశిష్యరత్నమగు త్యాగసేవాసక్త, విద్యాసుందరి, గానకళా విశారద శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారిని శ్రీ రాజాజీగారు విస్పష్టవచనములతో ప్రశంసించుట హర్షదాయకము.

శ్రీ నాగరత్నమ్మగారు ఆరాధనోత్సవముల అనంతరం హిందుపత్రికా విలేఖరితో తెల్పిన భావములును గమనార్హములు, ఈ ఆరాధనములు, త్యాగరాజస్వామి తమిళనాడున నివసించినవాడగుటచే అచ్చటనే జరుగుచున్నవి; అది న్యాయముకూడ. నేడు సంగీతకళయన్న తమిళ విద్వాంసులనే హెచ్చుగా వరించియున్నదిగదా. ఆయా కారణములచే హెచ్చుగా తమిళ ప్రాజాపత్యముననే ఈ ఆరాధనలు జరుగుచున్నవి. 'ఆంధ్రులు ఆరంభశూరులు, సన్నాహశక్తి రహితులు' అని మేము పలుమారు చెప్పియే యున్నాము. అరవలకు కార్యదీక్షాదక్షతలు, సన్నాహశక్తి మిక్కుటమేగాని, వారి యుత్సవములలో కొంత వైభవాతిశయము, ప్రదర్శనాడంబరము తప్పనిసరిగా కన్పించుచుండుటయు పరిపాటే. ఈ సంగతినే శ్రీమతి నాగరత్నమ్మగారెత్తిచూపి, త్యాగరాజవంటి దైవీసంపత్తిగలవారి ఆరాధనకు భక్తిభావమును, నిరాడంబరత్వమును, శాంతియు, సంకీర్తన రూపకమగు ఉపాసనయు అవసరములు గావున వానికే హెచ్చుగా ప్రాముఖ్యము నివ్వవలసినదని హెచ్చరించి యున్నారు.

వయోవృద్ధయు, తమజీవిత సర్వస్వము గురుపీఠమున నర్పించిన 'సన్యాసిని'యునైన నాగరత్నమ్మగారియెడ (అరవ) సంగీత విద్వాంసులకుగల భయభక్తులను తాము పదిసంవత్సరములనాడే గుర్తించితిమని శ్రీ రాజాజీగారన్నారుగదా. ఆ భక్తి ప్రపత్తితోనే, వారు శ్రీ నాగరత్నమ్మగారి హెచ్చరికను సద్భావమున గైకొని రాగల యుత్సవములలో ఆచరణలోనికి తెత్తురని ఆసించుచున్నాము.



త్యాగరాజారాధనోత్సవములు

త్యాగసేవాసక్త, విద్యాసుందరి, గానకళా విశారద

శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారిని

శ్రీ రాజాజీ ప్రశంసించుట

10 సం॥ల క్రిందట నేను తిరువాయూరు వచ్చినప్పుడు త్యాగరాజారాధనోత్సవములను సందర్శించడం సంభవించింది. శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారు తమ సర్వస్వమును శ్రీ త్యాగరాజ పీఠమున కర్పించెనని అప్పుడు వింటిని. అంతకుముందు నాగరత్నమ్మగారి సంగీతమును గ్రామఫోను ప్లేట్ల ద్వారా వినియుంటిని. ఆ ఉత్సవములలో సంగీత విద్వాంసులందరును నాగరత్నమ్మగారి యెడల భయభక్తులను చూపుట కనుగొంటిని. అందుకు కారణమును హెచ్చుగా వెతుక నక్కరలేదు. అంతకుముందు త్యాగరాజారాధనను వేరువేరుగా చేయుచుండిన పార్టీలవారు నాగరత్నమ్మగారి కృషివల్లనే కూడి ఏకసంస్థగా నేర్పడిరి. త్యాగరాజ సందర్భముగా నిదియొక్క గొప్ప విజయము. ఆమె భక్తి ప్రపత్తులను నేను మెచ్చుకొంటిని. వాస్తవము చెప్పవలెనంటే, నాగరత్నమ్మగారి కిదివరలో చేసిన వాగ్దానము ననుసరించియే నేనీరోజున ఇచ్చటికివచ్చి ఈ ఆరాధనోత్సవములలో పాల్గొనుచున్నాను. సంగీత ప్రియులు, విద్వాంసులు "నేటికాలపు ఈ సన్యాసినికి" జోహారు లర్పింపవలసియున్నది.

శ్రీమతి నాగరత్నమ్మగారు, శ్రీ రాజాజీగారు తన్నుగూర్చి పల్కిన హితవాక్యములకు కృతజ్ఞత తెల్పి "త్యాగరాజ జ్ఞాపకార్థమై మేముచేసిన యత్కించిత్సేవయు, స్వామియందుగల దైవాంశ ప్రేరితమే" అని నుడివిరి.

అయిదు రోజులు త్యాగరాజారాధ నోత్సవములుజరిగి ముగిసిన అనంతరము శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మగారు తమ అభిప్రాయము నిట్లని హిందూపత్రికా విలేఖరితో నుడివినారు:—

ఈ ఉత్సవములు చక్కని ప్రదర్శనముగా సాగిపోయినవి. కాని వీనిలో భక్తిభావము మృగ్యముగానున్నది. ఇందు ఆత్మసమర్పణకన్నను హెచ్చుగా అతిశయము, ఆడంబరము కన్పించినవి. చాలమంది సంగీత విద్వాంసులు ఈ సమయముయొక్క ప్రాశస్త్యమును గమనించలేదని నాకు తోచుచున్నది. వారీయుత్సవములను తమ పాండిత్య ప్రకర్షను వెలిబుచ్చుట కొక సమావేశముగా పరివర్తన మొనర్చుటకు ప్రయత్నించిరి. సంగీత సభకు త్యాగరాజ దేవాలయమునకుగల సంపూర్ణమగు స్వరూపస్వభావభేదములను గుర్తించి యుండవలసినది.

ఇట్టి పవిత్ర సమయములందు స్వరప్రస్తారములను ప్రోత్సాహింపరాదు. ఈ ఉత్సవములలో ప్రతిరోజును కనీసము 2 గం॥ల కాలమైనను త్యాగరాజస్వామి గర్భగుడిలో సంకీర్తనము జరుగవలయును. ఈ సంవత్సరము ఊపిరాడకుండా కార్యక్రమ మేర్పరుపబడినది; అందుచే శబ్దవిస్తరణ యంత్రముల సందడిలేకుండా సద్దుగా స్వాముల నారాధించుట కష్టసాధ్యమాయెను.

త్యాగరాజస్వామి కీర్తనలను ప్రచారము గావించుటకు ఇంకను పెక్కుమంది స్త్రీలు ముందుకు రావలెను. తిరువాయూరులో సంగీత పాఠశాలలు, ఆశ్రమములు, భజనమందిరములు, గ్రంథాలయములు వెలయవలసిన అగత్యమున్నది. అందుచే నీపవిత్రస్థలము త్యాగరాజసేవా తత్పరమగు విజ్ఞానక్షేత్రము కాగలదు.

[శ్రీ నాగరత్నమ్మగారు తిరువాయూరున నెలకొల్పగా ఆరాధింపబడుచున్న శ్రీ త్యాగరాజస్వామి విగ్రహపటము ముఖపత్రమునగలదు. గృ॥సం॥]

గృహలక్ష్మి

సిరిమూర్తు లొలుకు చుండెడి
వరకాంతుల జిమ్ముచున్న వైభవసుఖ సం
స్మరణమ్ము విశాలాంధ్రకు
నిరతమ్ము నొసంగుచుమ్మ నిజగృహలక్ష్మీ!

నీరాక కెదురు జూచుచు పా
రాయణ జేయుచుండు ప్రతిగృహమెపుడున్
ఆ రామనామమటు ల
న్నీ రమ్యంబైన పేరు నిజగృహలక్ష్మీ!

"నెల కేల వచ్చుచున్నది?
సలలితముగ దినదినంబు చక్కగరాకన్
నిలువగ లేమిక యంచును"
పలుకుచునున్నారు ప్రజలు ప్రతిగృహలక్ష్మీ!

"మృగరాజు" నీదుజనకుడు
నగుమోమున నీవు కేకి నైపుణ్యమునన్
సొగసగు రూపెత్తితివే
జగతిని నీజన్మవింత; సరి గృహలక్ష్మీ!

పాకము సాహిత్యమ్మును
లోకములో జరుగు చిత్రలోలిత కథలన్
ఇంకెన్నో కళలనేర్పుచు
పంకజముఖి నామమందు మనుగృహలక్ష్మీ!

హర్షముతో నాశీస్సుల
వర్షము కురిపింపబడుచు వరలును ధరపై
కర్షకుని భంగిశ్రమయు, మ
హర్షికి సరి మతియు కల్గి హాగృహలక్ష్మీ!

తంగిరాల శ్రీనివాసులు.

* * *

కల్గియున్నంతదానితో గడుపుకొనుచు
తృప్తయై యిల్లుపిల్లల దిద్దుకొనుచు
తగినవేసంబు, లౌకిక ప్రగతి గల్గి,
అలరు కాంతయె 'గృహలక్ష్మి' యగును దేవ!


కలిమిలిచెలిమికి నింతైన గర్వపడక
లేమివేళల వెతలకు లెక్కగొనక
గొంతికోర్కెల కెడబడి, గుట్టుకల్గి
అలరుసాధ్వియె 'లక్ష్మి' గావలయు దేవ!

మధురహృదయము, నన్నిట మంచితనము
ఓర్మి మృదుభాషణంబునఁ గూర్మిగల్గి
దుఃఖసుఖముల నొరులకు దోడుపడుచు
అవధిదాటని సతి 'లక్ష్మి' యగును దేవ!

మనసునన్ మాటఁ గాయ కర్మములలోన
ప్రేమనర్థించి, యర్పించి ప్రీతినొందు
శీల రక్షణ లక్ష్య సశ్రీక లక్ష్మి
యాకుటుంబిని 'లక్ష్మి'యే యగున దేవ!

భళ్లముడి సీతారామమూర్తి.

"గృహలక్ష్మీ స్వర్ణకంకణము"



ఈసారి

శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ గారికి

ఇవ్వబడును.

శ్రీమతి అన్నాప్రగడ చన్నగంటమ్మగారు

ఎం.ఏ.ఎల్.టి.

అధ్యక్షతవహింతురు.

2-3-1951

శుక్రవారం సాయంకాలం 4 గం॥లకు మదరాసు రాయపేటలో

కేసరికుటీరం, నెం. 15 వెస్ట్‌కాట్ రోడ్డున,

ఈ ఉత్సవము జరుపబడును.

ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

22 వ అఖిలభారత మహిళా మహాసభ, బెంగుళూరు.

శ్రీమతి హాన్నా సేన్ సతిగారి అధ్యక్షోపన్యాసము

28-1-51

శ్రీమతి హాన్నా సేన్ సతిగారు తమ అధ్యక్షోపన్యాస ప్రారంభమున పూర్వాధ్యక్షురాండ్రగు ముత్తులక్ష్మీరెడ్డి, కజిన్సుసతి, కమలాదేవి చటోపాధ్యాయ, విజయలక్ష్మీపండిట్, రాజకుమారి అమృతకార్, హాన్సామెహతా, రాణీలక్ష్మీబాయి రాజవాడే, ధన్వంతరి రామారావుసతి, హిల్లారుస్తుంజీ ఫరీదూంజీ, ఊర్మిలా మెహత, షరీఫ్ హామీదాలీసతి, అనసూయబాయ్ కాళెగార్లు మహిళోద్యమ ప్రాపకమునకై గావించినకృషిని ప్రస్తావించి వారిలో పలువురింకను జాతీయ అంతర్జాతీయ రంగముల గావించుచున్న విశేషమైన సేవను ప్రస్తుతించిరి. ఆ తరువాత కీ॥ శే॥ శ్రీమతి ముత్యాల సరోజనీదేవిగారు నాయకత్వమును ప్రత్యేకముగా ప్రశంసించిరి.

తర్వాత ప్రపంచమున నేడు తాండవించుచున్న విరోధ శక్తులను స్పృశించి యుద్ధవాయువులను సూచించి, ప్రపంచాభ్యుదయమునకు శాంతి వాతావరణావసరమును వివరించి అందుకై భారతజాతీయ ప్రభుత్వమును శ్రీ జవహరిలాలు పండితుని నాయకత్వమున గావించుచున్న తీవ్రప్రయత్నములను ప్రస్తావించి భారత మహిళలు అందుకు గావింపవలసిన దోహదముల నుద్ఘాటించిరి.

ఈ సందర్భముననే ఇండోనేషియా భారత ప్రభుత్వసాయమున స్వాతంత్ర్యము సాధించుట నుగ్గడించి, చీనా ప్రజాప్రభుత్వము ఐక్యరాజ్యసమితిలోనికి ప్రవేశముకల్గి అర్హస్థానము పొందినగాని ప్రపంచశాంతికి పునాది ఏర్పడజాలదని వివరించిరి. భారతదేశమునకు ఐక్యరాజ్యసమితి యందును, వివిధోప సంఘములందును సభ్యత్వము లభించినదిగావున వానిని సద్వినియోగము నొనర్చుకొనుట, కీసభవారు ఉపాయముల నరయుదురుగాకయనియు హెచ్చరించిరి.

అంత భారతదేశము 26-1-50 న స్వతంత్రమగు రిపబ్లిక్‌గా అవతరించుటను ప్రస్తావించి, భారతాభ్యుదయమునకు తద్వారా ఏర్పడిన మహదవకాశములను వివరించి వెనుక మనము కలలుగన్న వానినన్నిటిని సాధించుటకు కృషిచేయవలయునని సోదరీమణులను హెచ్చరించిరి. నూతన భారత ప్రభుత్వము సాగించుట కేర్పడిన "రాజ్యాంగ చట్టమునందు విస్పష్టవచనముల సర్వజన సమత్వము అంగీకరింపబడినది" అని నుడివిరి. దాని నవకాశముగాగొని స్త్రీలుగాను పౌరులుగాను గావింపవలసిన కృషిని వివరించిరి. చిరకాలము నాడే స్త్రీకి వోటుహక్కు ఏర్పడినదనియు, నేడు వయోజన వోటింగుహక్కు కూడా సిద్ధించినదనియు, అందుచే రాజకీయముల స్త్రీల ప్రాముఖ్యత విస్తరించినదనియు, నేడికవారు జాతీయాభ్యుదయమునకై గొప్పశక్తిని ప్రదర్శింపవచ్చుననియు హెచ్చరించిరి. ఇన్నాళ్ళుగా స్త్రీలు అల్పస్వల్పముగా ప్రాతినిధ్యముగల్గి ప్రభుత్వ సంస్థల కృషిచేయుచునే యున్నారనియు, గృహాంగణముననే చిక్కువడియున్న స్త్రీ క్రమముగా విడుదల గాంచుచున్నది గావునను, నాటికి నాటికివారి విద్యాసంపత్తి హెచ్చుచున్నదిగావునను, స్త్రీ ఇంతవరకు తాను ఇంటిలో చూపిన దయార్ద్ర హృదయమును, బుద్ధికుశలతను విశాలమైన బయట కూడ చూపవలసియున్నదనియు ఉద్ఘాటించిరి. "ఇంటిపనులలో ఆమె చేయుచుండిన బండచాకిరిని తగ్గించి, హెచ్చుగా సంఘసేవ చేయుట కవసరమగు తీరిక కలుగచేయుటకు ఆమె శాస్త్రసహాయమును పొందవలసియున్నది. స్త్రీ సంస్థలు తమ అత్యధిక శక్తియుక్తులచే స్త్రీల రాజకీయ స్వాతంత్ర్యమునకు కృషిచేసియున్నను ఇంకను అవి విశేషకృషిసల్పి ఎంతో సాధింపవలసియున్నది. మిగత స్త్రీలను ఆ సంస్థలు

మిక్కిలిగా ప్రబోధించి వారికి సంప్రాప్తమైన విశాలమగు అవకాశములను తెలియచెప్పవలయును. తన్మూలమునవారు ఇంట కాపాడుచుండిన సత్సాంప్రదాయములకు లోటురానివ్వకుండ శాంతి సౌష్ఠవములతో కూడిన సంఘనిర్మాణమునకు తోడ్పడగలరు. అట్టిది చేకూరినగాని స్త్రీకి ఆప్యాయమగు గృహము శాశ్వతమును సురక్షితమును కాజాలదు" అనియు తెల్పిరి.

"స్త్రీల రాజకీయాభ్యుదయముతో గుదిగుచ్చబడినవే వారి విద్యాసముపార్జనావకాశములున్ను, అజ్ఞానము, నిరక్షరాస్యతగలచోట నిలకడగల అభివృద్ధి కలుగజాలదు. స్త్రీకి విద్య అనవసరమన్న భావముండినరోజు అంతరించి, స్త్రీకి విద్య అవసరమనియు, నూతనముగా సంప్రాప్తించిన వోటింగుహక్కు దృష్ట్యా స్త్రీ ఇంటా, బయటా ఉభయత్రా నిర్వహింపవలసిన విధులకు వీలుకల్గించు ప్రత్యేక విద్యావిధానము ఆమె కవసరమనియు గుర్తింపపడుచున్నది" అని తమ హర్షమును తెల్పిరి. ఈ సందర్భమున, ఇటీవల ఏర్పడిన యూనివర్శిటీ కమిషన్ రిపోర్టునందు స్త్రీ విద్యనుగూర్చి వ్రాసినదాని నుగ్గడించిరి. ఆ రిపోర్టున స్త్రీవిద్యకు సంబంధించిన భాగములో "స్త్రీవిద్యావ్యాపకమున కింకను ఎక్కువ అవకాశము నివ్వవలయునుగాని తగ్గింపరాదు. స్త్రీలకు పౌరులుగాను, తల్లులుగాను రాణించుట కవసరమైన విద్యావశ్యకత తెలియగలందులకు విజ్ఞానవేత్తలు వారిని సరిగా ప్రబోధమొనర్చి మార్గము చూపవలసి యున్నది. స్త్రీ ముఖ్యముగా 'గృహలక్ష్మి' యేయైనను ఆమెకిల్లే ఇహలోకమని, వాకిలే వైకుంఠమని గిరిగీయరాదు." అన్న వాక్యముల నుదహరించి—"స్త్రీలకో పురుషులకో మాత్రమే విద్య ప్రత్యేకపరచవలసి వచ్చుచో— అది స్త్రీలకే ప్రత్యేకపరచవలయును. అప్పుడది అవశ్యముగ భవిష్యత్సంతతులకును ప్రసరించును." అని ఉజ్జ్వలముగ వారందు పలుకుటను ఎత్తిచూపిరి. ఇంకను ఆమె ఇట్లన్నది: "ఇదివరలో ప్రభుత్వములకు డబ్బు చాలనప్పుడు స్త్రీవిద్య ఖర్చును కుంచించుటే పరిపాటి. నేడుదయించిన క్రొత్తభావము ననుసరించి స్త్రీవిద్యకే ఇక ప్రాధాన్య మివ్వబడునని ఆశింపవచ్చును."

పిదప విద్యాధిక్యతవల్ల స్త్రీలకు కల్గుచున్న నూతన సేవావకాశములను వివరించుచు ఉపాధ్యాయ వృత్తితో ప్రారంభమై స్త్రీలు వైద్యులుగాను, నర్సులుగాను, మంత్రసానులుగాను, ఆరోగ్యప్రేక్షకులుగాను పనిచేయుచున్నారనియు తెల్పి "ఇటీవల వకీల్లుగాకూడ మెరయుచున్నారు. వీనితోపాటు కార్మికులుగాను, ఆఫీసులలో గుమాస్తాలుగాను, శక్రటరీలు, స్టెనోగ్రాఫర్లు, బస్‌కండక్టర్లుగాను పరిపరి విధములపని చేయుచున్నారు. క్రొత్తరాజ్యాంగ చట్టమున స్త్రీ పురుషభేదములేకుండ అన్ని ఉద్యోగములకు పౌరులందరికి అర్హత గలదనుటలో స్త్రీలకు గల సేవావకాశములు అతివ్యాప్తములైనవి. స్వతంత్రభారతమున స్త్రీలు విదేశముల రాయబారులుగను, రాజకీయ సేవికలుగను నియమింప బడుచున్నారు. సైన్యములోని వైద్యశాఖలోను, పోలీసుశాఖలోను స్త్రీలు చేర్చుకోబడుచున్నారు. ఈ ఉద్యోగములన్నియు ఇదివరలో పురుషులకు మాత్రమేలభ్యమయ్యెవి. కేంద్రప్రభుత్వమేర్పరచిన జీతాల కమిషన్ వారు 'ఒకేరకమైన పనికి ఒకేరకమైన జీతము' అన్న సూత్రమును పేర్కొనిరి. నూతన రాజ్యాంగచట్టమునను అదియే చేర్చబడినది. పై ఉద్యోగములన్నిటను దాని ననుసరించి స్త్రీ పురుషులకు సరిసమానముగా జీతము లిచ్చుచున్నారు" అని పల్కిరి.

ఆ తరువాత హిందూకోడ్డు బిల్లునెత్తుకొని దానివల్ల స్త్రీలకు సంప్రాప్తము కాగల న్యాయశాస్త్రపు హక్కులను, వారసత్వము, వివాహము, వివాహవిచ్ఛేదము, బిడ్డల పోషకత్వము, అనేకొన్ని హక్కులను వివరించిరి. సముద్రమథనమంత పరిశోధనానంతరము ఇంకను హిందూకోడ్డుబిల్లు నధిక్షేపించుట హాస్యాస్పదమనిరి. ఈబిల్లులో స్త్రీలు కోరున వన్నియు లేకపోయినను, ఏమీలేని దానికన్నా సగమైన సమ్మతమనే అభిప్రాయముతోనే ఈ సభవారు దీనిని బలపరచుచున్నారనిరి. నిజమునకు భారతీయులందరికి చెందగల

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]



[illegible]

శారద లేఖలు

సౌభాగ్యవతి కల్పలతకు,

నెచ్చెలీ !

'నానాటికి నీవు లేఖలే వ్రాయుట మానుకొనుచుంటివేల ? ఎంత విశ్రాంతిలేని కార్యములందు నిమగ్నురాలవైయున్నను ఒక్క ఉత్తరము ముక్క వ్రాయుటకైన అవకాశము లేకుండెనా ?' అని యించించుక కినుకతో మందలించుచు నీవు వ్రాసిన లేఖ యిప్పుడే చదివితిని. నీజాబు వచ్చునప్పటికి నేనూర లేను. ఒకానొక యోగవ్యాయామ చికిత్సాలయ వార్షికోత్సవమును దర్శించు నవకాశము కలుగగా నద్దాని దర్శించుటకై యేలూరు వెళ్లితిని. పశ్చిమ గోదావరి జిల్లా యేలూరులో పడమర వీధియందు ఆ యోగవ్యాయామ చికిత్సాలయమున్నది. దాని స్థాపకులు, నిర్వాహకులు శ్రీయుత కమ్మ్మల అప్పన్నగారు. వారు యోగ వ్యాయామములందు కడునిపుణులు. కావున అనేకమంది శారీరక మానసిక వ్యాధిపీడితులు వారి వ్యాయామ శాలయందుండి యోగవిద్యచే రోగ విముక్తులగుచున్నారు.

కల్పలతా! ఆయోగ వ్యాయామ చికిత్సాలయము చూడగనే యోగవిద్యా ప్రభావముచే ఐహికాముష్మికములు రెండును సాధించిన మన ఆర్య ఋషుల యోగవిద్యా ప్రభావమును, మన ప్రాక్తన భారత వైభవమును, ఒక్కమారు స్ఫురణకు వచ్చినవి. పూజ్యులైన మన మహర్షులు 'శరీరమాద్యంఖలు ధర్మ సాధనమ్' అను నార్యోక్తి ననుసరించినవారై తమ యోగవిద్యా ప్రభావముచే తమ శరీరము జరారుజలచే పీడితముకాకుండ రక్షించుకొని ఆయురారోగ్యములచే చిరకాలము జీవించి 'పరోపకారార్థ మిదం శరీర' మను నార్యోక్తి ప్రకారము నిజశరీరమును మానవసేవార్థమై లోకకల్యాణార్థమై వినియోగించి తాము పునీతులై లోకమును పునీతమొనర్చిరి. పరంపరాగతమైన యీ యోగవిద్య భారత వర్షమున పరివ్యాప్తమై నాటికి నేటికిని అనేకమంది సాధనాపరులకు తావలమై విరాజిల్లుచు భారతవర్షము యోగభూమి యను కీర్తిని నిలబెట్టుచున్నది.

సామాన్య మానవానీకమునకు తెలియబడకుండ ఏగిరి గహ్వరములందో, ఏ సాంద్రారణ్యములందో ఏసరి ఝరీతటములందో, నివసించు యోగివరేణ్యుల మంటుంచుము. నిన్న మొన్న దివంగతులైన భగవాన్ రమణమహర్షి, శ్రీ అరవిందయోగి, పిచ్చమ్మ యోగిని మొదలైన మహనీయులు తమ పూర్ణయోగ ప్రభావముచే ప్రాచ్యపాశ్చాత్య ప్రపంచమునెల్ల నెట్లాకర్షించినదియు, కనులార తిలకించితిమిగదా! మన తెలుగుసీమ గూడ అనాదినుండియు యోగభూమి. భక్తికంటే జ్ఞానము, యోగము తెలుగు నాట యెక్కువ వ్యాప్తిగాంచి యున్నది. మఱియు నిందు జాతి మత వివక్షతగూడ లేదు. యోగివేమన, తరిగొండ వెంగమ్మ, పోతులూరి వీరబ్రహ్మము, గుంటూరు మస్తానయ్య, యడ్లరామదాసు, రంగావధూత, జ్ఞానమాంబ యోగిని పిచ్చమ్మ మున్నగు పెద్దలు యోగవిద్యయందు నిరూఢప్రజ్ఞులై బ్రహ్మతత్వ మెఱింగినవారై విరాజిల్లుట విదితమేగదా! అంతయేల మన తెలుగు నాట వాడ వాడల భిక్షుకులు పాడెడి పరమార్థ తత్వ ప్రతిపాదకమైన గేయములే ఆంధ్రుల యోగవిజ్ఞానాసక్తిని నిరూపించుచున్నవి.

పరంపరాగతమైన యీ యోగబీజము మన తెలుగు దేశమున నింకను బహుళ వ్యాప్తమైయున్నదనుటకు శ్రీ కమ్మ్మల అప్పన్నగారే ప్రత్యక్ష తార్కాణము.

అప్పన్నగారి కృషి ఆరంభమున యేలూరునందు నల్లగొండ రమణయ్యగారను వ్యాయామ ప్రవీణుని వద్ద కసరత్ నేర్చుకొనుటతో ఆరంభమైనదట. పిమ్మట కార్యాంతరమున భద్రాచల ప్రాంతమునకేగ నచటనొక యోగి కటాక్షమున యోగవిద్యయందు ప్రవీణత గలిగి తద్గురు నానతిని మానవ సేవయే మాధవసేవ యని యెంచి తమ యోగ విద్యను మానవశ్రేయస్సుకై వినియోగించుచున్నారట.

శ్రీ అప్పన్నగారు నిరాడంబరులైన సేవా పరాయణులు. ఆయనను చూచినవా రాయన యింత యోగ విద్యా సంపన్నుడని భావింపజాలరు. బవిరిగడ్డము లేదు. కాషాయాంబరము లేదు. విభూతిరేఖలు లేవు. రుద్రాక్షమాలికలు లేవు. మోకాళ్లు దాటని అంగవస్త్రము, మోచేతులు దాటని బొందుల జుబ్బా, బుజముపై ఒక చిన్న తుండుగుడ్డ. అవియైనను మాసి చినిగి యున్నవి. అయినను అవి శుద్ధఖద్దరు వస్త్రములగుట ఆయనలో నిగూఢమైయున్న దేశభక్తిని విశదీకరించుచున్నవి. తొలుదొల్త ఆయనను చూచినవారు, కూలి నాలిచే జీవించు ఒక పేద కాపనుకొందురుగాని ఆయన యోగవిద్యా మహత్తును లేశమైన పసిబట్టజాలరు. ఆయనకు చదువే కొంచెమైన వచ్చునో రాదో తెలియదు. మాట్లాడితే సంస్కారములేని పాటకపు జనుడు మాట్లాడినట్లున్నది.

శ్రీ అప్పన్నగారి అధ్వర్యమున స్త్రీలకు పురుషులకు వేర్వేరుగ రెండు యోగ వ్యాయామ చికిత్సాలయములు నడుపబడుచున్నవి. ఔషధము లేకయే యోగాసనాదుల ద్వారా వ్యాధుల నివారింప జేయుటయే ఈచికిత్సాలయములద్వారా జరుగుచున్న కృషి. ఈ చికిత్స నిమిత్తమై అనేకమంది స్త్రీలు పురుషులు యితర గ్రామములనుండి గూడ వచ్చి అచట కాపురములున్నారు. శ్రీ అప్పన్నగారు వారందరికి తండ్రి. వారందరు ఆయనను అప్పన్న నాన్నగారనియే పిలుతురు. ఆయనయు వారిని తండ్రి బిడ్డలను చూచిన చందముననే వాత్సల్యముతో సమాదరించును. అప్పన్నగారు వారికి చికిత్స చేయుటకై వారివద్ద నేమియు స్వీకరింపరట. ఎవరైన ఒక్క పండు చేతబెట్టినను దానిని యెదుటివారి చేతిలో పెట్టివేయుదురట. ఏలూరు పురవాసులకు అప్పన్నగారియందు మంచి భక్తిగౌరవములు కలవు. కావున వారేది కోరినను అది యవలీలగా అయిపోవును.

19-12-50 తేదీని శ్రీ అప్పన్నగారి భార్య రంగమ్మగారిపేర స్థాపింపబడిన స్త్రీల యోగ వ్యాయామ చికిత్సాలయమునకు వార్షికోత్సవము జరిగినది. ఆసందర్భమున సుమారు 25,30 సంవత్సరముల వయస్సులోనున్న వారి శిష్యురాండ్రు యోగాసనముల ప్రదర్శించుట జూడ ఎంతయో ఆశ్చర్యము గలిగించినది. వారిలో సంపన్న కుటుంబినులు గూడ ఉన్నారు. జిగజిగలాడెడి స్వర్ణరత్నాభరణములతో వారు, మయూరాసనము, మత్స్యాసనము, కూర్మాసనము, శీర్షాసనము, హలాసనము, ధనురాసనము, అనుచు వివిధాసనముల నతి కౌశలముతో ప్రదర్శించుట జూడ నెంతయో అద్భుతము గలిగించినది. వారిలో రంగమ్మగారను నామె ఏదియో వ్యాధిచే పెక్కు సంవత్సరములు బాధపడి తుట్టతుదకు శ్రీ అప్పన్నగారి యోగ చికిత్సచే ఆరోగ్యమును బడసి వారికి గురుకట్న మీయగోరెనట. అందులకు అప్పన్నగారు అమ్మా! మీకట్నములతో నాకు పనిలేదు. స్త్రీలలో యీ విద్యను ప్రచారముచేసి నావలెనే మానవసేవ చేయుము. నాకదియే గురుకట్న మనిరట. నాటగోలె ఆమె గుర్వాజ్ఞ ప్రకారము, స్త్రీలకు యోగాసనాదులచే రోగవిముక్తి చేయుచు, మానవసేవ చేయుచున్నది. 20-12-50 తేదీని శ్రీఅప్పన్నగారు తమ యోగవ్యాయామశాలలో స్వయము యోగప్రదర్శనము గావించిరి. చూచుచుండగనే యోగశక్తిచే తమ శరీరమును ఆరంగుళములు కుంచించిరి. మరల ఆరంగుళములు పెద్దదిచేసి, వెన్నెముకను ఆరంగుళములు పొడవగునట్లుగాచేసిరి. సహస్రారమునందుగల అమృత బిందువులు, వెలికి తెప్పించిరి. ఆయన ఆ యోగ

విద్యను ప్రదర్శించుచుండ వారి శరీరమునుండి మంచిగంధపు పరిమళము వెలువడి అందరిని ఆశ్చర్యచకితులను గావించినది. ఆసమయమున వారిని ముట్టినవారి చేతికి గూడ మంచి గంధపు పరిమళము కలిగి ఎంతసేపో ఆ వాసన వీడదుట. అప్పన్నగారు ఆసమయమున తన శరీర పరిమాణమును హెచ్చించుటయు తగ్గించుటయు జూడ తనశరీరమును, ఒకప్పుడు అతి సూక్ష్మముగను ఒకప్పుడు అతిస్థూలముగను గావించిన శ్రీరామాయణమునందలి ఆంజనేయుని గాథ తలపునకు వచ్చినది. అయితే ఆంజనేయాదులు దేవతలు గనుక అట్లు చేయగలిగి రనుకొనుచుంటిమి. యోగవిద్యా ప్రభావముచే ఏమానవులైనను అట్టిశక్తిని పొందగలరని ఇట్టి ప్రదర్శనములవలన తెలిసికొనగలిగితిమి.

శ్రీ అప్పన్నగా రొక్కటె సూత్రము చెప్పిరి. యోగసాధనచే అవయవములు స్వాధీనమగును, అవయవములు స్వాధీనమైన వారికి యింద్రియములు స్వాధీనమగును. ఇంద్రియములు స్వాధీనమై మన స్సెప్పుడు స్వాధీనమగునో అప్పుడు భగవంతుడే స్వాధీనమగును. నిజమునకు జీవాత్మ పరమాత్ముల సంయోగమే యోగమనబడునుగదా! వేసవికాలము మూడుమాసములు యోగచికిత్సాలయ ముండదట, అప్పుడు అప్పన్నగారు దేశసంచారము చేయుదురట. ఒకమాటు పూనాలో అప్పన్నగారు, యోగప్రదర్శనము గావింపగా అచ్చటివారెంతయు హర్షించి వారినచటనే యుండిపోవలసినదని కోరిరట. కాని వారు నాదేశమును బాగుచేసి కొనవలెను, నాబిడ్డలను బాగుచేసికొనవలె నని చెప్పి వచ్చివేసిరట. తమ మాతృభూమియైన తెలుగు దేశముపై తెలుగు ప్రజలపై తమకుగల అభిమానమును, అప్పన్నగారు పైరీతిగా తెలుపగా విని వారి దేశాభిమానమున కెంతయో ముగ్ధురాలనైతిని. శ్రీ అప్పన్నగారు ఈ యోగచికిత్సాలయ మేగాక స్వర్గీయ తమ కొమార్తెపేర లోకనాథ ఎలెమెంటరీ పాఠశాల అను పేరుతో నొక పాఠశాల గూడ నడుపుచున్నారు.

ఈ చికిత్సాలయ వార్షికోత్సవ సందర్భమున ఎన్నియో ఆటలు పాటలు నాటికా ప్రదర్శనములు జరిగినవి. అవి అన్నియు నొకదాని కొకటి తీసిపోనంతటి మనోహరముగా నున్నవి. కాని అవియన్నియు మనము ప్రతియుత్సవ సమయమునను చూచునవియే. కావున వీని యన్నిటికంటే శ్రీ అప్పన్నగారు వారి శిష్యురాండ్రు ప్రదర్శించిన యోగవ్యాయామ ప్రదర్శనములు నన్నెంతయో హర్షింపజేసినవి. ఇట్టియోగ ప్రదర్శనములు మరొక తావుననైనచో నెంతనిగూఢముగ నెంతదర్పముగ ప్రదర్శింపబడెడివో అని తలచి నప్పుడు, శ్రీ అప్పన్నగారి నిరాడంబర మానవసేవా పరాయణత్వమును పారమార్థిక చింతనానురక్తియు నిష్కామ కర్మానుష్ఠానమును, ఇతోధిక గౌరవపాత్రములై కనుపట్టినవి.

అనన్యదుర్లభమైన వారియోగవిద్య ఆంధ్రమహిళా లోకములో చక్కగా పరివ్యాప్తమై ఆయు రారోగ్యములు వర్ధమానము లగుటకు తోడ్పడు గాక యని ఆశించెదను. పరమేశ్వరుడు అప్పన్నగారి సత్కార్యములకు చేయూత నిచ్చుగాక.

కల్పలతా! త్యాగరాజుగారు "ఎందరో మహానుభావులని" కీర్తించిన దిందులకే గాబోలు.

మిత్రురాలు,

శారద.

కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా



(డిసంబరు సంచిక తరువాయి)

చాలా కాలము నిన్నుఁగూర్చి తపనిష్ఠఁ బూని కౌండిన్యుఁడీ
ప్రోలెల్లఁ కడుపుణ్య భూమిగను సత్పూజ్యంబు గావించి భూ
పాలోత్తంసునిచే ప్రతిష్ఠ సలిపెఁ భక్తార్తి బాపంగ నో
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

ఈలాగెన్ని శతాబ్దముల్ గడచిపోవన్నాలయం బంతయున్
నేలన్ గూలఁగ చెట్టుచేమలలరన్ నీమూర్తి యందుండఁగాఁ
నాలన్ గాచెడి గొల్లవాని కలలోనన్ దోచి సొంపారితో
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

పూలన్ దావి యడంగురీతి హరి! యాపుట్టన్ వసింపంగ నీ
కేలా? దేవసుసేవ్యమానమగు నీ ఇల్లైన వైకుంఠమున్
నేలా వీడితివయ్యా? యజ్ఞముల నీకింపయ్యెనే దేవ శ్రీ
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

కౌలుట్లందు పురాకృతంబుననునో కల్యాణచారిత్రయే
పూలన్ నిర్ధృఢభక్తి తత్పరుఁడునై పూజించెనో? దెలియఁగా
జాలన్, నేడతడే మొనర్చె హరి? నీ సాయుజ్యమున్ గూర్పఁగా!
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

ఓలీలామయ నీ వినోదకథ లెన్నో! యున్న వేదెల్పఁగా
జాలన్; నీ కరుణార్ద్ర వీక్షణములన్ సాధించినన్ గాంచినన్
జాలున్ గొల్లనియట్లగాంచెదను నీ సాన్నిధ్యమున్ కేశవా
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

నీ లావణ్యము, నీవచోనిపుణతల్, నీశౌర్య, మౌదార్యమున్
న్నేలా! నేనుపదారు నీ గుణముల న్నెన్నంగ, తార్క్ష్యగా
రే! లక్ష్మి, కురుభూవిభుం, డసురరాజేంద్రుండు, దేవేంద్రుడున్
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

'బాలా చూడవదేల కూర్మినొయి, నాపైకోపమా! నేరమా
ఆలాపంబున కుత్తరంబొసఁగవేలా? యంచు నెమ్మోము కెం
గేలంబట్టుచు ముద్దరాలి కనురక్తిం గొల్పు నిన్నెంచెదన్
కౌలుట్లాధిప చెన్న కేశవ రమాకాంతామనోనాయకా.

కాలాంభోధర ముగ్ధమూర్తివగుచున్ గంజాక్షునీవొప్ప గో
పాలస్త్రీలు తటిల్లతాంగులయి జూపట్టన్ మయూరంబు లా
భ్రమోలన్నాట్యములాడ బొల్చునిను సమ్మోదంబుతో గొల్తు శ్రీ
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

ఏలాదీనుల పాలిబంధువను నీకీపాటి సంబోధనల్
పాలించెన్ గజరాజునందు రిది దేవా నిక్కమా! యింక న
న్నేలంగా జనుదేరవేని యనగా నెట్లా జగన్నాయకా
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

శ్రీ లోలాభవదీయ పాదయుగళీ సేవామృత స్వాదనన్
గాలంబెల్లను ద్రోసిపుచ్చ మదినే గాంక్షింతునే వేళ నీ
పాలన్ బడ్డ ననున్ భరింపవలదా భక్తార్తి విధ్వంసకా!
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

'ఏలా రమ్మనె నీవనంబునకు నన్నిచ్చోట తానుండునం
చేలా కల్లలువల్కె కృష్ణుడిక; నేనేమందు'నంచున్ వెతన్
దూలన్ రాధకు నవ్యమోహనరుచిన్ దోపట్టు నిన్నెంచెదన్
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.


ఆలోకించెద లోకమోహనము నీయాకార సౌభాగ్యమే
నాలింతున్ భవదీయ దివ్యకథ లత్యాసక్తితో నెప్పుడున్
గీలింతున్ హరి నీదు పాదములెదన్ గేల్మోడ్తు నీకెప్పుడున్
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

నీలోఁబుట్టుఁ జరాచరంబులు జగన్నిర్మాత యీవాటచేఁ
నీలోనే యభివృద్ధి నొందులయమౌ నీయంద సర్వేశ్వరా
పోలన్ నీసరిదైవమెవ్వరు నినున్ బూజింతు మోక్షార్థినై
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

బాలుండై యాట నందునింట పసులం బాలింపుచున్ గోపికా
లోలుండై యమునాతటిన్ బ్రణయముల్ గొల్లాడుచున్ రాధతో
లీలాకేళి వినోదముల్ సలుపు నీలేబ్రాయ మెంతున్ మదిన్
కొల్లుట్లాధిప చెన్నకేశవ రమాకాంతా మనోనాయకా.

గంటి కృష్ణవేణమ్మ

(సశేషము)



[illegible]

మనతో భారతదేశము, సింగపూరు, మలేషియా, ఇండోనేషియా, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, ఫిజీ, ఇంగ్లాండ్, ఇటలీ, జపాన్, కెన్యా, స్విట్జర్లాండ్ మొదలైన దేశాల ప్రతినిధులందరూ ఉన్నారు. [illegible]

ఆకుకూరలు వాట్ల ప్రాముఖ్యం

పంద్రంగి వెంకటలక్ష్మమ్మగారు



సోదరీమణులారా!

భోజనపదార్థములలో ఆకుకూరలను గురించి కొంచెం విచారింతము. దుంపకూరలలో పిండి పదార్థములు, కాయకూరలలో కొన్నిట్లో లవణములు, ఆకుకూరలలో లోహపదార్థములు ఎక్కువగా వున్నవని శాస్త్రజ్ఞులు కనుగొని తెల్పియున్నారు.

కాని ప్రస్తుతకాలములో ఆకుకూరల ప్రశస్తిని మనం ఎక్కువ గమనించుటలేదు. అందులో కలకత్తా, కాశీ, బొంబాయి, మైసూరు, బెంగుళూరు, హైదరాబాద్ వగైరా దేశములలో మదరాస్ రాజధాని కంటే ఎక్కువగా ఆకుకూరల నుపయోగింతురు. ఏమన చౌకకూరలు, తేలికకూరలు, సర్వసాధారణముగ దొరకునవి తేలికగా పెరుగునవి అంటే ఆంధ్రులమైన మనకు నిరసన. ఆకుకూరలలోనున్న బలపదార్థము, విరేచనకారి గుణము వాళ్లకు గ్రాహ్యము. నిజానికి మనకు లోకములో కావలసిన ప్రతీవస్తువు ఒకటి రెండు మినహా చెట్లలో ఏదో ఒకభాగము నుండి దొరకుచున్నవి. ఆకులలో, వేరులలో, పువ్వులలో నుంచి అనేకవిధములైన ఓషధులు తయారు చేయుదురుగదా! ఒక ఆయుర్వేదమే గాదు; అన్నిరకముల మందులు హోమియోపతి మందులుకూడ ఆయుర్వేదపు మందులవలెనే ఆకులు, పువ్వులు, వేర్లు వగైరాల నుంచే తయారు కాబడుచున్నవి. చూడండి. ఆపరేషనులు చేయునపుడు ఉపయోగించే మత్తుమందుకూడ నీలపురంగు పసుపు రంగుగల పువ్వులుపూసే ఉమ్మెత్తగింజలనుంచి తీయబడుచున్నదట. మనకు పూర్వము ఇవి లేకపోలేదు. ఇప్పుడు ఎన్నో వేలు ఖర్చుపెట్టి తెప్పించి శల్యపరీక్ష (Xray) కు ఫోటో తీయుచున్నారు. పూర్వము ఒకరకంచెట్టుపుల్ల లుండెడివట. ఒక కట్టెలు అమ్మువాడు కట్టెల మోపును నెత్తినిపెట్టుకుని పోవుచుండగా పౌరాణికయుగంలో ఒకవైద్యుడు చూచెనట. అప్పుడు కట్టెలవాని శరీరాంతర్గత శల్యములన్నియు ఆవైద్యునికి కానవచ్చెనట. ఆకట్టెలలో ఏదోఒకటి వుండునని వెంటనే అతనినిపిలిచి మోపుదింపి ఒక్కొక్క కట్టె అతన్ని చేతపట్టుకొమ్మని పరీక్షించి శల్యప్రదర్శనంచేయు కర్రను ఆవైద్యుడు తీసుకొని" నట్లు మన యిండియన్ హిస్టరీలో, పౌరాణికయుగంలో మనకు తెలియుచున్నది. పొన్నగంటికూర, కోయితోటకూర, పాలకోలకూర శీకాయఆకు, పొదినా ఆకు, గలిజేరు (తెల్లది) మరెన్నిన్ని ఆకుకూరలలో ఎంతెంత బలమున్నదో, సోదరీరత్నములు, మాతృమణులు, ఉపయోగించి చూడండి. తుదకు ముళ్లతోటకూర ఎంత ఎత్తైన స్తంభములుగానో పెరుగును. ఆకాడకూర విరేచన కారియని, పందిరవంకాయకూర విరేచనకారియని పరీక్షచేసి చూడండి. చెప్పినంత మాత్రమున ఎబ్బే, ఏం బాగుంటుందని త్రోసివేయకుండ నామతం మనవి చేసితిని; చూచి వదలవలెను. ఆకుకూరలలో నీరువంచకుండ వండినశ్రేష్ఠము. ఆకుకూరలతో అనేకరకము లగు కూరలు, పులుసులు, పచ్చడులు, పెరుగుపచ్చడులు, చాలా రకముల వడియములు కూడా చేయుదురు. పసరుపిండిన కాకరాకును వాడవేసి వేయించి జిలకఱ్ఱ ఉప్పు కారంజల్లి తినిన ఎంతో పైత్యహారమట. ఇదే కాదు గరిక చాలా ముఖ్యమైనదట. మనము దూర్వారపత్రియని వినాయకునికి పూజచేయుదుముగద. తెల్ల గరికవేరు మరింతమేలు. తెల్లగరికవేళ్ళ రసమునుతీసి రోజూ 3 ఔన్సుల రసములో చక్కెరవేసి త్రాగి రెండు మూడు రోజులు అన్నములేక పనిచేసినను ఎంతో బలముగా వుండెడిదని ఒక ముసలి స్వాములవారు చెప్పి

సారు. గరికను సన్నగతరిగి మినపపిండిలోగాని గోధుమ బియ్యపు పిండిలోగాని కలిపి కావలసిన ఉప్పు కారం వేసి రొట్టె లేక, బజ్జిగాచేసి మందువలె నేను కొన్నిరోజులు తింటిని; రుచికరముగనే యున్నది. చాలకాలము తినిన బలముకూడ చేకూరును. గనుక ఆకుకూరలను త్రోసివేయక కేవలము కాబేజి, బంగాళదుంప, బెంగుళూరు ఉలవకాయ, సీమవంకాయలే గొప్పకూరలు; కేవలం వేపుళ్లే నాజూకు, ఘనత; అని ఎంచక ఆకుకూరలను ఉడకపెట్టి కూరలలో ఎక్కువగా ఉపయోగించి చూడండి. ఒక అత్తగారు చేమదుంపలు ఉడకపెట్టి కూర వండినానంటే, కోడలు ఉడకపెట్టావా, ఇస్త్రీకూడ చేశావా? అని అడిగిందట. అదేవిధముగ తేల్చకండి. Domestic Science చదివిన ప్రతీవారికీ వేపుడు, నాలుక రుచికి గొప్పకేగాని శరీరారోగ్యమునకు జీర్ణశక్తికి ముఖ్యము కాదని తెలియును. ఐతే వేపుడు తినవద్దన్నానని కోపగించకండి. ఉడకపెట్టినకూరలకు ప్రాముఖ్యమిచ్చి ఆకుకూరల గుణమును గమనించ ప్రార్థన. డాక్టరు కగ్లరుగారు గుంటూరు వచ్చిన క్రొత్తలో ఈ దేశపు గోంగూర, చిక్కుడు, మొదలగునవి తాను తిని దానిగుణమును కనిపెట్టి రోగులకు పథ్యము చెప్పేదట. అలాగే మీరును చేసి గుణమును గ్రహింతురు గాక.

చర్మబాధలకన్నిటికి

సైబాల్



చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది - కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కేబీస్, మొటిమలు, తామర, కాళ్ల పగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడములో అద్భుతంగా పనిచేస్తుంది.




బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధిచెందినది:

రమణీస్

బేబిగ్రైప్





తయారీదారు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:


సీతారామా జనరల్ స్టోర్సు ఏజెంసీస్ - విజయవాడ, శికింద్రాబాద్, బరంపురము (గంజాం), బొంబాయి.

గృహ పరిశ్రమ * హస్త ప్రకాశిక

శ్రీమతి కె. వి. యస్. సావిత్రీదేవిగారు

[illegible]

సంఘాభివృద్ధికి ముఖ్యమైన మూలకారణ మగు విద్యాగంధ మే [illegible] కాల [illegible] మగుచున్నది. [illegible] స్త్రీలకు [illegible] గృహనిర్వహణ, సంసారమును [illegible] చేయుట, [illegible] విషయములలో స్త్రీలకు ముఖ్యమైన బాధ్యత గలదు. [illegible] ముగా [illegible] నొంద వలసియున్నది, జనాభ్యుదయము [illegible] లకు సాంఘిక [illegible] ములను [illegible] బాలికలకు గరపు విద్య యందు [illegible] అత్యంతావశ్యక మని భావించి యీ హస్త ప్రకాశిక బాలికల కుపయుక్త మగు నట్లు [illegible] పొందుపరచితిని. దీనిని [illegible] ప్రచురించిన [illegible] [illegible] బాలికలకు విద్యగరపుట [illegible] [illegible] ప్రచురించవలసినది. [illegible]



గృహ పరిశ్రమ

గృహపరిశ్రమను [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

హస్త ప్రకాశిక

[illegible] [illegible] [illegible]

ఐదు బడిదినము లందొక సంపూర్ణదినము వ్రాత కార్యాచరణములతోఁగూడిన గృహపరిశ్రమలకై పూర్తిగా వినియోగింపబడవలెను.

గృహపరిశ్రమ : మొదటి పీరియడు

ప్రతిపాఠశాల యందొక పూజాగృహమును నిర్మింపవలెను. ఈ పూజా గృహము నేటి మన దేవాలయములవలె యుండరాదు. భగవద్భక్తులు, కూర్చుండుటకై యవసరములగు బెంచీలనుగాని, కనీసము పరిశుభ్రమగు తివాసీలుగాని గలిగియుండి క్రైస్తవ దేవాలయముల నించుమించు బోలియుండవలెను. ఇట్టి ప్రత్యేక నిర్మిత పూజాగృహమునందు పూజ లేక భగవత్ప్రార్థన సక్రమముగా జేయుట, శ్లోక మంత్రములను సరిగా పఠించుట, నోములు వ్రతములు సక్రమ పద్ధతిని నిర్వహించుట మొదలగునవి విద్యార్థులకు నేర్పవలెను. ఇందులకై యొక పెద్ద హైందవ దేవాలయమునుండి యొక సుశిక్షిత బ్రాహ్మణ పూజారిని నియమింపవలెను.

పై పాఠ్యప్రణాళిక చాల యుపయుక్తమని నా నమ్మకము. కాగా దేవాలయ సంస్కరణమును గూర్చి నాయభిప్రాయమును వివరింపవలసియున్నది. అందలి ఆసనాసౌలభ్యము, క్రమ పద్ధతులకై యిచ్చుటగల యేర్పాట్ల దృష్ట్యా వాని నుదహరించితిని. నేఁడు మన దేవాలయముల యందలి దుర్వాసన, మురికి, దర్శనోత్సాహులగు భక్తుల తొక్కిడి, మున్నగు వాటిని నివారింపవలసిన యవసరమును విజ్ఞులందఱెఱుగుదురు. కావున ఆ ప్రత్యక్ష యుదాహరణ మీయవలసి వచ్చినది. వీధికొక పూజామందిరము, వేర్వేరు తెఱగతుల ప్రజానీకము ననుసరించి నిర్మించుట, నేటి దేవాలయములయందలి యనేక లోపములను నధిగమించుట కవకాశమిచ్చునని నానమ్మకము.

గృహపరిశ్రమ : రెండవ పీరియడు

ఒక పెద్ద చక్కని పాఠశాల నిర్మింపవలెను. ఒక ప్రక్క నంతయు రెండేసి కట్టెలవంటపొయ్యిలు, రెండేసి బొగ్గులవంటపొయ్యిలు, గోడయందొక యలమర, ఒకొక్క చిన్న నీటి కుళాయిలతో వంట స్థలముల యేర్పాటు చేయవలెను. పొడవుపాటి బెంచీలు, మేజాలుగూడ హాలులో యీ చివరనుండి ఆ చివరవరకు యుండవలెను. శాకాహార, మాంసాహార పచనములనుగూర్చి బోధించుటకై యిరువురు పాకశాస్త్ర నిపుణుల నియమింపవలెను. బాలబాలికలందరు యిందు నిపుణులై యాహారమును గాని, వంట చెఱకును గాని వృధాచేయక వండునట్లు బోధింపవలెను. ఒక గుజరాతీ మిఠాయివాలాగూడ బాలబాలికలకు రకరకములగు తీపి కారపు ఫలహారములను తయారుచేయుట బోధించుటకై నియమింపవలెను.

గృహపరిశ్రమ : మూడవ పీరియడు

ప్రథమ చికిత్స, రకరకములగుకట్లు ; గృహసంరక్షణ (Home Nursing) బిడ్డలను, శిశువులను గూర్చిన జాగ్రత, వారిని సరియగు పద్ధతిలో స్నానము చేయించుట, తలంట్లుపోయుట, దుస్తులను మార్చుట, శయ్యారచనము, పాశ్చాత్య పద్ధతుల ననుసరించుచు, పాకీదొడ్లు, స్నానశాలలు పరిశుద్ధమొనర్చి సరిగనుంచుపద్ధతి.

గృహపరిశ్రమ
మధ్యాహ్నం : మొదటి పీరియడు

ఇంటిని సర్దియుంచుట, గృహాలంకారము. కిటికీలకు ద్వారములకు తెరలు, మేజాగుడ్డలు, చేతిరుమాళ్లు, బాడీలు, లంగాలు, గౌన్లు, నిక్కర్లు, షర్టులు తయారుచేయుట.

గృహపరిశ్రమ
మధ్యాహ్నం : రెండవ పీరియడు

భోజన సమయ మర్యాదలు (Table Manners) సంభాషణలు, Perfect Manners, శిశువుల పెద్దల మనస్తత్వము. ఉద్రేక దమనము (Temper Control)

గృహపరిశ్రమ
మధ్యాహ్నం : మూడవ పీరియడు

తోటపని, అధికాహారోత్పత్తి ప్రచారము.

నాల్గవతరగతి

ఉదయము : మొదటి పీరియడు

పూజా గృహములు తుడుచుట - నీళ్లు జల్లుట అటుపై ఎఱ్ఱమన్ను, ముగ్గులను పెట్టుట- దైవ విగ్రహములను, పటములను శుభ్రపరచుట - పూజా పాత్రలను తోముట - వాటిని సరియగు స్థలముల యందుంచుట, పటములపైనను, విగ్రహములపైనను దీప స్తంభముల పైనను సింధూర కుంకుమపూబొట్టుల పెట్టుట - సులభ సంస్కృత మాతృభాషా శ్లోకములను పఠించుట.

ఉదయము : రెండవ పీరియడు

వారివారి వంట ప్రదేశముల తుడుచుట - పాత్ర పారిశుద్ధ్యము - వంటచెఱకు బొగ్గుల పొయ్యిలను వెలిగించుపద్ధతి - పాలుమరిగించుట - కాఫీ - టీ తయారు చేయుట - మేజాలను గుడ్డలతోను, పూల కుండీలతోను, కప్పు సాసర్లతోను అమర్చుట - కాఫీ టీ - లందిచ్చుట - ఆకుకూరలు తరుగుట - బంగాళా దుంపలు యుడికించి తొక్కలొలియుట - నీరుల్లి, వెల్లుల్లి కాయగూరలును సరిగ తరుగుపద్ధతి.

ఉదయం : మూడవ పీరియడు

గాయమును శుభ్రపరచి మందువేసికట్టుట-ఆత్మారోగ్య బలసంరక్షణ - ఉష్ణము - జలుబు సమయములందు చేయవలసిన పథ్యము - వైద్యము - దుస్తులను మార్చుట - ఆటబొమ్మకు బట్టలు తొడుగుట-శరీర ప్రకృతి ప్రేరేపకములకు (Calls of Nature) Commodes పైసరిగా జవాబిచ్చుపద్ధతి - (Commodes అనునవి నాలుగు కోళ్లతో గుండ్రని స్టూల్ వలెనుండి మధ్య పెద్ద రంధ్రముగల్గి క్రిందతొట్టె యమర్చియుండును. పైన మూతకూడ యుండును. వానిపై కుర్చీపై కూర్చొనినట్లు కూర్చొని మలవిసర్జనము చేసినచో క్రింది తొట్టిలోనికి పడిపోవును. పనియైన వెంటనే మూత యమర్చినచో ఈగలు, దోమలు వ్రాలుట - దుర్వాసన వ్యాపించుట మొదలగునవి జరుగవు.) నీరు లభ్యముగాని పరిస్థితులందు టాయ్‌లెట్ పేపర్సు యుపయోగించుట.

మధ్యాహ్నం : మొదటి పీరియడు

పటములను, అద్దములనుతుడిచిపెట్టుట-కుండులను పువ్వులతో నమర్చుట-చేగుడ్డల, చేరుమాళ్ల కుట్టుట.

మధ్యాహ్నం : రెండవ పీరియడు

Perfect Manners (సమయోచిత మర్యాదలు) సంభాషణలు.

మధ్యాహ్నం : మూడవ పీరియడు

వివిధములగు తోట పరికరముల నుపయోగింపవలసినపద్ధతి; వాటి ఉపయోగసమయములు; కలుపు తీసి భూమిని మెత్తపరచి కూరవిత్తనములు పువ్వుల మొక్కలు నాటి నీరు పోయుట.

ఐదవ తరగతి :

ఈ తరగతి విద్యార్థులకు పై యంశములకు తోడు యింకొక మూడు నాల్గింటిని బోధింపవలెను.

1-వ ఫారం

ఉదయం : ఒకటవ పీరియడు

ప్రతిబిడ్డ స్వయముగా చక్కగా పూజచేయగల్గి యుండవలెను.

ఉదయం : రెండవ పీరియడు

ప్రతి బిడ్డయు సామాన్యముగ వంటను చేయగలిగి యుండవలెను. మూడు కారపు పదార్థములు, మూడు తీపిపదార్థములు వండి సరియగు పద్ధతిని వడ్డింపకలిగి యుండవలెను. అన్నమును ఆవిరిపై అత్తెసరుగా వండుట - ఉడికించి వార్చుట.

ఉదయం : మూడవ పీరియడు

ప్రథమ చికిత్స, గృహ సంరక్షణ, శిశురక్షణ,

పథ్యము, ఆరోగ్యము, రోగములనుండి రక్షణ పొందలగు వానినిగూర్చి అధికతరాంశములు, స్నానశాలలు పాశ్చాత్య పద్ధతుల ననుసరించి యుపయోగించుట.

మధ్యాహ్నం : మొదటి పీరియడు

ప్రతిగదియను యమర్చి యలంకరించుపద్ధతి. ఇందులకై బిడ్డలకు నొక యభిప్రాయ మేర్పరచి యుత్సాహపూరితులను చేయుటకు ప్రతిగదియు వేర్వేరుగా చిత్రింపబడిన పెద్దపెద్ద రంగురంగుల ఆంగ్లేయ గృహ చిత్రములను బోధనా సమయములందు చూపవలెను. కాగా డోర్ కర్టెన్లు, విండో కర్టెన్లు, మేజాగుడ్డలు, చేతిగుడ్డలు, చేరుమాళ్లు, బాడీలు లంగాలు పూర్తి కొల్తలతో కుట్టగలవలెను. రంగు అల్లిక దారములపని తెలియవలెను.

మధ్యాహ్నం : రెండవ పీరియడు

భోజన సమయ మర్యాదలు, సంభాషణలగూర్చి మరికొన్ని యంశములు. నిర్దుష్టమగు మర్యాదలు, వేదికోపన్యాసములు, సాంఘిక సేవ.

1-వ ఫారం

మధ్యాహ్నం : మూడవ పీరియడు

చిన్న పువ్వుల తోటలను, కూరపాదులను, ఆంగ్లేయ హస్త రక్షలను, తోటపరికరముల నుపయోగించి పెంచుట. హస్త రక్షలు (Gloves) ఈ సందర్భమున చాల యవసరము. మట్టినుండి గోళ్లను యినుప పనిముట్లనుండి వ్రేళ్లను రక్షించుటకును, పరిశుభ్రతకును యివి ధరించుట యవసరము. ఇవి స్పెన్సర్సనందు లభ్యమౌను.

2-వ ఫారం

ఉదయం : ఒకటవ పీరియడు

ప్రతి బిడ్డకును, పెద్దపూజలను, పండుగులను, స్వయముగా నిర్దుష్టముగా జరుపుట బోధించవలెను.

ఉదయం : రెండవ పీరియడు

పెద్దవంటను శుభ్రముగను, తొందరగను తయారు చేయుట - 5 లేక 6 శాఖాహారేతర పదార్థములను, 6 కారం, 6 తీపి పదార్థములను తయారు చేయుట.

ఉదయం : మూడవ పీరియడు

ఒకటవ ఫారంకు బోధించిన వాటికి మరికొన్ని చేర్చవలెను. శిశువులను సరియైన పద్ధతిలో తలంటి పోయుట - దీనిని బోధించుటకై యొక సుశిక్షిత మంత్రసానిని నియమింపవలెను. బిడ్డలు బహిరంగ ప్రదేశములందు శుభ్రత నలవరచుకొనుటకు జేబురుమాళ్ళ నుపయోగించుటయు బోధింపవలెను. ఈ సందర్భమున పాశ్చాత్యుల నాగరికతనుండి యుదాహరణముగా గాథలుగా చెప్పవలెను.

మధ్యాహ్నం : మొదటి పీరియడు

గృహాలంకరణము - దుస్తులు కుట్టుట - రంగు దారములు, అల్లిక దారములుగూర్చి యధిక విషయములు.

మధ్యాహ్నం : రెండవ పీరియడు

భోజన సమయ మర్యాదలు - విందుల సమయమందలి సంభాషణలగూర్చి మరికొన్ని యంశములు నిర్దుష్టమగు మర్యాదలు - కోపోద్రేకములందు ఆత్మసంయమనము - వేదికోపన్యాసములు-సాంఘిక సేవ.

మధ్యాహ్నం : మూడవ పీరియడు

కూరగాయలు, పూలతోటలనుగూర్చి మరికొన్ని యంశములు - అధికాహారోత్పత్తి యుద్యమమును గూర్చి పూర్తి పాఠములు.

3-వ ఫారం

ఉదయం : మొదటి పీరియడు

ఆండాళ్, మార్గళీ అదిగాగల వ్రతములు,

నోములు, పెద్దపెద్ద పూజలు పండుగలు సరియగు పద్ధతులనుగూర్చి మరికొన్ని యంశములు - మహాభారతము భాగవతముగూర్చి పాఠములు.

ఉదయం: రెండవ పీరియడు

పులావ్, బిరంజీ, వెజిటబుల్ పులావ్, స్వీట్ పులావ్, చికెన్ కుర్మా, చికెన్ రోస్టు, మరి పదిశాఖాహారేతర పదార్థములు, పదికారపు వస్తువులు, పది రకముల ఊరగాయలు పదితీపివస్తువులు కొద్ది యింగ్లీషు 'సూప్ లు' పుడ్డింగులు తయారుచేయుట. 6 గురు మనుష్యులకు డిన్నరు తయారుచేయుట.

ఉదయం: మూడవ పీరియడు

రెండవ ఫారములో చెప్పిన వానికన్న యధికాంశములు - పిల్లలను బాధించు వివిధములగు యుష్ణములు, జబ్బుల యొక్క లక్షణములు వాటి వారించు విధము, రోగముతో బాధపడునప్పుడును, రోగమునుండి కోలుకొనునప్పుడును, సంరక్షించి పోషించు పద్ధతి. హైందవ బాలికలనేకులు 12, 13 ఏండ్లనడుమ రజస్వలగుదురు గావున, చాల మంది యీ వయసున 3, 4 ఫారములందుందుదురు గావున పూర్వమే నియమింపబడిన మంత్రసాని వారికి రహస్యముగా ఆర్తవకాలమందలి జాగ్రతపడవలసిన ప్రమాదములను సేనిటరీటవల్సుయొక్క యుపయోగములనుగూర్చి బోధింపవలెను.

మధ్యాహ్నం: మొదటి పీరియడు

స్నానశాలలను పాశ్చాత్య పద్ధతులలో యుపయోగించుట - 2-వ ఫారమందు బోధించిన వానిని మరికొంత వివరముగా బోధించుట - గృహాలంకరణము, స్త్రీ బాల బాలిక దుస్తులు తయారుచేయుట - రంగు అల్లిక దారముల పనులగూర్చి మరికొన్ని యంశములు బోధించుట - గృహమునకు సంబంధించిన లెక్కలు - ఆదాయ వ్యయాదుల పద్ధతి.

మధ్యాహ్నం: రెండవ పీరియడు

రెండవ ఫారమున బోధించిన వానితోపాటు మరికొన్ని హంశములు - శిశు మనస్తత్వ శాస్త్రము.

మధ్యాహ్నం: మూడవ పీరియడు

కూరగాయలు, పూలతోటల పెంపకములను గూర్చిన పూర్తి పాఠములు - అధికాహారోత్పత్తి యుద్యమము.

4-వ ఫారం

ఉదయం: మొదటి పీరియడు

3 వ ఫారంలో బోధించు వానిని పునఃపఠనము చేయించుటకాగా దేవాలయమందలి పవిత్ర తటాకములను ప్రజలు పాడొనర్చి దుర్వినియోగము చేయుచుండగా ఊరుకొనుచున్న దేవాలయాధికారుల నిస్పృష్టమైన యశ్రద్ధను ఖండించుటకు, ఆధునికుల బుద్ధికి నచ్చునట్లు దేవాలయములను సంస్కరించి క్రొత్తరూపు నిచ్చుటకు, భిక్షకులు ఆరాధికలను బాధించుపద్ధతి నాపి వారికి భిక్షుక గృహములందు సరియగు నేర్పాట్లుచేయుట మొదలగు వానిని చర్చించుటకై సమావేశములు జరుపుట.

ఉదయం: రెండవ పీరియడు

3 వ ఫారంలో బోధించిన వన్నియుచెప్పి, ఇంగ్లీషు "సూప్సు" "పుడ్డింగ్సు" 'రోస్టులూ' 'కేక్ లూ' 'స్పాంజికేక్ లూ' తయారుచేయుటగూడ నేర్పవలెను.

ఉదయం: మూడవపీరియడు

3 వ ఫారంలోనివే మరల చెప్పవలెను. చాల మంది హైందవ బాలికలు నాల్గవఫారం చదువుసరికి పెండ్లియాడుదురు. కావున మంత్రసాని వారిని

ఒంటరిగా తీసుకొనిపోయి రహస్యముగా దాంపత్య మర్మములు వివిధములగు గర్భచిహ్నములు, నొప్పులు, శిశుజననములనుగూర్చి బోధించవలెను. ఆ సమయము లందు తననుగూర్చి తాను తీసికొనవలసిన జాగ్రత అప్పుడు కానవచ్చు వివిధ ప్రమాదములనుగూర్చి బోధింపవలెను. పెక్కుమంది భారతీయ యువతులు శిశుజననమునకుపిదప ఆ విషమ సమయము లందు తమ యజ్ఞానము కారణముగ దిగజారిన ప్రమాదములవలన గర్భకోశాదుల రోగములచే బాధ పడుచుందురు. కావున నిదిచాల ప్రధానం.

మధ్యాహ్నం : రెండవ పీరియడు

3 వ ఫారములో బోధించిన వానినే మరల చెప్పుట - పైగా శిశువుల పెద్దల మనస్తత్వమును గూర్చి పూర్తిగా బోధింపవలెను.

మధ్యాహ్నం : మూడవ పీరియడు

3 వ ఫారములో బోధించిన వానినే మరల చెప్పుట. పైగా మెట్ట, పల్లపు పంటలనుగూర్చి బోధింపవలెను.








బ్రిటన్ రాకుమారి, బ్రిటిష్ సింహాసనానికి వారసురాలు ఎలిజబెత్ రాకుమారి

కుటుంబ సంతోషం, శిశువు నామకరణమహోత్సవం.

తల్లి ఒడిలో బిడ్డ నిద్రపోతున్నది. ఎడమప్రక్కన బ్రిటిష్ రాణి, శిశువు అమ్మమ్మ, పెద్దకుమారుని ఛార్లెస్ ను ఎత్తుకొనియున్నది. కుడిప్రక్కన వృద్ధురాలు రాజమాత మేరీరాణి కూర్చుండి ఆశీర్వదిస్తున్నది. బ్రిటిష్ రాజు, ఆయన అల్లుడు నిలుచొని ఉన్నారు. బ్రిటిష్ రాజకుటుంబం 4 తరాలవారు ఒక ఆనందోత్సవ వేళలో కలిసి యున్నారు.





అప్పాలు

పావుశేరు కొట్టిన వరిపిండిలో ఒకస్పూను పంచదార ఒకస్పూను నెయ్యివేసి చిక్కని పెరుగులో రాత్రి గట్టిగా తడుపవలెను. మరునాడు కొబ్బరికాయ తురిమి వేడినీళ్లు చల్లుతూ కొబ్బరికోరును, రుబ్బవలెను. గుడ్డలో వడియగట్టి పాలుతీసి కొబ్బరిపాలను ఈతడిపిన పిండిలో కలుపవలెను. తగుమాత్రం ఉప్పు చిటికెడు సోడా పొడుము వేసి తావా రేకు పొయిమీద కాలవేసి కాలిన తర్వాత వంకాయ ముచికతో గాని అరటికాయ ముచికతోగాని నేయిగాని నూనెగాని రాసి గరిటతో యీ కలిపిన పిండిపోసి పైన పళ్లెము మూతవేసి 5 నిమిషములుంచి తీసుకొనవలెను. కొబ్బరిపాలు పోసిన మృదువుగను మెత్తగను ఉండి బహురుచ్యముగ నుండును.

కొబ్బరి యిడ్లీ

అరసోలెడు వరినూక ఓమాదిరిగా వేయించి యింకో అరసోలెడు ఉడకనిచ్చి వార్చి, వార్చినగంజి వేయించిననూక వార్చిననూక గట్టిగా తడిపి పెట్టి నానవనిచ్చి నానిన తరువాత పైచెప్పిన విధంగా కొబ్బరి పాలుతీసి పిండిలో కలిపి యిడ్లీమాదిరిగానే యిడ్లీపాత్రలో వేసి చేతికి అంటుకోకుండా ఉడికిన తరువాత పళ్ళెంలోకి తీసుకొనవలెను.

కొబ్బరిపచ్చడి

కొబ్బరికాయ ముక్కలు తరిగిగాని కోరిగాని సిద్ధం చేసుకొనవలెను; తదుపరి బాణలిలో నూనె పోసికాగిన తరువాత సెనగపప్పు సగంపాలు వేగిన తరువాత మిరపకాయ ముక్కలు మినపప్పు ఆవాలు కరివేపాకు వేయించి పోపు దోరగా వేగిన తరువాత ఉప్పు పచ్చిమిరపకాయలు చిటికెడు పసుపువేసి నిమ్మకాయ రసంగాని చింతపండుగాని వేసి రుబ్బవలెను.

రవ్వ బొబ్బట్లు


గోధుమనూక రెండు చెంచాలు నెయ్యివేసి దోరగా వేయించి సోలెడు నూకకు సోలెడు పంచదార 3 అరసోలలు పాలు కాగిన తరువాత పంచదార కరిగిన తరువాత ఈనూక అందులోపోసి కలియబెట్టి సన్ననిసెగపై ఉడకబెట్టి ఉడికిన తరువాత కిస్‌మిస్ పళ్ళు ద్రాక్షపళ్లు బాదం పప్పు ఏలకులపొడివేసి కలియబెట్టి దింపవలెను. పంపుమెత్తని గోధుమపిండి జల్లించి తడిపిపెట్టి నెయ్యివేసి పీటమీద మర్దించి చిన్న చిన్న బిళ్ళలుచేసి పైచెప్పిన నీప్రసాదం ఈపిండిలోపెట్టి ఉండచేసి అరటిఆకుమీద నూనెరాసి వత్తి పెనంమీద నేయిరాసి వత్తిన బొబ్బట్లు దానిమీద వేసి వేగిన తరువాత పళ్ళెములో పెట్టుకొనవలెను.

మిఠాయి

శేరుశెనగపిండి జల్లించి నీళ్లుపోసి కలిపి మిఠాయి చట్రముతో బూందిదూసి శేరుశెనగపిండికి తగిన బెల్లంగాని పంచదారగాని పాకంపట్టి తీగపాకం రానిచ్చి దూసిన బూంది పాకంలో పోయవలెను. ద్రాక్షపళ్లు కిస్‌మిస్ పళ్ళు జీడిపప్పు ఏలకులపొడివేసి కలియబెట్టి కొద్దికొద్దిగా పళ్లెములోకి తీసుకు ఉండలు చేయవలెను. బెల్లమైన యెడల ఉండపాకం పట్టవలెను.

అత్రేయపురపు సుందరీశ్వరీజ్ఞానప్రసూనాంబ.

☞ గోంగూర లభ్యమగు ప్రాంతములనుండువారు గోంగూరతో యెన్ని విధములయిన సాధకములను చేయనగునో తెల్పిన పాకకళ శీర్షికయందు వారి నామధేయములతో ప్రచురించబడును. గృ॥సం॥



వేపపువ్వు:- వేపతో వెయ్యి మందులందురు. చెట్టుయొక్క ప్రతిభాగము నుపయోగపడును. పువ్వు పలువిధముల నుపయోగించును. పువ్వు చేదుగను, రుచిగాను, సువాసనగను యుండును. వేపపువ్వునువాడ్చి తలకుకట్టిన తలలోనిపేలు, ఈపి, చుండు నశించును. తలమీద నెమ్మదియగును. చర్మ రంధ్రములను శుభ్రపరచి కురులను పెంచును. వేపపువ్వు ఆమాశయమును శోధించి మంచి ఆకలిని బుట్టించును. ఎండిన వేపపువ్వుతో చారు కాచుకొనియెదరు. పథ్యములకు పచ్చళ్లనుగూడ చేసెదరు. వేపపువ్వును పదితులములను వకపాత్రయందుంచి, పూలు మునుగునటుల మసలకాగు నీరునుపోసి మూతబెట్టి కాఫీ కషాయమును తయారు చేసినటుల చేయవలయును. కొంచెము పంచదారనుకూడచేర్చి వడియగట్టి పూటకు 5 తులముల చొప్పున సేవించిన ఉదర వ్యాధులన్నియు తొలగిపోవును. క్రిములు నశించును. పైత్యహరముగ నుండును. వాతమునణచి శక్తియొసంగును. రుచి బుట్టించి ఆకలిని కలుగజేయును. అంటు జాడ్యములు అంటనేరవు. విడువక సేవించిన అపస్మారములు, మూర్ఛ, అవయములువణుకుట కూడ పోవును. ఆకషాయములో తేనె, ఉశిరకకాయ రసముచేర్చి యిచ్చిన చర్మవ్యాధు లన్నియు పోవును. వేపపువ్వు, నువ్వులు తీసుకొని కలియనూరి కట్టిన దుష్ట వ్రణములు వెంటనేపగిలి చీమంతయుకారి, ఆరిపోవును.

పల్లె, గ్రామములలో పలువురు నారికురుపులచే బాధపడుచుందురు. ఇందులకు ప్రత్యేక వైద్యము లేమియు కానుపించమి దేహములు కృశించును. అందులకు వేపపువ్వు, వేపగింజలలోనిపప్పు, నువ్వులు, ఇంగువ మెత్తగనూరి స్థలమునకు సరిపోవునట్లు బిళ్లచేసి నారికురుపుగల స్థలమున వేసి వదులుగ గట్టిన నారికుళ్లి పడిపోయి త్వరలో నెమ్మదియగును.


ప్రతి స్నానము మీకు తలంటు యిచ్చే సుఖమును యిచ్చును–



"కేరళా" టాయిలెట్ సబ్బుయొక్క అధికమైన నురుగు మీ చర్మరంధ్రాలకు చొచ్చి, శుభ్రపరచి, చర్మానికి మార్దవం ప్రసాదించును. అందలి తేలికైన పరిశుద్ధతైలాలు స్వాభావికమైన పరిమళమొసగి, చర్మపు లోభాగంలోగల క్రిములను సంహరించును. చన్నీటితోనైనా "కేరళా" నురుగును క్షణంలో కడిగివేయవచ్చు. "కేరళా" యొక్క స్వచ్ఛమైన పరిమళం, రక్షణశక్తి, స్నానానంతరం గంటల తరబడి స్థిరంగా నిలవగలదు.

కేరళ సబ్బు

పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది



వెప్‌సబ్బులోని క్రిమిసంహారిణి, చల్లనైన, మరియు వైద్యగుణములుగల వేపనూనె, ముఖ్యముగా వేసవిలో శరీరసౌఖ్యమునకు రక్షణ.

కేరళా సోప్ ఇన్స్టిట్యూట్, కాలికట్.

పారిశ్రామిక, వాణిజ్యశాఖ

మద్రాసు ప్రభుత్వము

SISTA'S-KS-3B-TEL

బ్రతుకు తెరువు

ఈ నెలలో జనాభా లెక్కలు తయారగుచున్నవి. ఆ లెక్కల వివరములలో నొక్క విషయము మేము చిరకాలముగా ప్రచారము చేయుచుండిన "బ్రతుకు తెరువు" ప్రాముఖ్యమును తెల్పునదై యున్నది. నమోదగు ప్రతివ్యక్తికి - "ఆర్థికముగగల తాహతు (Economic Status)" అనే విషయముకూడ తయారు చేయుడని అధికార్లు నిర్ణయించినారు. అనగా స్వయంపోషకులా, పరపోషకులా, అని.

భారతదేశము స్వతంత్రత వహించినది. ప్రజల ఆర్థికసౌష్టవమును సమకూర్చుట, వారిజీవన విధానమును పెంపొందజేయుట ప్రజాప్రభుత్వముయొక్క ముఖ్యధర్మమై యున్నది. స్వాతంత్ర్యముయొక్క సత్ఫలితములలో అదియొకటి. ప్రతివ్యక్తియు, తద్వారా జాతిసమిష్టిగను తమ సంపాద్యములోనుండి పుష్కలముగా తమ అవసరములకు వినియోగించుకొనగా దేశకాల మానపరిస్థితుల వైపరీత్యమువలనను, మానవనైజమగు ఆధివ్యాధి జరాభారములవలనను వచ్చేలోటుపాట్లు సర్దుకొనుటకును, వ్యక్తులకు, జాతికి ఆర్థికశక్తి సామర్థ్యము లుండవలయును. అప్పుడే జాతికి ఆర్థికసౌష్టవమున్నదనియు, ఆర్థికస్వయం పోషకత్వము దరహాసముమీద ప్రజకు కలదనియు చెప్పబడును.

ఇందుకు వ్యక్తులకు కేవలము ఆస్తిపాస్తులున్న లాభములేదు. అది చెరువులో నీరువంటిది. కొండలైనను ఒక్కొక్కరాయిగ తీసిన కరిగిపోవును. నదీప్రవాహమువలె ఎడతెగక సాగుచుండునట్టిదన్న. వాపీ కూపములందు జలలవలె నిరంతరము ఊరుచున్నట్టిదన్న అయిన ఆదాయముండవలెను. అట్టి ఆదాయము నిరంతరము వస్తువుల నుత్పత్తి చేయుటవల్లనే కల్గును. ఆ యుత్పత్తి స్త్రీపురుషులందరు గావించవలెను,

కాని నేడు మనదేశమున పరికించి చూచినట్లైతే - కూలినాలి చేసి జీవించేవారు స్త్రీపురుషులుభయులు పాటుపడి సంపాదించుకుందురు. అయితే వారి సంపాద్యము పరిమితము. నిత్యకృత్యమునకే చాలీచాలనిది. ఇక చిరకాలాగతములైన చేతివృత్తి, చాకిపని మొదలైన కొన్ని వృత్తులలో స్త్రీపురుషులు కలిసియే పనిచేయుదురు. కూలి వారికన్న మీదిస్థితి కొంచముమేలు. విద్యావంతులైన స్త్రీలును నేడు పురుషులతోపాటు ఉద్యోగములు చేయుచున్నారు. సర్కారుద్యోగములేగాక, డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయిని, సినిమాతారలు మొదలైన కొన్ని స్వతంత్రవృత్తులుకూడ నేడేర్పడి బహుళ సంపాదన సాధ్యములై యున్నవి.

ఇక ఎటువచ్చిపోయి మధ్యతరగతి స్త్రీలున్నారు. వీరు కేవలము సంపాద్యపరులగు పురుషులచే పోషింపబడువారు. "పితారక్షతికౌమారే, భర్తారక్షతియౌవనే" అన్న ప్రాచీన శ్లోకము వీరిపట్ల అన్వయమగుచున్నది. ఆర్థికముగ స్వయంపోషకత్వమెన్నడులేదో నాడువీరికి స్వాతంత్ర్యమును సున్నయైనది. బహుశా "నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అన్నది వీరిపట్ల న్యాయమేమో!

అయితే వీరు కేవలము నిర్వ్యాపారులుగారు. వీరివలెనే పితృ, భర్తృ, పుత్రరక్షితలైనను సంపన్నుల ఇండ్లస్త్రీలవలె, భాగ్యభోగ్యములు, సుఖసౌఖ్యముల నోలలాడు సోమరులు కారు. ప్రొద్దున లేచినది మొదలు రాత్రి నడుమువాల్చువరకు సంసారమీదు గృహలక్ష్ములు వీరు. అయితే వీరిసేవ అనురాగబంధరూపమున విలువ చెల్లింపబడుచున్నదేగాని - నాణ్యరూపము గాదు. కావున వీరు చేయుకృషి నేటి ఆర్థిక సూత్రములలో ఇముడుటలేదు. కేవలము వీరు భర్తృపోషితులనియో, భ్రాతృపోషితులనియో పితృపోషితులనియో, పుత్రపోషితులనియో నమోదగుచున్నారు. అనగా - వ్యక్తులకు, తద్వారా సంఘమునకు భారమైనవారుగా, పరిగణింపబడుదురు. దాదాపు యుక్తవయస్కులగు ప్రజలలో సగముమంది ఇట్లు ఆర్థికస్వయం పోషకత్వములేనివారని తేలినప్పుడు జాతికిని మొత్తముగా ఆ బిరుదమబ్బును,

ఈమధ్య తరగతి కుటుంబములలో **స్త్రీలు** పొద్దస్తమానము సేవ చేసినను కుటుంబాదాయమును ప్రత్యక్షముగా పెంపొందించుటలేదు. ఆధునిక ప్రపంచమున, పారిశ్రామిక దేశములలో ఈమధ్య తరగతి వారు వివిధవస్తువుల ప్రబలముగ ఉత్పత్తిగావించియు, స్వల్పకాల వృత్తులవలంబించియు కుటుంబాదాయమును పెంపొందించుకొనుచున్నారు. ప్రజలలో వీరే హెచ్చుమంది గావున తద్వారా దేశీయార్థిక సౌష్టవమును చేకూర్చుచున్నారు.

మన దేశమునను ఇట్టిది కొనసాగుటకు కొన్ని ప్రతిబంధకములు గలవు. మనకుగల పూర్వసాంప్రదాయాచారములు అందు ముఖ్యమైనవి. తీరికయున్నపుడు, కాదా ప్రతిరోజు తీరికచేసుకొని గడపదాటివెళ్లి ఎక్కడనైన పనిచేసి సంపాదించుట న్యూనత. తన యింటిలో కూర్చుండియే, యేదైన వస్తువు, నుత్పత్తిచేసి విక్రయించి ధనము సంపాదించుట పరువు తక్కువ. "వారింట పాలు పెరుగు అమ్ముచున్నారు, వీరింట విస్తళ్లుకుట్టి అమ్ముచున్నారు, ఫలానా వెంకమ్మ దొడ్లో కాచిన కాకర కాయలు, పొట్లకాయలు చాటుగామాటుగా విక్రయించుచుండును" అని అమ్మలక్కలు నీలాటిరేవులో గుడ్డలుతుకుకొనుచు, ముంగిళ్లలో గవ్వలాడుచు కొనుచు విడ్డూరముగ చెప్పుకొనుచుండుట పరిపాటి. భిడియము విడిచినను మన దేశమున గల అవకాశములును స్వల్పము. మూడవది: మన ఇండ్లలో చిరకాలముగ బండచాకిరి యేసాగుచున్నది. అన్నియు అవసరమైన పనులే. అలుపుసులుపులు నేర్చుటకు నేర్పుటకు, కవకాశములు లేవు; అందుకుతగిన సాధన సంపత్తియు స్వల్పము. ఆధునిక శాస్త్రజ్ఞానమువల్ల ఎంతయో నూతన వస్తుసామగ్రి యేర్పడి పని సులభమైనది.

చూడుడు: ప్రొయ్యిమీద వంటకన్నను కుంపటిమీది వంట సులభము; ప్రొయ్యిలో తలదూర్చి ఊదుచునో విసరుచునో ఉండ నక్కరలేదు. స్టవ్‌పైవంట అంతకన్న సులభము; త్వరితము. కుక్కర్‌లో వంటయు సులభతరము. ఒక్కొక్క పదార్థమును ప్రొయిమీదపెట్టి దించ నవసరములేదు. అన్నము, కూర, పప్పు, చారు, పులుసు అన్నియు నొక్కసారి యుడుకును. తిరుగబోతలు వేసుకొనుటే విడిగా చేయవలసినపని. కుక్కర్ కుంపటి పైని పెట్టిన అది ఉడుకునంతవరకు మరొకపని చేసుకొనవచ్చును. కుక్కర్‌లో కొలత ప్రకారము నీళ్లుపోసిన మృదువుగా అన్నము అత్తెసరు అగును. ఆవిరితో ఉడుకుపదార్థములు ఆరోగ్యకరములు. విద్యుచ్ఛక్తి సహాయమున వంట ఇంకను సులభతరము. ఈ సాధనము లన్నియును గృహలక్ష్మికి తీరిక నిచ్చునట్టివి. అంట్లుతోముకొనుట ప్రయాసకరము. అందుకు సులభోపాయములను శాస్త్రజ్ఞానము చేకూర్చి పెట్టినది. ఆమధ్యను అంట్లుతోము యంత్రము బొమ్మను మేమొక సంచికలో ప్రచురించితిమి. దానివివరములు, దొరకు చోటు తెల్పుడని పలువురు జాబులు వ్రాసియున్నారు. గుడ్డలుతుకుటయు నట్టిదే. బండకువేసి బదాబదా బాది గుడ్డలను చించుకొనకుండ మేలిరకపు గుడ్డలసబ్బును చాకలి సోడాను ఉపయోగించి ఉసిమిన త్వరగా శుభ్రమగును; పాతగుడ్డలను కన్నులు పోవునట్లు సూదితో కుట్టుకొనవసరము లేకుండ చిన్న మిషను లేర్పడినవి.

మరియు గృహిణులు గృహనిర్వాహక మొనర్చుచు పరిమితకాలము అర్ధనాలికి యంత్రాలయములందును, పాఠశాలలలోను, కార్యాలయములలోను పనిచేయవచ్చును. లేదా ఇంటనే అనేక చిన్నచిన్న పనులుచేసి ధనము సంపాదింపవచ్చును. మన చేతిపనులను అమెరికామున్నగు ఐశ్వర్యమత్తదేశములు ఎంత ఆప్యాయముగ కోరుచున్నవో గతసంచికలో తెల్పియున్నాము. విద్యుచ్ఛక్తి సప్లై విరివియగుచో గృహపరిశ్రమలు బాగుగా అభివృద్ధి గాంచగలవు. శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారును కాబోలు జపానునకు వెళ్లి అక్కడ విద్యుచ్ఛక్తి సాయమున గృహ పరిశ్రమలెట్లు అభివృద్ధిగాంచి గృహిణులను బాలబాలికలను సహా ఘనిమంతులను, సంపాద్యపరులను గావించినవో చూచివచ్చిరి. మహిళాసంఘములు శ్రద్ధగా దీక్షగా,

[illegible]

[illegible] శ్రీవారు [illegible]
“బ్రహ్మానందము” [illegible]

“బ్రహ్మానందము” [illegible] “[illegible]” అన్నారు.
“[illegible]” అనగా శృతి [illegible]

“[illegible]
అధమం [illegible] శ్రీ[illegible]”

[illegible] శ్రీవారు [illegible] “బ్రహ్మానందము” [illegible]



[illegible]

ఇంటిపనులలో మెళుకువలు

(గతసంచిక తరువాయి)

సత్యభామ :(లజ్జతో తలవంచుకొని) తెలియక అన్నాను, వదిన! నన్ను క్షమించు. ఏదో నవ్వులాటకన్నాననుకో. ఈభూలోకంలో నీచరిత్ర మహిమ చాలా సన్మానింప బడేదిసుమా!

ద్రౌపతి :(చిరునవ్వు నవ్వుతూ) ఆఁ! కాదుమరి; నవ్వులాటకు కాకపోతే నీవు నిజంగా అలా అన్నావనుకుంటానా?

వదినా! ఏదో ప్రస్తావన వచ్చిందికాబట్టి, భర్తమనసు హరించడానికి చాతుర్యంతో కూడుకొన్న ఉపాయాలు నీకు మనసార చెప్తా విను; అవి దృఢమైనవి; ధర్మమైనవి, మంచిశీలము పెంపొందించునవి. భర్తగాక, స్త్రీలకు వేరే దేవుడంటూ లేడు. తియ్యగా పల్కేదానా! భర్తకనుక సంతోషించి కరుణిస్తేనే, ధగధగ మెరిసే సొమ్ములు, అందమైన చీరలు, ధనము, ధాన్యము, గౌరవము, ఎన్నికైన బిడ్డలు, యశస్సు, ఉత్తమగతి అన్నీ కల్గుతాయి; లేకపోతే, మరేలాగైనా ఇవన్ని కలుగుతాయా? ఎంతో దుఃఖమను భవిస్తేనేగాని కాస్తసౌఖ్యం, ధర్మమైన జీవితమూ లభించవు. ఓ అబలా! చూడు; భర్తకు చక్కగా సేవచేశామంటే ఎడతెగని శుభము, పుణ్యము కూడ కలుగుతాయి.

కాబట్టి ప్రతినిత్యమున్నూ నీభర్త విషయంలో సంపూర్ణమైన గమనమున్ను, ప్రేమ, భయము, భక్తి, ప్రీతిన్నీ చూపిస్తూ ఉండు. అప్పుడు నీ అంతరంగం తెలిసిన వాడై నీభర్త నీయందు సంపూర్ణమైన మమకారం కలవాడై ఉంటాడు.

తామరేకుల వంటి కన్నులుగల మా అన్న నీయింటి వాకిలిదగ్గరికి వచ్చినాడనే సరికి ఆమాట వినగానే సంబర పడుతూ లే; అందాలొలికే ముంగిట్లోకి అడుగుపెట్టేసరికి, కుర్చీగట్రా వేసి ఆయనను మన్నించడానికి దాస దాసీలు ఉన్నారులే అని ఊరుకోకు; నీవు కూడా ఆత్రంగా ఆయనకు ఆయా వానిని సర్దిసుఖాసీనునిచేసి సేవించు.

ఏనాడైనా మా అన్న నీమీద తీపికొద్దీ, ఏదైనా ఒకమాట చెప్పాడనుకో; కలువపూలవంటి కన్నులుగలదానా! దానిని నీమనసుకెక్కిన స్నేహితులతోనైనాసరే చెప్పకు; దానిని సాకు చేసుకొని నీసవతులు మరోనేరం వేస్తారు; దానితో నీమీద కృష్ణునికి మనసు వికటిస్తుంది.

'లీలావతి'

(సశేషము)

త్యాగమూర్తి



శ్రీమతి ఆర్. యస్. అన్నపూర్ణాదేవిగారు

'విశు'కు అంతిమ గడియలు సమీపించినవి. అతనికి తన నూకలీప్రపంచమున తీరినవని స్పష్టముగా తెలిసినది. తన జీవితములో కొరతలు లేవనియే భావించెను; కాని'శశిని' తలంచుకొన్నప్పుడతని హృదయము, ఆ వేదన భారముతో కృంగిపోయింది. శశి తన ముద్దులకొడుకు. తల్లి, పసికందుగా నున్నప్పుడే గతించినది. అప్పటిలో తనకు రఘు, శశి ఇరువురే సంతానము. రఘు పెద్దకుమారుడు. చక్కని నడత కాతని జీవితమే తార్కాణము. తండ్రి కత్యంత విశ్వాస యుక్తప్రాయుడు. అతని జీవితమున, లోటుకన్పించదనియే చెప్పవచ్చును. తండ్రి ప్రేమను చూరగొన్న వ్యక్తి. అతని కొరకాతండ్రి హృదయము చింతిల్లలేదు. అతనిదుఃఖమునకు కారణ మాతని చిన్నిశశియే. శశికి అప్పుడు పన్నెండవ సంవత్సరము. వర్తనలో, నడతలో అన్నకు వ్యతిరేకి. అల్లరిమూకకు శశితక్క అన్యనాయకుడెడి? ఎచ్చటా అల్లరికి మూలకారణము శశియే! చిన్నతనమే అందుకు కారణము కావచ్చును. అట్టి బాలుని సక్రమ ప్రథమున ప్రవేశపెట్టు వారేరి; తనుతక్క! కానీ, తనగడువు తీరినది. శశికింక, రఘుతక్క అన్యులాదరణ పాత్రులేరి? రఘు, సంపూర్ణ హృదయము, అతని మంచితనము తనకు తెలిసినదే! అట్టి సహృదయుని యండనతన శశికి లోటు కల్గదు. కానీ, అట్టిసాధు వర్తనునకీ శశి కొఱకరాని కొయ్యయగునేమో! రఘుకు, శశి బాధ్యత తప్పనిదే. ఆలోచనా పరంపరలు, రఘుపై భారము వేయవలసి వచ్చినదే యన్న తలపులు, అతని కంట నీరొలికించినవి.

కంటికి కనుకులేక, తండ్రికి నిరంతరము సేవచేయు రఘుకి, యశ్రువులు, ఖేదనకల్గించినవి. తన తండ్రి కెందుకో యింత యీ వేదన? అతని బాధకు కారణ మెరుగుట తనవిధి. కంటినీరు తుడిచి, మెల్లగా.

"నాన్నా! ఎందుకా యీవేదన. చాలా బాధగా నున్నదా" యన్నాడు. విశు కాతని సేవచే మనమున కొంతయో యుపశమనము కల్గెడిది. తనయీవేదన కారణము, రఘు, శశిని ప్రాణముకంటే ఘనముగ చూడగలడని ధైర్యమున్నది; కానీ, అది భారమేకదా! సన్నని కంఠంతో, రఘును పిలచి-

'రఘు! నా కంతిమగడియలు సమీపించినవి నాయనా' అన్నాడు. రఘుహృదయము బరువెక్కినది.

'నాన్నా బాధగా యున్నదా' యని యుపశమన పూర్వకముగా మాటాడినాడు.

'రఘు - యిక - యీప్రపంచములో నాగడువు తీరినది. నాకోరిక యొకటి'; అనునంతలో.

'నాన్నా! ఏమిటాకోర్కె?' యని ఆత్రుతతో ప్రశ్నించినాడు రఘు.

'రఘూ! నీవర్తన హృదయము తెలియుని వాడననుకొనకుము. నా కాలము తీరినది. శశి అల్లరిబిడ్డడు; ఆభారము, నీపై వదలక తప్పదు. శశికి యికమీద నీవే తల్లి! తండ్రి!! సర్వము నీవే! సుగుణరాశికి నీకీ భారము వదలవలసి వచ్చినదనియే నాచింత.' ...

'నాన్నా, శశి విషయపు చింత వదలుము. నాకు, తమ్ముడైనను, కుమారుడైనను శశియే. నాప్రాణము నొడ్డియైన శశిని మంచివానిగా విద్యావంతునిగా చేయుదు'నని, పాదములంటి ప్రమాణము చేసినాడు. ఆవృద్ధుని హృదయములోని భారము తగ్గిపోయినది. తనకున్నచింత మాయమైనది. రఘు తన హృదయ శల్యమును మాన్ప బాసచేసినాడు. తనకిక చింత ఏది? అతని ప్రాణములే అనంత వాయువులో నిశ్చలముగా, లీనమయి పోయినవి. రఘు వేదనకంతమేలేదు. కన్నతండ్రి చల్లని ప్రాపు కూడ నేడు మరుగైనది. శశి పిల్లవాడు; ఆఘోర సంకట మాతని కంతగా గోచరింపలేదు. రఘు హృదయము శోకసాగరమున కాలవాలమైనది.

రఘు, కళాశాలలో అధ్యాపకుడుగా నున్నాడు. అతనికి, భార్య, యిరువురు కుమార్లు, కొమార్తె యొక్కతె కలదు. కొంత భూస్థితి కలదు. పరిస్థితుల ననుసరించి సాధారణ కుటుంబమనియే చెప్పతగును. శశికిప్పుడు పదహారు సంవత్సరములు. నిశితమైన ప్రజ్ఞకలవాడే కాని, అల్లరి సావాసము. చదువుకొనుట కాతనికి తీరిక యున్నకదా! అన్న సాధువు. తండ్రి కూడ లేని యాతనిని కఠినముగ మందలించుట రఘుకు సాధ్యముకానిపని. శశి మెట్రిక్యులేషన్ తరగతికి ఎట్లో వచ్చినాడు. అట్టిచో, కష్టపడి చదువకున్న కృతార్థుడేలా కాగలడు? లలితకు, తనమఱది చర్యలు చూచి భయము కల్గినది. భర్త అభిమాన దోషమున మందలింపనిచో, శశిభావిగతి ఏమి? తనమామగారి అంతిమాశయము నెరవేరడమెలా? భర్తకీవిషయము తెల్పి, శశిని మందలించకున్న, ప్రమాదమన్నది. రఘుకు, శశియన్న ప్రాణము. కాఠిన్యము తెలియదే! అలా యూరకున్న? తన తండ్రి మూర్తి కన్నులకు కట్టినది. ఆతని యాదేశానుసారము తనవిధి నెరవేర్చవలసినదే. ఆయాశయ సిద్ధికి - తన ప్రేమ భంగికారి. పసితనము; తెలిసికొన గలడని యూరుకున్న వెనుక చింతించుట వెఱ్ఱితనమగునేమో!

మనమున దృఢ నిశ్చయము కల్గినది. ఇక తన వర్తన కొంతమారవలె. శశి రాత్రి తన మామూలు వేళకు, నిదానముగా వచ్చి, వదినకడ కూర్చుండినాడు. అన్నమునకు రావలెకదా! సమయమునకు రఘు వచ్చినాడు. అన్నతో శశి పంక్తిని కూర్చున్న దినమేది? మౌనముగ కూర్చొన్నాడు శశి. రఘు, 'శశీ నీవర్తన ఏమీ బాగాలేదుసుమా! సక్రమముగ చదువుకొనకున్న ఎలా? నీపైనే ఎన్నియో యాశలున్న మా కోరికలు కోరికలే యగునేమో! బాధ్యత తెలియక చరించిన భావికాలము భారము కాగలదుసుమా' అన్నాడు. శశి కెన్నడిట్టి సంఘటన సమకూరియుండలేదు. ఎన్నడు పల్కని, యన్న, నేడిట్లుపల్కినచో, అతనెంతగా చింతించియుండునోకదా! అవును తను చదువుకొనకున్న ఎలా? తనదితప్పే! భావసమరము చెలరేగినది. మెల్లగా. 'అన్నా, యికపై శ్రద్ధగా చదువుకొంటానని' పల్కినాడు.

'నా ఆశయము, ఆశలు, అంతియే శశీ' యని యూరకొన్నాడు రఘు. నాడుగడిచినది. శశి విశ్వప్రయత్నమొనరించినాడు. చదువుపై మనసు నిలిచినకదా! కానీ తన యాటలుసాగలేదు. రఘులో విచిత్రమగు మార్పు కన్పించినది.

తను సకాలమునకు రానందున, ఒక్కనాడు చెంపపెట్టు తగిలింది. రఘు యింతకఠినుడని తను తలచలేదు. విధిగా తాను యింటనుండె వలసి వచ్చెడిది. తన మనమెంతయో బాధనందినది. కాని పసితనములో ఆ యన్న మహోన్నతాశయములు కన్పింపలేదు. శశి చులుకైనవాడు. అతను పట్టుగా కూర్చొన్న, చదువాతనికి కష్టమనిపించెడిదికాదు. నేడువిధి దానిఫలితమో!

♦ ♦ ♦

నేడు తాను కృతార్థుడైన వార్తవిని యన్న యానందబాష్పముల రాల్చినాడు.

శశి పరీక్షలో యుత్తీర్ణుడై కళాశాలలో చేరినాడు. కొంతబాధ్యతలు తెలియజొచ్చినవి. రఘు శశిని కొట్టినరోజు, పిచ్చివాడు వలె తయారయినాడు. శశిని, తన తమ్ముని కొట్టడమా? అది ప్రేమలేమిచే కాదు. ఆతని భావిభాగ్యోన్నతికై. తన ప్రమాణము! తన్నింతకు తెచ్చినది. నేడు శశి కళాశాల విద్యార్థి; తనకు వచ్చుసంపాదనలో పొదుపుగా కాలక్షేపము చేయవలసి వచ్చినది. సంసారము, శశి చదువు. గొప్ప స్థితియున్న కొదువలేదు. తన సౌఖ్యములను తగ్గించి, శశికేలాంటి కొదువలు కల్గించలేదు. రఘువంటి సోదరునిగన్న, శశివంటివారెందరు? కేవలము తనసుఖమును గూడ తమ్ముని సుఖమునకు ధారవోయు యుదారులెందరు కలరు? అట్టిదా సోదరప్రేమ !!!

(సశేషము)

భాగ్యవతి!

ఎందఱో రాజరాజులు యతీంద్రుని దర్శనభాషణామృతా
నందపిపాసతోఁ బిలువనంపఁగ, వారలప్రార్థనంబుల
న్నందును లెక్కచేయని యహీనవివేకి, భవత్కుటీరమున్
బొందుటకెంత పుణ్యపరిపూర్తివసించెను? తల్లి! నీకడన్.

ఎక్కడబీదతల్లి! జగదీశ్వరుఁడైనటువంటి "శంకరుం"
డెక్కడ? వాకిలిన్ విడచి యేగక దైవముఁ గొల్చుచున్న, నీ
వెక్కడ? దేశమెల్లెడల నీసటలేక చరించు నాగురుం
డెక్కడ! నెట్టిసామ్యము, గణింపఁగఁజాలము నీదుపుణ్యముల్.

అమ్మా! నీదు మనోరథంబు సఫలంబై చెల్లె, శ్రీశంకరుం
"డమ్మా? భిక్ష" మటంచు వేడ, భవదీయంబైన పూజాకలా
పమ్ముల్ ధన్యములయ్యె, గేహమతిశోభం గూడె, నామూర్తి యం
దమ్ముం గంటకు, నీకెయబ్బెను, ప్రమోదంబందఁగా నాఁటికిన్.

ఏమని, నీగుణమ్ము గణియించెనో! తల్లి! విశాలలోకమం
దేమది యెచ్చటన్నిలువకెప్పుడు నీదుగృహాంగణంబునం
దే మెలఁగంగ వచ్చెను, త్వదీయతపఃఫలమెట్టిదో? జగ
త్స్వామికి భోజ్యమిచ్చుకొను భాగ్యము లందఱకున్ ఘటిల్లునే?

జననీ! యెంత యదృష్టశాలివో? గదా! శంభుండు నీవాకిటన్
జనుచున్, "భిక్ష"మటంచు వేఁడఁగనె గ్రాసంబేమి లేకుంటచే
మనమందెంత తపించిపోయితో జగన్మాన్యా! యతీశుండు, తా
చనువచ్చున్ తరియించ నేరవుగదా! భాగ్యమ్ములందీయుటల్.

ఆయతీంద్రున కొక్కయుమలకంబు నిచ్చి సంతృప్తి బడసితివీవు, దాన
శంకరుండిచ్చె భాగ్యముల్ శాశ్వతముగ "వచ్చుసంపద లెఱుఁగంగబడునె? జగతి"

వేంకటేశ్వరశాస్త్రి.



సాధ్వి

రచన: శ్రీమతి వంగల వాణీబాయి

(జనవరి సంచిక తరువాయి)



నరేంద్ర బిడ్డల్ని సుందరమ్మగారి వాకిటిముందు వదిలేసి కలకత్తాకు పారిపోయి అక్కడ తనకుగల ఇద్దరు స్నేహితుల సహాయమువల్ల వ్యాపారం, (business) ప్రారంభించాడు. అందులో కొద్దికాలంలోనే బాగా పైకివచ్చి సంపాదన అభివృద్ధిఅయి వ్యాపారం అధికమౌతూ వచ్చెను. తన చెడురోజులన్నీ సుమతితోనే పోయినాయనీ, మంచి దినాలు వచ్చాయనీ ఆనందించాడు. ఒక చదువుకున్న (modern) నవీన పద్ధతులు తెలిసిన బాలికను వివాహమాడాడు. ఇప్పటి భార్య "సరోజ" టెన్నిసు ఆడడంలోనూ, మోటారు డ్రైవ్ చేయడంలోనూ, టీ పార్టీలు మొదలైనవిచ్చి తన friends ని (స్నేహితులనూ, పరిచయులనూ) వినోదపరచుటలోనూ చాలా గట్టిది. నరేంద్ర బాగా డబ్బు సంపాయించాడు. ఇంటినిండా నౌకర్లూ, చాకిర్లూ, కారూ అన్నీ పెట్టుకొన్నాడు. ఇట్లా కొన్ని ఏండ్లు తన పూర్వపు జీవితమంతా మరచి ఆనందంలో మునిగియున్నాడు. క్రొత్తభార్య తన ఉత్సాహాల్లోనే (engagements) మునిగి ఉండేది. భర్తతో సావధానంగా మాట్లాడడానికీ, కలసి భోజనం చెయ్యడానికీకూడా తీరుబడిలేకుండా ఉంది పాపం!!

నరేంద్రకు అన్నీ ఉన్నా మనశ్శాంతి కలగడం లేదు. తన సుగుణాల రాశియైన వెనుకటి భార్యతో ఈ భార్యను పోల్చుకోసాగాడు. పాపం సుమారు 5 ఏండ్లయింది. ఆ పసిపాపలైన తన ముద్దుబిడ్డల్ని వాకిటిముందు వదిలేసివచ్చి. అప్పటినుంచీ వాళ్లు ఏమైనారో ఎట్లా ఉన్నారో, తెలుసుకోడానికైనా ప్రయత్నించలేదే; "ఎంత దుర్మార్గుడను" అని తనను తానే నిందించుకోసాగాడు. పిల్లల విషయం తెల్సుకోవాలని కోరిక గల్గింది. కాని అది ఎట్లా? సరోజతో ఇది తన 2-వ వివాహమని చెప్పలేదే! ఒక ప్లాను వేశాడు. ఇక్కడ తన వ్యాపారం బాగానే సాగుతోంది కాబట్టి ఇంకా ఇతర పట్టణాల్లోకూడా స్థాపించి, ఊరూరా తన "బిజినెస్"ని వృద్ధిపొందించాలనీ, తాను చిన్నప్పటినుంచీ పెరిగి, విద్యపొందియున్న పట్నానికికూడా వెళ్లి కొంత వ్యాపారం చేసి పేరుపొందాలనీ, తన అభిప్రాయం భార్యకు తెలియబర్చాడు. క్రొత్త ఊళ్ళనుచూచి, క్రొత్త క్రొత్త స్నేహాలు చేసుకోవాలన్న వాంఛతో ఆమెయూ వెంటనే అంగీకరించింది. కొద్దిరోజుల్లోనే అన్నీ (arrangements) ఏర్పాట్లు చేయించుకొని తమ నౌకర్లతోనూ అమ్మగారి ఆయాలతోనూ బయలుదేరారు. Mr & Mrs నరేంద్ర కొరకు పెద్దతోటగల విశాలమైనమేడ ఒకటి కుదర్చబడి తయ్యారుగాఉంది. శ్రీ నరేంద్రగారు ఇక్కడకూడా తన ఫరములను కంపెనీలను ఒక పెద్ద సినిమా హాలును తెరిపించారు. భార్యాభర్తలిద్దరూ ఈ ఊరి క్లబ్బులో చేరారు. "సోషల్ లైఫ్" (Social life) లేకుండా బ్రతుకలేని సరోజకు ఇక్కడకూడా అనేక మందితో పరిచయం కల్గింది. టెన్నిసుకీ, చీట్లాటకీ ప్రతి దినం క్లబ్బుకి వెళ్లేది. నరేంద్రకు చీట్లాడడం అంటే బొత్తిగా ఇష్టముండేదికాదు. అయినా ఏమీ అన

లేకపోయేవాడు. నరేంద్ర ప్రొద్దుటినుంచీ తన పనులమీదతిర్గి శ్రమపడి సాయంకాలం ఇంటికి వచ్చేటప్పటికి సరోజ క్లబ్బుకి వెళ్ళిపోయేది. ఆ నౌకర్లు చేసిఇచ్చిన (Tea) "టీ" ఫలహారం ఎట్లాగో అట్లా త్రాగేసి, తాను ఒక్కడూ క్లబ్బుకు వెళ్ళేదేమిటి అని బద్ధకించి ఇంట్లోనే కూర్చునేవాడు. వెనక తాను చాలా బీదస్థితిలో ఉన్నప్పుడు తన భార్యయైన సుమతి తాను ఇంటికి వచ్చేటప్పటికి, ఎంతో ప్రేమాదరాలతో తన అలసట అంతా మరపుకు వచ్చేటట్లు ప్రేమవాక్యాలతో పలుకరించి ఉన్నదాంతోనే కాఫీ, ఫలహారాలు చేసిపెట్టిన రోజులు స్ఫురణకు వస్తున్నాయి. ఇప్పుడు పెద్దధనవంతుడైనా ఆ సుఖము లేదు. సరోజకు ఇంకా బిడ్డలుకూడా కల్గలేదు. బిడ్డలైనాఉంటే కొంత మనశ్శాంతి కల్గేదేమో! తాను పిల్లలకోసం వాచిపోతున్నాడు. ఎక్కడున్నారో? ఏమొహం పెట్టుకువెళ్లి అడుగుతాడు? చివరికి ఒకనాడు ధైర్యం తెచ్చుకొని, వెనక తాను ఎక్కడైతే పిల్లలను దించిపోయాడో అక్కడికేవెళ్లి ఆ ఇంటివారి క్షమాపణలు కోరుకొని పిల్లలను చూచి వచ్చేందుకు నిశ్చయించాడు. పాపం ఇంకా పిల్లల్ని వారింట్లోనే ఉంచుకొన్నారనుకొంటున్నాడు కాబోల్సు! పెద్ద కారు అమ్మగారు తీసుకువెళ్లారని చెప్పారు నౌకర్లు. చిన్నకారే తీసుకెళ్లాడు. తిన్నగా తాను పూర్వం ప్రైవేటు చెప్పేవారింటి ముందరే కారు ఆపేడు. లోపలకు వెళ్లేందుకు ముందు కొంచెం జంకేడు. మళ్లీకొంచెం ధైర్యం తెచ్చుకు జవాన్నిపిలిచి, 'K. నరేంద్ర' అని తన పేరుగల కార్డు (visiting card) వానిచేత లోపలకు పంపాడు. జవాను అకర్డు తీసుకుపోయి యజమానికి అందచేశాడు. అయన ఆ కార్డుమీదనున్న - K. నరేంద్ర, ప్రొప్రయిటర్ ఆఫ్ వసంతసినీమా, సరస్వతీప్రెస్ etc. etc. అని ఇవన్నీ చదివి ఎవరో పెద్దమనిషి క్రొత్తాయన తన్ను కలుసుకునేందుకు వచ్చిఉంటాడని తలచి, డ్రాయింగు రూమ్‌లో కూర్చోపెట్టుమని జవానుతో చెప్పి, కొంచెంసేపటిలో అయనే వచ్చారు. ఎక్కడో చూచినట్లుగా ఉన్నాడు, ఎవరా అని ఆలోచనలో పడ్డారు పంతులుగారు. నరేంద్ర వెనక ఒకధోవతీ, ఒదులు చొక్కాతొడుక్కొని వీళ్లింటికి పాఠాలు చెప్పేందుకు నడచి వస్తూ ఉండేవాడు. ఇప్పుడో, మంచి సిల్కుసూటు, "టై" ధరించి కారులో ఎన్నోకంపెనీలకు ప్రొప్రయిటరునంటూ వచ్చాడాయె!

ఎక్కడ చూచాడో జ్ఞాపకంరావడంలేదు పాపం ఆయనకి. ఏమండీ చాలా కాలమైంది చూచి; మరచిపోయారేమో నేను మీ ఇంటికివస్తూ ఉండేవాణ్ని. మీ పిల్లలంతా కులాసాగా ఉన్నారా? అని మొదలుపెట్టాడు నరేంద్ర. ఎన్నో జ్ఞాపకాలు చేసినవెనుక గ్రహించుకొన్నవాడై ఆ పంతులు నరేంద్ర మీదగల అసహ్యతచేత అధికప్రసంగము చేయనొల్లక, భార్య, సుందరమ్మగార్ని పిలచి ఫలానా అని నరేంద్రపరిచయం తెలియబర్చి ఊరకున్నాడు. ఆమె మిక్కిలి ఆశ్చర్యము చెందియూ, అమిత కోపము చెందినదై "ఏమయ్యా, నీపిల్లలు ఏమైనారో, ఎక్కడున్నారో తెల్సుకోవాలని ఉందా? ఎవరు పెంచుతారని వదలిపోయావ్?" అని తాను ఎన్ని ఏండ్లక్రితమో అనదల్చుకొన్న నాలుగు ముక్కలూ అనేసి, ఇప్పుడు ఎంత గొప్పవాడైనా లక్ష్యపెట్టక, తాను చెప్పవలసిందంతా చెప్పి కూర్చుంది. నరేంద్ర తానుచేసిన దోషానికి క్షమాపణ చెప్పుకొని తన సినీమ హాలు పాసుగానే భావించి తరచుపిల్చర్లు చూచేందుకు వస్తూ ఉండమని మరీమరీచెప్పి వారిసెలవు తీసుకు బయలుదేరి అనాధాశ్రమానికి వెళ్లాడు.

మొదటిభాగం సమాప్తము.



"పుణ్యస్మృతి"



అది యొక సంధ్యవేళ పరివారముదోడ్కొని యెప్పటట్టులే
ముదుసలి యొక్కరుండు తనమూడవపాద సహాయశక్తిచే
నెదురుగనుండు-ప్రార్థనకు-నింపుసుధాకర దీప్తిసాధకున్
సదమల మానసంబున, ప్రశాంత ముఖంబున పోవుచుండగన్.

కన్పట్టుచున్నది కాయనిర్మాణంబు కొలలేని వజ్రాల బొందివిసట్లు,
వెలుగొందుచున్నది విరజాజివదనంబు బ్రాహ్మీశ్వరికి నాటపట్టువగిది,
ప్రచురించుచున్నది పాణిదీర్ఘత్వంబు రాజాధిరాజుల రక్షభంగి,
పొడగాంచుచున్నది పొడవైనచేగఱ్ఱ దమముతో పాలించు దండమటుల,

మెరయుచున్నది "గీత"చే కరము, నాడు కృష్ణభగవాను హస్తమ్ము క్రియనుజూడ,
కాంతులీనుచునున్న వా కాళ్ళకున్న పాదుకలజంట శ్రీరామ పాదుకలుగ.

యమపురినుండివచ్చిన మహాబలకింకర భీకరానికిన్
సమమగు కాలతేజమున క్షాత్రుడొకం డరుదెంచి, చేతులన్
క్షమగుణ మబ్బునట్టులను జూచి, నమస్కృతిజేసి, దుష్టుడై,
సమముగ నామహాత్ముని విశాలపు వక్షముఁ గాల్చె "గుండు"తోన్.

"రామ, శ్రీరామ" యనుచు నా ప్రాయవృద్ధు
తారకాక్షర మంత్రంబు తలచెనపుడు,
రక్తధారలతో బొంది రాల భువిని
జీవజ్యోత్యాదిపురుషునిఁ జేరుకొనియె.

వీపువెనకాల జరిగెడి విషయమైన తెలియదనవచ్చు నెంతటి తెలివికైన
ఔర! దినవేళ నేత్రాల సాక్షిముందు జరుగబోయెడి నిజహత్య నెరుగలేదె.

కాలములన్ని దెల్సినను కావ్యములన్నిటి వల్లెవేసినన్,
స్థూలశరీరముక్తికయి చూపిన యోగములెల్ల జేసినన్,
నేలను నింగినిం దలలు క్రిందికిజేసిన, భక్తినేర్చినం
గాలము నొందగావలయు, ఖండితమేగద! క్ష్మాతలంబుపై.

ప్రాయము నీటివాగు, మనప్రాణములా! క్షణభంగురమ్ములున్
మాయ! లతాంగి, మిత్రులు, కుమారులు కాటికివచ్చువారలే!
చేయు శరీరసుందరము చిత్తరువా లిఖియించు భిత్తిపై
నీయవసానకాలమున నింకఁశరణ్యము రామనామమే!

కటువుపల్కెవ్వని గర్జించియనలేదు పలుకులు ముత్యాల పంక్తిగాదె,
చేయిజాచెవ్వని చెంపఁగొట్టగలేదు చేతలు సత్కార్య శ్రేణిగాదె,
బోసినోటనుమాట బొంకలేదెన్నఁడు హృదయంబు సత్క్షేత్ర నిధియుగాదె,
కడజాతివారిని కడకుద్రోయగలేదు వైశ్యుండనుచు విర్రవీగలేదె

కలియుగాలేదు కుజనాళి కరములెపుడు సుజనసాంగత్య సౌభాగ్య సురులఁగాని,
వ్యవహరింపగలేదెప్డు వ్యర్థనుడులు సతత శ్రీరామచంద్రు సంస్మరణగాని.

నిండెను మూడువర్షములు నీ మృతిదాటి మహాత్మ యెంచగా
మూడు నిమేషముల్ పగిది ముందటియేటికి నాల్గువర్షముల్
నిండును, కాలచక్రగతి నెవ్వఁడు చూడగలండయో! భువిన్
చండుడుగాని, వాడు ఘనశాంతుడుగాని హతుండుకావలెన్.

ఈ జగతి నే మహాత్ముడు తాజీవముపీడు కుజన సంతతిచేతన్
ఆ జనుడుబోయువిల్లున రాజీవాక్షుండుకూడ రాలగలేదే!

అరయగ మానవాళికి ప్రశాంతము,భద్రము, లోకమాన్యమున్
స్థిరమతితోడజేసెడి అహింసఘనంబును, మోక్షకార్యమున్
హరిజనసేవయే హరికి జేసెడి సేవదియే ధృవంబగున్,
దురితములెల్ల బాపునని, తోడ్పడ చెప్పిన నీదుసూక్తులే
సిరిపతి లోక సౌఖ్యముల సిద్ధిలజేసె మహాత్మ బాపుజీ!!

"స్వస్తిశ్రీ"



జండుబాలామృతము


క్షీణించి అనారోగ్యవంతులుగా నుండు బిడ్డలకిది యమృతమువంటిది. వారికి ఆకలిని వృద్ధిపరచి ఆరోగ్యము నిచ్చును.

పిల్లలకు దంతములు మొలుచునప్పుడు కలుగు నొప్పులను పోగొట్టును. కాళ్లు చేతులు శుష్కించి కడుపు పెద్దదిగా నున్న బిడ్డలకిది దివ్యౌషధము. జీర్ణించిన జలుబు, దగ్గు మొదలగు వాటినికూడ నివారించును.

బుడ్డి ఒకటికి రూ. *1-2-0.*

రాజా అండుకో., నంద్యాల.
దుర్గా మెడికల్ స్టోర్సు, కావలి
రావ్సు మెడికల్ స్టోర్సు, పాలకొల్లు
రాధాకృష్ణా మెడికల్ స్టోరు, నరసపూరు

పి. సీతారామయ్య, ఎలమంచిలి
కుసుమంచి అప్పలరాజు, అనకాపల్లి
సీలం & కో., విశాఖపట్టణం.
దుర్గ & సన్సు, కర్నూలు.







(జనవరి సంచిక తరువాయి)

2-వ అంకము.

4-వరంగము

కృష్ణదేవరాయలాస్థానము: రాయలు తిమ్మరుసు ఆసీనులైయుండగా ప్రవేశము రామరాజు, విజయ సింహుడు.

కృ:- విజయసింహా! శత్రువుల కపట నాటకము లెరుంగక నిన్నవమాన పరచితిని; క్షమింపుము.

వి:- దేవా! నాపురాకృతపాపఫల మీరీతిగా ననుభవింపవలసివచ్చె. నా పొరపాటువల్లనే ఇంత దూర మొచ్చినది. ఆ పిచ్చివాడెవడో విశేషమేధావంతుడు. రక్షించినవానినిభక్షించినట్లు నేనాబోతు నుండి రక్షింపగా నాకా యుంగరమిచ్చె. నేనాసమాచారము తమతో విన్నవింపక పోవుటచే నింతపని జరిగినది.

కృ:- ముక్తాంబ సాయమే లేకున్న నీవీపాటికి మరణించియేయుందువు. నిరపరాధవధాపాతకమునకు గురిగాకుండ నన్నుగాపాడిన ముక్తాంబకు నేను కృతజ్ఞుండను. నీకొనర్చిన యవమానము దీర్పనే దేని వరమిత్తును గోరుము.

వి:- తమ యనుగ్రహమునకు పాత్రుండ నెపుడైతినో యపుడే నాకోర్కెలన్నియు నెరవేరె. అయినను మీరుకోరుమన్నప్పుడు వలదనరాదు గావున నింకొక మారావరంబును గోరుదు; నందాక తమవద్దనే యుంచుడు.

తి:- ఆ పిచ్చివాడెవ్వడో సామాన్యుడు గాడు. ఆరోజు నన్ను జంపదలచిన వాడును, ఆనెగొందెలో విజయుని జంపదలచినవాడును, అనంగసేనా విజయసింహుల కపకార మొనర్చిన వాడును వాడే సుమీ; ఇంతియేగాక నిన్నటి రోజున యానెగొందెను పూర్తిగా దహించివేసినాడట.

కృ:- ఏమేమి; ఆనెగొందె దహింపబడినదా? ఎందులకు?

తి:- ముక్తాంబను, ప్రహరేశ్వర పాత్రుని యట నుండి తప్పించుటకై యట్లుజేసినాడట. నేనచ్చట గాపుంచిన రక్షకభటులయిండ్లకు నిప్పంటించినాడట. వాడు

గృహాంబుల కేగగనే వీరిని తప్పించి యెటకో గొంపోయినాడట.

కృః- ఎంత విచిత్రము; వాడెవడో నిజముగ పిచ్చివాడని భావించి విచ్చలవిడి చరింప నిచ్చితిమి. ఇక నుపేక్షసేయక వారి జాడలరయుము.

తిః- వారు రాయచూరును జేరబోవు చున్నట్లు వార్త దెలిసినది. త్వరలో వారిని బట్టి దెప్పింతును.

కృః- అప్పాజీ! నా యొసగ్గిన యవమా నంబు సహింపలేక ననంగసేన యెందైన బడి మరణించిన దేమోగదా?

తిః- ఆమె విషయమై చింతింపవలదు. మా లతికూడా బోయినదట. మాలతిమిగుల చతురమతి, బుద్ధిమంతురాలు గావున యనంగసేనకు ప్రాణాపాయమురాదు. వారికొఱకు గూడ భటులను బంపుదును.

5-వరంగము

ఆ దవాని ధర్మసత్రము, ముక్తాంబ, రుద్రదేవులం మెలకువతోనుందురు. ప్రహరేశ్వరుడు నిద్రించి యుండును.

ముః-రుద్రదేవా! యీరాత్రి యొక్క మారైన కన్ను మూయకున్నావు. నేను కొంతసేపు మెలకువతో నుండెదను. నీవు కొంతసేపు విశ్రమింపుము.

రుః- రామయామాత్యుడు కార్యభారం బెల్ల నాపై బెట్టియున్నాడుగదా! నేను సుఖముగా నిద్రించినచో శత్రువులేమైన యపాయము గల్గింతురేమో? అందువల్ల మన ప్రయత్నమునకు విఘ్నముగల్గుగదా.

ముః- అవునవును; రామయమంత్రి నన్నట నుండి తప్పించుట కెంత కష్టబడినాడు. ఆ పురజనులుగావించిన యార్తనాదములు నాచెవులయందింకను మార్మ్రోగుచున్నవి సుమా!

రుః- తరుణీ! నీవు మిక్కలి యుదారగుణవంతురాలవు. నీవలెమేమును మెత్తని మనస్సుగలవారమైనచో రాచధర్మంబు లెట్లు నెరవేర్తుము?

ముః- అందరిమాట కేమిగాని నీవు మిగుల కఠిన హృదయుడవు సుమా.

రుః-(అదరిపడి) సుందరీ! ఏమిట్లనుచున్నావు? నేనెవ్వరియెడ కఠినముగ బ్రవర్తించితిని?

ముః-(నవ్వుచు) నాయెడనే. నిత్యము దర్శన మొసంగెదనని చెప్పియట్లు చేసితివా? నిజమైన ప్రేమయున్నచో నొకరి నిషేధముచేత మరల్పబడునా?

రుః- రామయమంత్రి శాసనంబుచే నెవ్వరును నీమందిరమున బ్రవేసింపవలను పడదు. రక్షకభటులు సైతము క్రొత్తవారైరి; యేమి సేతును?

ముః-నీహృదయము నేనెరుంగనా? బోనిమ్ము; రామయమంత్రి యిపుడెచ్చట?

రుః- అతడు మనమేగునప్పటికి రాయచూరు నందే యుండును. నిన్ను మాకొప్పగించి తానసంగసేనను రాయచూరుకు జేర్ప బోయె.

ముః- అనంగసేనను దెచ్చుటచే మనకత్యంత లాభమున్నదని మంత్రి జెప్పియున్నాడు. ఆ లాభమేమియో జెప్పగలవా?

రు:- విజాపురాధిపతిని మనకు సాయము పేక్షింపగా చిరకాల స్నేహితుడగు రాయల నెదిరింప నిచ్చగింపక నిరాకరించె. రాయచూరు దుర్గాధ్యక్షుండగు తోపల్ ఖాను తాను చిరకాలమునుండి కాంక్షించి యున్న యనంగసేనను దెచ్చి తనకిచ్చినచో తప్పక మనకు తోడ్పడ వాగ్దాన మొసంగె. అందుకే యీమెను కపటోపాయంబున నటజేర్చి.

ము:- (తీవ్రంగా) ఏమేమి! అనంగసేనను ఖానునకిచ్చునా? రుద్రదేవా! ఇదేటి ధర్మము? ఒకానొక యుత్తమకాంత నేడ్పించి రాజ్యము సంపాదింప జూచుచున్నాడా? ఇట్టి తుచ్ఛ భోగములు నాకానందము గూర్ప జాలవు సుమా! ఈ వృత్తాంతము నేనిదివరలో విన్నచో రాజ్యాపేక్షనైన మాని కొని యుందును. ఇపుడు ఖానున కనంగ సేననొసంగినవాడు రేపు కార్యావసరమును బట్టి యే మహమ్మదీయునకైన నన్నుగూడా నర్పింప సిద్ధపడునేమో!

రు:- కాంతా! ఎంత మాటంటివి? రామయమంత్రి యంతటి యవివేకి గాడు. తనప్రభు కుటుంబమునెడ నంతటి ద్రోహ మొనర్పడు. నీయభివృద్ధికై, నీరాజ్య సంపాదనకై ఇన్ని యిక్కట్టుల బొందుచున్నవాడు. నీమర్యాదకు కళంక మాపాదించునా? నీకాచింత యావంత యువలదు.

ము:- సరియే; దాని కేమిగాని; విజయసింహాసనోద్యోగము నేమి చేసి యున్నాడో యెరుగుదువా?

రు:- లేదు ఇకనావిషయము దలబెట్టలేను.

ము:- రామయామాత్యుడూరకుండునా! నేనమ్మజాల. మరల నేదియోకపటోపాయ మాలోచించియే యుండును. నీకును దెలిసియేయుండును. నీవు నావద్ద దాచుచున్నావు.

రు:- లేదు లేదు. రామయమంత్రి నాచేత నేరహస్యంబును బైట బెట్టనని ప్రమాణము చేయించుకొన్నాడు. అయినను నాకు ప్రియసతిమురాలవైన నీయొద్ద దాచక నామొఱింగి నంతవట్టుకు నీకెఱింగించుచున్నాను. అట్టిచో నీవునన్నిట్లు ములుకులవంటి పలుకులచే నేల బాధింతువు?

ము:- అట్లయిన బోనిమ్ము. అదుగో తాత! లేచె నిక ప్రయాణమగుదము.

(తెర)

సశేషము.



శ్రీమతి

చింతపల్లి సత్యనామతీదేవిగారిని

తేజోవంతము శ్రీ మదనమతి

సింహాసనముగారి పుత్రిక.

ఇంటర్మీడియేట్ 'హిమ' ప్రేమపూరితమైన

కాలేజి

ఉం ప్రిన్సిపాల్ కాశ్యపస్వామి శ్రీ వి. జి. ఆరం.

పరిశోధనాత్మకారి ధర్మపత్ని.

అత్యద్భుతమైన నాట్యంలో విశాఖపట్నంలో

నృత్యారాధన ప్రారంభించింది.

—ప్రతిభందా.



నాట్యాంజలి

నటి శ్రీ ప్రక్షా శ్రీ

అంజలిదేవి - నాగేశ్వరరావు





"ఆదర్శ మిథునం"

శ్రీ చీమలపాటి
సూర్యనారాయణగారు

మా ఆవిడ కప్పుడప్పుడూ జ్వరము తీవ్రముగా వస్తున్నదని నన్ను పదే పదే పదిమార్లు చూడాలని, గాఢనిద్రలో మధుర స్వప్నములలో తీవ్రతరముగా పలవరిస్తున్నదని ఎన్ని యుత్తరాలు వ్రాసినా పిల్లను జూచేందుకు నేను రాకపోవడం నాకు మర్యాదగ లేదని, ఆకారణంగా, మా శ్రీమతి మరింత బెంగపెట్టుకుంటుందని యీ తూరైనా తప్పకరాకపోతే, పిల్లస్థితి యింకాచెడి పూరుకుంటుందని మా మామగారు రాజమండ్రినుండి రోజుకో వుత్తరం గీసి పారేస్తున్నారు.

కాని, ఆఫీసు వర్కునుంచి నాకు తీరిక చిక్కకుండా ఉంది. అత్తారింటికెళ్ళి, భార్యను జూడాలన్న యుద్దేశము నాకుందో లేదో, ఆ పెరుమాళ్ళకు తెలియాలి! ఇచటి యాఫీసు పరిస్థితులను అవగాహనం జేసుకోక, నిష్ఠూరంగా మా మామగారు వ్రాస్తారు. ఇక నతనినేమనుకోవాలి? నేనేంచేయటం? నాకు తీరుబడియుండి, రాకుండా యున్నానని అతని యుత్ప్రేక్ష!

మా యాఫీసరు చండశాసనుడు; తుగ్లక్ వంశంలోని వాడు. ఆఫీసుకొక్క నిమేష మాలస్యంగా వెళ్ళినట్లయితే కలియబడి కొట్టినంత హంగామాజేస్తాడు. జీతం నష్టము మీద వెళదామా అంటే-దాని క్కూడ వాడొప్పుకోడు సరిగదా, ఉద్యోగంలోనుంచి పూడపెరుకుతాడేమో అన్నభయం నన్ను మా అత్తవారింటికి వెళ్లనీయకుండా జేస్తూంది.

ఎప్పటి కప్పుడే వెళ్లుదా మనుకుంటున్నాను. కానీ- తీరా ప్రయాణం తలపెట్టిన వేళకు డబ్బు చిక్కకుండా వుంది; డబ్బు చిక్కితే, ప్రయాణమునకేదో విఘాతం! ఈ రెండూ దైవకృపవల్ల సమకూడితే మాయాఫీసరు సెలవివ్వకుండా వున్నాడు.

మొన్న మా మామగారికి నాకష్టసుఖాలను, మాయాఫీసరు స్వభావమును, తెలియబరుస్తూ, యేదోవిధముగా వీలుకలుగుజేసుకుని, తప్పకవస్తానని ఆలస్యమైనందుకు మన్నించమని ఓవుత్తరంవ్రాసి పోష్టుజేశాను.

తీరుబడిగా వర్కు లేకపోవటం చేత కుర్చీలో కూర్చుని మా మామ ఘాటుగా రాసిన యుత్తరాలను మధుర స్మృతిలో సింహావలోకనం జేస్తున్నాను. మా ఆవిడ జ్వరముతో బాధ పడుతూందని తెలియగానే నాలో యేదో బాధ బయలు దేరింది... యింతలో మా యాఫీసు ప్యూన్ "కోటాయ్" అక్కడికొచ్చి

"'దొరగారి' సెలవైంది అర్జంటుగా రావల్సిందని!" అన్నాడు.

"ఎందుకు, కోటాయ్?"

ముందుగా తెలుసుకోవటం మంచిదని ప్రశ్నించా. అందుకువాడుగ్రుడై రుద్రుడై భద్రుడై వీరభద్రుడై

"నాకేందెలుసునండి? నాతో చెబుతారా యేమిటి? నాకేమిటో తెల్సియేడ్చినట్లు మాటి మాటికీ అడుగుతూ వుంటారు, ఇకనుండి అటువంటిప్రశ్నలు నన్ను అడుగవద్దు ఇష్టముంటే రండి; లేకపోతే మానేయండి!"

కోపంగా అని, వెళ్లిపోయాడు. ఈ వెధవలు-వొకపూట భోజనం జేస్తున్నప్పుడే, ఇంత హంగామా జేస్తున్నారు; రెండుపూటలా తిండి తింటే-ఇఁక అడిగారా ... ? ...

వెనక్కు చేతులు గట్టుకుని వినయంగా, మా యాఫీసరెదుట నిలబడ్డాను. నేను మొన్నను తీరిక లేమిచేత, ప్రొహిబిషన్ యస్. ఐ. ని (Prohibition S. I.) బ్రతిమాలుకుని వ్రాయించిన 'జీతాలబిల్లు' ను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాడు. పరిశీలనగా యతని ముఖమండలము నొకతూరి యవలోకించాను. అప్పటతని ముఖ భంగిమ నాశరీరములో వొణుకును జనింప జేసింది.

"ఏం, సూర్యనారాయణా, నిద్రబోతూ 'బిల్లు' ను రాశావా యేమిటి? (నేనప్పుడే అనుమానించాను. ఇతనిచేతెలాగైనా మాటలు తినక తప్పదని!) ... ఛీ- ఛీ- నీటుగా రాయమని నీకెన్నిపర్యాయములు జెప్పేను? బుద్ధుండక్కర్లా? ..."

"చిత్తం!" అన్నాను నమ్రత యుట్టిపడేలా.

"ఏమిటి నీముఖం చిత్తం? యీ 'బిల్లు' నిండా ఈ ఇంకు ముద్దలేమిటి? (బిల్లుమీద యింకు పడినట్లు నేజూడనేలేదు. S. I. బిల్లును తయారు చేయగానే యితనికి దాఖలు చేసేశాను; అతని ప్రతాపమేనాకోలు ఇదంతాను ... ఇతనితో యేదో యబద్ధపు సంజాయిషీ చెప్పకతప్పదు!)

"... ఇవెట్లా వచ్చాయ్? -" అని కోపంగా ప్రశ్నించాడు.

"నీటుగానే వ్రాశానుసార్ ... మన S. I. గారి చేయి సిరాబుడ్డికి తగిలింది, దానితో - అది 'బిల్లు' మీద ఒలికింది... నీటుగానే వ్రాసేనుసార్!" అన్నాను మెల్లిగా. అతను పుటలను త్రిప్పుతూ -

"ఏమీ - అతనికి కళ్లు కాన్రాలేదా యేమిటి? ఘూ ... (మీధర్మాన వుమ్మేయలేదులెండి!) నాకెవళ్లు దొరికినా ఇటువంటి హాల్కు వర్కర్లే దొరుకుతూ వుంటారు, ప్రారబ్ధానికితోడు. District Prohibition Officer జూస్తే యేమంటాడు? నిండా చీవాట్లు పెడతాడు. వాడసలే నిండా మైరావణుడు! తప్పుదొరుకుతే చాలున్న. దులిపి దుప్పటీ చేతికిస్తాడు ... యిది యేందస్తూరయ్యా, యేంభాషయ్యా? అఁ? ... ఏమయ్యోయ్, సూర్యనారాయణా! నీయిష్టం వచ్చిన భాషల్తో ఇక్కడ ఆఫీసు వర్కు చేసేందుకు వీలులేదు తెలిసిందా?"

అన్నాడు, ఆ 'బిల్లు' ను మరోభాషలో వ్రాశాననుకుని. మౌనం దాల్చేయున్నాను. ఆసమయములో-మాట్లాడేనా అగ్గిమీద గుగ్గిలం వేసిన వాడనే గాకుండా, నేనదివరకు పెట్టిన లీవును గ్రాంటు చేయడు.

అసలు-నేనా బిల్లును వ్రాయనేలేదు; నా దస్తూరదికానే కాదు. మాS. I. గారిని బ్రతిమాలుకుని మొన్నరాత్రినాకు తీరిక లేమిచేత, వ్రాయించాను. మంచిశాస్తి జేశాడు. చీవాట్లు తినకఁదప్పదు. అనివార్యం! నేనీ 'బిల్లు' ను వ్రాయలేదని, అతనిచేత, కొన్ని కారణములచేత వ్రాయించానని మనవిజేస్తే - వుభయులకూ కష్టం. ఆ నెలజీతాలు ముట్టడం సున్న! అందుకు గప్‌చుప్‌గా ఊరుకున్నాను.

కాగా పోగా మా P. S. I. యీ 'జీతాలబిల్లు' నే భాషలో వ్రాశాడో నేను, మా యాఫీసరు పోల్చుకోలేకుండా వున్నాము. ఎందుకైనా మంచిదని, యీ బిల్లునే భాషలో వ్రాశానో తెల్పుకునేందుకు దీర్ఘాలోచనలో పడ్డ మా యాఫీసరుతో

"చిత్తం - 'యింగ్లీషే' -" అన్నా బెదిరిపోతు, నసుగుతు. ఆ బిల్లు - యింగ్లీషులోనే వ్రాయబడిందని, ముందుగా మాయాఫీసరుతో చెప్పకపోతే - దాని నే అరవంలోనో, పైశాచిక భాషలోనే 'వ్రాశా' వనుకుంటాడు.

“ [illegible] ..! [illegible] నాకు [illegible] లేదు; ఇక నుండి నీవు [illegible] ..” అంటూ, ఆ [illegible] !

[illegible] ... [illegible] “[illegible]” [illegible] - [illegible] ?

[illegible] ‘[illegible]’ [illegible] ! [illegible] ...

“ [illegible] ! ..” అన్నాను, [illegible].

“ [illegible] ... [illegible] ... [illegible] ..” అని, [illegible] “[illegible]” [illegible].

“ [illegible] (Circular) [illegible] ... [illegible] ?” అని [illegible] ప్రశ్నించాడు.

(స శేషము)



త్రిపురలో [illegible] [illegible] 50 [illegible] 500 [illegible] 350 [illegible] పని చేస్తున్నారు.

ఆ సంఘంలో [illegible] స్త్రీ సభ్యురాలు. [illegible], [illegible] ప్రవేశించారు.

లోక వార్తలు

ఇటీవల బెల్జియంనుండి ఒక పెద్దమనిషి విమానంపైవచ్చి న్యూయార్కు (అమెరికా) పట్నంలో దిగినాడు. కస్టమ్సు అధికార్లు మామూలుగా చూచే సోదా చూచినారు. ఏమీ పొరబాటు లేదు. అయితే కాలాను గుణ్యముగా సింగారించుకున్న ఆ నవనాగరికుని బూడ్సులు మాత్రం మడమల వద్ద కొంచం ఎత్తుగా ఉండడం ఒక ఆఫీసరుకు అనుమానం వేసింది. ఆ ప్రయాణీకుడు ఎంత చిర్రుబుర్రులాడినా ఆఫీసులోకి తీసుకొనిపోయి బూడ్సు మడమల అడుగును లేవదీసి చూచారు. లోపల 11 పొట్లాలలో వజ్రాలున్నాయి. వాటి ఖరీదు సుమారు 3000 డాలర్లు ఉంటుందట. దిగుమతి పన్నివ్వకుండా అమెరికాలో ప్రవేశపెట్టడానికి అతని ప్రయత్నం.

♦ ♦ ♦

బ్రిటన్‌లో ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తీవ్రంగా ఉన్నది. ఈ జనవరి నెలాఖరుకైన 11 వారాలలో జ్వరంవల్ల 3977 మంది, న్యూమోనియావల్ల 5225 మంది చనిపోయినారు.

♦ ♦ ♦

బొంబాయి ప్రభుత్వమువారు తామిదివరకు సినిమా ఫిలిముల పొడవు 11000 అడుగులకు మించరాదని విధించిన నిషేధమును తొలిగించినారు.

♦ ♦ ♦

అఖిలభారత మహిళా మహాసభ గౌరవ కార్యదర్శినియైన శ్రీమతి రక్షాచరణ్ పతిగారిని 1952 జనవరిలో న్యూజిలాండునందు జరుగనున్న పసిఫిక్ సమ్మేళన మహాసభకు తమ ప్రతినిధిగా ఆ సభ స్థాయి సంఘమువారు నియమించినారు.

♦ ♦ ♦

నైజాము రైల్వే లైనుపైన గూడ్సుబండి ఇంజన్‌లో బాయిలర్ బ్రద్దలైనది.

♦ ♦ ♦

అఖిలభారత మహిళా మహాసభ మద్రాసు బ్రాంచివారు కాన్సర్ వ్యాధి నిర్మూలన నిధికి రు. 60,000లు వసూలు చేసినారు.

♦ ♦ ♦

రోటక్ జిల్లాలో నొక గ్రామవాసియైన రైతు రంగుదారముతో మంచము అల్లి దానిని "రిపబ్లిక్ దినోత్సవ బహుమానము" గా ప్రధాని నెహ్రూకు ఇచ్చినాడు. అతడా మంచాన్ని రైలుమీద తెచ్చి నెత్తిన మోసుకొని వెళ్లి ఢిల్లీలో ప్రధాని కర్పించినాడు. ప్రధాని తన చేవ్రాలుతో తన ఫోటో నొకదాని నిచ్చి గౌరవించినాడు.

♦ ♦ ♦

యూకలిప్టస్ చెట్టుకలప గుజ్జుతో పత్రికలకు పనికివచ్చు కాకితము చేయవచ్చునని కనిపెట్టబడినది.

♦ ♦ ♦

మనదేశములో క్షయవ్యాధివల్ల పాలీనా 5,00,000 మంది చనిపోతున్నారట. 25,000 మంది శాశ్వతంగా నిరర్థకులు అగుచున్నారట.

♦ ♦ ♦

9.2.51 న అయోధ్యాశ్రమం లోని కింగ్ కోఠీ డా. టి. శేషాచార్యగారి కుమారుడు టి. వి. గోపాలాచార్యుల వారి స్వర్ణోత్సవము (త్యాగరాయనగరం) వివాహమహోత్సవం జరిగింది. సభకు వెంకటాచలశాస్త్రులుగారు శ్రీ యం. ఎ. టి. అయ్యంగారి ... వధూవరుల నాశీర్వదించిరి; కట్నములను చదివిరి. శ్రీమతి ... నాట్య ప్రదర్శనమున్ను జరిగెను. శ్రీ శేషాచారిగారి ... శ్రీనివాస కళ్యాణ మహోత్సవమును జరిపినది.



శ్రీమతి భానుమతి సుప్రసిద్ధ ఆంధ్ర సినిమా తార. ఆమెకు త్యాగరాయనగరంలో ఒక పెద్ద ఇల్లున్నది. అది గత జూలైలో ఖాళీగా గవర్నమెంటువారికి తెలియపరచలేదు. అందుచేత సినిమా నటీమణుల్లో పైన అయింటిని సినిమా తారలకై వసతులకై ఒకప్పుడు ప్రభుత్వమునకు నెలకు రు 350/-లు అద్దెకు ఇవ్వవలెనట. ఈ సంగతి ఇండ్ల కంట్రోలు చట్ట ప్రకారం నేరాలు, అందుచేత మద్రాసు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఆమెకు రెండు నేరాలకుగాను రు 50/-లు జుల్మానా విధించాడు.




కొరియాలో కమ్యూనిస్టు సేనా ప్రత్యేకముగా దురాక్రమణ చేసినదని అమెరికా ఐక్యరాజ్య సమితిలో తీర్మానం పెట్టి ఆమోదించింది. దీని మూలాన ప్రపంచశాంతి భంగమవుతుందని మనదేశ అభిప్రాయం. భారత ప్రతినిధి మాత్రం దీనికి ఓటు ఇవ్వలేదు.



కోటీశ్వరులు భారత ప్రభుత్వమున కివ్వవలసిన రాబడిపన్ను ఎగగొట్టుటకై తమకొలది లెక్కలు వ్రాసిరి. దాని మూలాన కేంద్ర రెవిన్యూ శాఖ ఇప్పటివరకు రు 11,80,00,000 ల లెక్కలు రాబట్టి వసూలు చేసినారు. ఇంకా పన్నుతో కలసి ప్రభుత్వానికి రు 8,00,00,000 లు వస్తుందట.





ప్రతిష్ఠ చిత్రముల ప్రదర్శించే ఉత్సవం జరుగుచున్నది. ఆ సందర్భములో ... నిర్వహించే సిద్ధాంతమో శ్రీ ... గురుం ... సహాయం చేసిన దృశ్యము.



(72 వ పుట తరువాయి)

22 వ అఖిల భారత మహిళా మహాసభా తీర్మానములు

1. హిందూ కోడ్డుబిల్లునందలి ధర్మసూత్రములను స్త్రీ సంఘములన్నియు బలపరచవలయును; స్త్రీలకు నేడు వివాహము, వారసత్వము, పోషకత్వము, దత్తస్వీకారము,-అనే విషయములలో గల ఆటంకములను తొలిగించుటకు బిల్లులో చేయబడిన ప్రయత్నములకు భంగము రాకుండ చూడవలయును.

2. నూతన రాజ్యాంగానుసారము వయోజన వోటింగు హక్కేర్పడినది కావున, క్రొత్తగా ఓటర్లేర్పడిన స్త్రీలు తమ వోటుహక్కును సక్రమముగను, న్యాయముగను వినియోగించుటకు తగిన ప్రచారము వారిలో గావింపవలయును.

3. వివిధ రాజకీయ కక్షలవారు తమ అభ్యర్థులలో తగినంతమందిని హెచ్చుగా స్త్రీలను నియమించవలయును.

4. కాన్సర్ వ్యాధి నిర్మూలన కవసరమైన అన్ని యేర్పాట్లును కేంద్ర ప్రభుత్వమువారు గావించవలయును. [ఈ సందర్భమున మద్రాసు బ్రాంచివారు శ్రీమతి డా. ముత్తులక్ష్మిరెడ్డిగారి నాయకత్వమున గావింపబడిన ఘనమైన కృషిని పలువురు ఉపన్యాసకురాండ్రు ప్రశంసించిరి.]

5. లోయర్ గ్రేడు గవర్నమెంటు ఉద్యోగస్థులను పలువురిని తగ్గించుటవల్ల మధ్యతరగతి కుటుంబములకు కలిగిన విపత్తు విచారకరము; ప్రభుత్వమువారు పెద్ద ఉద్యోగస్థుల పెచ్చుజీతముల తగ్గించుటద్వారా ప్రభుత్వ ఖర్చులో పొదుపు చేయవలసినది.

6. ఆహార ధాన్యముల రేషన్ పాతికభాగం తగ్గింపబడవలసిన అగత్యమేర్పడుట ఆత్రము కల్గించుచున్నది. మిగులు రాష్ట్రాలు తగలు రాష్ట్రాలకు తప్పనిసరిగా ధాన్యమిచ్చునట్లుగా చేయవలయును; బ్లాక్ మార్కెట్టు ధాన్యము దాచుట మొదలైనవి చేసేవారిని కఠినముగా శిక్షించవలెను.

[పిదప ఇల్లాండ్రకు ఈ క్రింది కార్యక్రమమిచ్చినారు: 1. బియ్యాన్ని అరగదంచడం, గంజి వార్చడం మానేయాలి. 2. ధాన్యేతర పదార్థాలను తినడం అలవాటుచేయాలి 3. వీలైనపుడెల్లా ధాన్యపురేషన్ త్యాగం చేయాలి. 4. విందులు, పండగలు, శుభకార్యాలలో దుబారా తగ్గించి ప్రభుత్వమునకు తోడ్పడాలి.

7. మహాసభ ఉద్దేశాలు ఈ విధంగా నిరూపింపబడినవి: 1. సాంఘిక న్యాయము, వ్యక్తిశీలము, అందరికి సమానావకాశములు, ఆ సేవానిమీద ఆధారపడిన సంఘపు నిర్మాణము. 2. ప్రతి వ్యక్తికి పనిచేయడానికి, బ్రతుకున కవసరమైన భాగ్యభోగ్యములు అనుభవించడానికి గల సంపూర్ణమైన సమానమైనహక్కు లభ్యపరచుకొనుట; జాతిమత, వ్యక్తిభేదము లేవిషయమున పాటింపబడకుండునట్లు చూచుట. 3. ప్రాథమిక పౌరసత్వపు స్వాతంత్ర్యములు అనుభవించడానికి ప్రతివ్యక్తికిగలహక్కు నిలువబెట్టుట. 4. విభేదకరమగు ఉద్యమములను వ్యతిరేకించి దేశైక్యతకై కృషిచేయుట. 5. రాజ్యాంగ చట్టంలో ఏర్పడ్డ ప్రాథమిక హక్కులను స్త్రీలు పూర్తిగా అనుభవించుటకు తోడ్పడుట.


8. ఈ సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గము;

అధ్యక్షురాలు: శ్రీమతి హన్నాసేన్ సతిగారు.

జనరల్ కార్యదర్శిని: శ్రీమతి. బి. కామేశ్వరమ్మగారు.

కార్యదర్శినులు: శ్రీమతులు గుహ, సరళాభార్గవ, కుసుమసాగార్లు.

ఉపాధ్యక్షురాండ్రు: శ్రీమతులు; రక్షాశరణ్, సరోజమ్మ కె. సి. రెడ్డి, తారాబాయి పట్వర్థన్, ప్రభాబానర్జీ, జయశ్రీ రాయ్‌జీ, అమృత రామసుబ్రహ్మణ్యంగార్లు.



శ్రీమాన్ రాజగోపాలాచారిగారు, రిపబ్లిక్ హోమ్‌మంత్రిగారు అహమ్మదాబాదులో నొక కార్మిక సభలో నిట్లుపన్యసించిరి:—

“ప్రపంచమందలి కార్మికులారా! ఏకముకండి” అని కేక వేసినంత మాత్రమున లాభములేదు. “ప్రపంచమందలి కార్మికులారా! పనిచేయండి” అని నినాదములు చేయాలి. అందరున్నూ ఏకమైతే సమ్మెకట్టవచ్చు; దోచుకోనూవచ్చు. కాని మీ దేశానికి బలము చేకూర్చి మీ జీవన విధానాన్ని పెంపు చేసుకోవలెనంటే మీ రింకా కష్టించి పనిచేయాలి. రష్యాలో ప్రజలు కష్టించి పనిచేస్తారు. వాళ్లు పని చేయకపోతే, నిర్బంధించి బానిసల చేత వలె పనిచేయిస్తారక్కడ. ఆ విధంగానే సోవియట్ యూనియన్ బలం కలిగినదవుతున్నది. బలమైనదేదైనా కృషిఫలితమే. సోవియట్ కాని దేశాలలో ప్రజలు సోమారులు. డెమొక్రటిక్ దేశాలలో “ఈ రోజు పనిచేయను; రేపు చేస్తా” అనడానికి వీలున్నది. సోవియట్ యూనియన్‌లో నిర్బంధించి పని చేయిస్తారు.” మీ కేది మెరుగు? ఇష్టపూర్తిగా పనిచేయడమే నా కిష్టము.

హిందూకోడ్డు బిల్లునుగూర్చి భారత రిపబ్లిక్ పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీమాన్ అనంతశయనం అయ్యంగారు బి. ఎ. బి. ఎల్ మైలాపూరునందలి ఆంధ్ర మహిళాసభలో ఇట్లుపన్యసించినారు:—

హిందూకుటుంబ విచ్ఛేదము నాపుచేయవలయునని నా ఆత్రము. తండ్రి ఆస్తిలో కూతురికి భాగమిస్తే! ఆ విచ్ఛేదము జరుగుతుంది. ఏమంటే, చాలామంది యువతులీదేశంలో పెళ్లి చేసుకోకుండా నిలిచిపోతారు. ఇంతవరకు మనకీదేశంలో ఆ సమస్యలేదు. దీనికిబదులు తండ్రి చనిపోయినపుడు అవివాహితయైన కుమార్తెకు ఆస్తి ఇవ్వడము ఆలోచింపవచ్చు. వివాహితకు మాత్రం తండ్రి ఆస్తిలో భాగమివ్వరాదు. అట్లా కాకపోతే కొమారుడికి తండ్రిని, తమ్ముళ్లను చెల్లెళ్ళను పోషించవలసినదనే ప్రోత్సాహము ఉండదు. ఆడబిడ్డకు పెళ్లికాగానే భర్త ఆస్తిలో భాగం వస్తుంది అనవచ్చు. స్త్రీకి సంక్రమించే ఆస్తిపై ఆమెకు సంపూర్ణాధికారం ఉండాలని కోరుతున్నాను. ఏకపత్నీవ్రతం నిర్బంధం చేయవచ్చుగాని వివాహవిచ్ఛేదమునకు నేడవకాశము కల్పించ నవసరములేదు. సివిల్ వివాహ పద్ధతికన్నా అగ్నిసాక్షిక వివాహపద్ధతియే మేలు. వివాహముయొక్క మతసంబంధమగు పవిత్రత నశింపరాదు.

రష్యానుండి సినిమాకళావేత్తలు భారతదేశానికివచ్చి ఇక్కడి పరిస్థితులు గమనిస్తూ పర్యటిస్తున్నారు. వీరికి మద్రాసులో చాలా సన్మానాలు జరిగాయి. ఒక సన్మానంలో - ఆ వచ్చిన వారిలో ఒకరైన పుడోవ్కిన్ అనే ఆయన ఇట్లా అన్నాడు:-

యెల్లోరా, అజంతా గుహలలోని చిత్రలేఖనము, శిల్పవిశేషములు నామనస్సును హరించినవి. అవి చాలా భావవిప్లవమును కలుగజేయగలవి.

[ఆయన రష్యన్ భాషలో మాట్లాడగా వారితోనేవచ్చిన మదాంయర్జీనా అనే ఆమె ఆంగ్లంలోకి తర్జుమాచేసి చెప్పినది.]

కాంగ్రెసు పునర్నిర్మాణ తీర్మానముపై ప్రసంగించుచు రిపబ్లిక్ ప్రధాని నెహ్రూ ఇట్లన్నారు:—

ప్రారంభదశలో మనకన్నీ చాలీచాలకుండా ఉన్నవి. మనము ఉత్పత్తిచేసే పదార్థాల పరిమితి హెచ్చైనదే; అయితే అంతకన్నా హెచ్చుగా సంతానాన్ని కంటున్నాము (నవ్వు). క్రొత్తగా పుట్టేవారు చాలామంది అయిపోతున్నారు; ఈసంఖ్య తక్కువగాఉంటే బాగుండును. ఒక్కొక్కప్పుడు పుటకలు లేకుంటే బాగుండుననికూడా నాకనిపిస్తుంటుంది. ఏది ఎట్లాగైనా, అసలు విషయమేమిటంటే, మనమెంత పదార్థాన్ని ఉత్పత్తిచేసినా, ఎంత హెచ్చుగా ఉత్పత్తిచేసినా, నానాటికి పెరుగుచున్న జనాభా ఆకాస్తా వినియోగంచేసేస్తున్నది; నిశ్చింతగా బ్రతుకు సాగించడానికిగాని, జీవితవిధానం వృద్ధిచేసుకొనుటకు గాని మరుసటి సంవత్సరానికి ఏమిన్ని మిగలడంలేదు. పరిశీల్చి చూచుకుంటే మన దారిద్ర్యం ఎడతెగకుండాఉన్నది. అది చాల ప్రమాదకరమైనస్థితి. దీనిని గడిచేదెట్లాగు? జనాభాలో కొందరిని చంపైనా వేయాలి; ఆపని మీరుచేయరులే! (నవ్వు); లేకపోతే హెచ్చుపదార్థం ఉత్పత్తిచేయండి. విదేశాలనుండి సహాయంవస్తే. అనేకవిధాల మన ఉత్పత్తిని వృద్ధిచేయవచ్చు; కాని ముఖ్యంగా మన తంటాలు మనం పడాలి. నేనెప్పుడున్నూ పెద్దమిషన్ కోరేవాడిని. ఈరోజులలో ఏ దేశమున్ను పెద్దమిషన్ లేకుండా నిలువలేదు. ఏమైనా. భారతదేశము ఉండేపరిస్థితులలో, పెద్దమిషన్ ప్రక్కన చిన్నమిషన్, కుటీరపరిశ్రమ, మరి యేది సాధ్యమైతే అది - వృద్ధిపరుచుకోవాలి. ఈ విషయమై నాకు దృఢమైన విశ్వాసమున్నది; ఇదివరకుకంటె హెచ్చువిశ్వాసము ఏర్పడుచున్నది. మనము పెద్దస్కీములనుగూర్చి యోచించడము నేర్చుకున్నాము. నాకేమో పెద్దస్కీములిష్టమే; అయితే పెద్దస్కీము అమలులోనికి రావాలంటే చాలాకాలం పట్టుతుంది. కాబట్టి పెద్దస్కీములతోపాటు చిన్నస్కీములను యోచించవలసియున్నది; ఒకటి రెండు కావు అట్టివి; వందలు, వేలు. కొన్నిగ్రామాలుకలసి నిర్వహించగల చిన్నస్కీములు. అలాంటి స్కీములు మనకు సులభసాధ్యమైనవి. దేశంలో ఏమూలనుండే వారికైనా సాధ్యమైనవి. వానిని గ్రామస్థులేచేబట్టి సాగించవచ్చు. తప్పకుండా ప్రభుత్వము సహాయంచేస్తుంది; అయితే ప్రజలంతా కృషిచేయాలి. చీనా అదేవిధంగా పనిచేస్తున్నది; మనకున్న వాటికన్నా పెద్దకష్టాలనే చీనా ఆవిధంగా గడిచింది."

కస్తూరిబా ట్రస్టు యాజమాన్యమున అహమ్మదాబాదు సమీపంలో గోఛా అనే చోట ప్రజాసేవికలకు తర్ఫీదునిచ్చే కేంద్రమునకు శంఖుస్థాపన మొనర్చుచు పండిట్ జవహారిలాల్ నెహ్రూ ఇట్లు ఉపన్యసించారు:—

స్త్రీలు విద్యావతులు కావాలి. స్త్రీలు విద్యావతులైతే వారి సంతానము విజ్ఞానవంతమవుతుంది. అది దేశముయొక్క అంతస్థును వృద్ధికావడానికి చాలా దూరము తోడ్పడుతుంది. బిడ్డకు సర్వదా ఉత్సాహము, అభిప్రాయములు తల్లివద్దనుండి సంక్రమిస్తున్నవి; ఏలనన ఆ బిడ్డకు ప్రాధమ్యముగా తల్లి పరిచయమే హెచ్చు. కాబట్టి దేశాభ్యుదయదృష్ట్యా స్త్రీలను విద్యావతుల నొనర్చడము అత్యావసరము.

ఆ సమయమందే ఈ కస్తూరిబా ట్రస్టు అధ్యక్షులు శ్రీ గొ. బి. వి. మాలంకర్ గారు (పార్లమెంటు స్పీకరు) ట్రస్టు కార్యక్రమమునుగూర్చి ఇట్లు చెప్పియున్నారు:—

కస్తూరిబా జ్ఞాపకచిహ్నంగా వసూలైన ఈనిధిని మహాత్మగాంధి నిర్ణయించినరీతిగా స్త్రీలను శిశువులను ఉద్ధరించడానికని వెచ్చిస్తున్నాము. గాంధీ మరణానంతరము సర్దార్ పటేలున్నూ, ధక్కర్ బాపాయున్నూ ఈట్రస్టు వ్యవహారాలను నడిపించారు. ప్రజాసేవికలను తర్ఫీదుచేయను దేశమంతటా 300 కేంద్రములు ఈట్రస్టుక్రింద నడుస్తున్నవి. ప్రతిరాష్ట్రములోను ఒకస్త్రీ ట్రస్టు ఏజంటుగా పనిచేస్తున్నది. ప్రతి కేంద్రమున్నూ 5 సం॥ లలో స్వయం పోషకమయ్యేట్లు చూడవలయునని ట్రస్టు సంకల్పము. ట్రస్టు యొక్క పని జయప్రదముగా లేకున్నను, దాని విలువను ప్రజలు గుర్తించినారు. ఇది రాజకీయ సేవవలె ఆకర్షణీయముకాదు, గ్రామాలలో పని కష్టసాధ్యము అయినా, సేవాపరాయణత్వముతో గ్రామాలలో పనిచేయుటకు ప్రజాసేవికలు లభ్యమవుతూనే యున్నారు.

ఈ మధ్య భారతదేశమునుండి ఈజిప్టునకు "ప్రెస్ డెలిగేషన్" ఒకటి వెళ్లినది. అందులో హిందూపత్రిక అసిస్టెంటు ఎడిటర్ శ్రీ యస్. ఏ. గోవిందరాజన్ గారొకరు. వారు అక్కడ ఆ దేశంలో తమకు తోచిన అభిప్రాయములను, కలిగిన అనుభవములను వివరిస్తూ గ్లోబ్ పత్రికా ప్రతినిధులతో ఇట్లా అన్నారు:—

ఈజిప్టుదేశంలో నగరాలలో ఉండే స్త్రీలు చాలా ముందడుగు వేస్తున్నారు. పాశ్చాత్యపద్ధతులలో జీవితం నడుపుతున్నారు. అయినా ఇంకా వారికి వోటుఇచ్చే హక్కు కలుగలేదు. ఈ విషయంలో భారత నారీమణులు ఎట్టి పోరాటం లేకుండానే ఆహక్కు సంపాదింపగలిగినందులకు వారియెడ ఈర్ష్య వహిస్తున్నారు. పత్రికా రచయితలుగాను, లాయర్లుగాను, ఉపాధ్యాయినులుగాను, ఉన్న నారీమణుల నెందరినో ఈ డెలిగేషన్ వారు కలుసుకున్నారు. ఒక స్త్రీలసంఘం ఇచ్చిన స్వాగతసభలో, 1930 సం॥ లో మహాత్మాగాంధీగారు ఈజిప్టు మహోద్యమనాయకురాండ్రకు వ్రాసిన ఒక ఉత్తరాన్ని డెలిగేషన్ వారికి వారు చూపారు. అందులో ఆయన ఒకదేశాన్ని రూపించడంలోను, దిద్దితీర్చడంలోను స్త్రీలు ఎంతటి ప్రముఖపాత్ర వహిస్తున్నారో వివరించారు.

———o———

సంపాదకీయములు

అఖిలభారత మహిళామహాసభ, మద్రాసు బ్రాంచి

అసలు భారత మహిళామహాసభకు మద్రాసే మాతృస్థానము అనవచ్చు. విద్యావతులైన మహిళామణులను సన్మానపరచి కార్యోన్ముఖులను గావించిన ఆనిబెసెంటుకున్నూ, ఆమె శిష్య, నేడు వ్యాధిగ్రస్తయై నవయుచున్న శ్రీమతి కజిన్సు సతికిన్నీ చెందును. వారి స్థానమును శ్రీమతి డా. ముత్తులక్ష్మిరెడ్డిగారు వహించి మద్రాసు నారీమణులను నడుపుచున్నారు. ఆమె దీక్షాదక్షతలవల్ల మద్రాసు బ్రాంచివారు కాన్సర్ వ్యాధి నిర్మూలనకు రు 60,000 లు వసూలు చేయుట ప్రశంసార్హము. వారు ఇతోధిక శ్రద్ధతో నింకను వసూలుచేసి ఈ దుర్భరవ్యాధి నిర్మూలన కెక్కుడుగా తోడ్పడుదురుగాక. అట్టి మద్రాసు బ్రాంచికి చెందిన శ్రీమతి బి. కామేశ్వరమ్మగారు బెంగుళూరులో జరిగిన 22-వ మహిళా మహాసభలో ఈ సంవత్సర మాసభకు జనరల్ కార్యదర్శినిగా పోటీలేక ఎన్నుకోబడినందుల కామె నభినందించుచున్నాము. సమర్థురాలగు ఆమె సభాకార్య క్రమము నీసంవత్సరమును చురుకుగా నడిపించునని ఆశించుచున్నాము.

1951 జనాభా లెఖలు - మాతృభాష

ఈ నెల 9-వ తేదినుండి ప్రారంభమై మార్చి 1-వ తేది నాటికి ఈ జనాభా లెఖలు ముగియనున్నవి. ఈ లెఖలలో మాతృభాషయు నమోదుకానున్నది. తెలుగు మాతృభాషగా గలవారందరు అట్లు నమోదు పరిపించుకొనుట న్యాయము; అప్పుడే అవి సరియైన లెఖలగును. ఏ కారణంచేతనైతేనేమి - సరిహద్దు ప్రాంతములందలి తెలుగువారి మాతృభాష ఇదివరలో సరిగా నమోదగుటలేదనే అపవాదొకటి ప్రబలముగా ఉంటున్నది. అసలే సరిహద్దు ప్రాంతంలోను, రాష్ట్రేతర ఆంధ్ర నివాసాలలోను మాతృభాషను కాపాడినవారే స్త్రీలు. వారు తలచుకొని శ్రద్ధవహించితే తెలుగువారి మాతృభాష సరిగా నమోదు కాగలదు. అందుచే సకాలంలో హెచ్చరిస్తున్నాము.

వాణీబాయికి భర్తృవియోగము.

"నవవైధవ్య మసహ్యవేదనం" అన్నాడు కాళిదాసు. శ్రీమతి వంగలవాణీబాయిగారి కట్టి దురవస్థ తటస్థించినందుకు మేమెంతయు చింతిస్తున్నాము. డాక్టరు వంగల శివరామ్‌గారు గతమాస మధ్యమున లక్నోలో స్వర్గస్థులైరి. వారి స్వగ్రామము పశ్చిమగోదావరి జిల్లాలోని అత్తి గ్రామం. ఆయన విదేశములలో విద్యార్థులై యం. ఏ. పి. హెచ్. డి డిగ్రీలపొంది జినీవాలో నానారాజ్యరాజ సమితిలో ప్రథమముగా ఉద్యోగియైన భారతీయుడనిపించుకొని స్వదేశమునకు తిరిగివచ్చి లక్నో విశ్వవిద్యాలయమున రాజకీయ శాస్త్ర శాఖాధిపతులుగా నుండిరి. శ్రీమతి వాణీబాయిగారు వారి కన్ని విధముల తగిన ధర్మపత్ని. ఈమె

శ్రీదాసు శ్రీరాములుగారి తృతీయపుత్రులైన శ్రీ మాధవరావుగారి కుమార్తె. శ్రీరాములు పంతులుగారు పండితులు, కవులు, భరతశాస్త్రాభినయమున నిధులు. వారి సంతానమందరు విద్యాధికులు. ఆ కుటుంబమున స్త్రీలును విద్యావతులు. శ్రీ వాణీబాయిగారు ఆంగ్లవిద్య నభ్యసించుటే గాక శ్రీ గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్యగారివద్ద సంగీతము నేర్చి ప్రావీణ్యమును సంపాదించిరి. చక్కగా వీణ వాయించగలరు. ఈమె భర్తతోకూడ యూరప్ దేశము నంతయు సంచారమొనర్చి వచ్చినది. లక్నో నివాసము నవకాశము గొని హిందీభాషను హిందూస్థానీసంగీతమును కూడ నేర్చినది. ఈమె తన సంగీతకళా ప్రావీణ్యత చూపి అఖిలభారత మహిళా మహాసభవారిచే నొక సువర్ణ పతకమున్నూ, మేరీ గాన కళాశాల వారివల్ల నొక రజితపతకమున్ను పొందినది. ఈమె తొలుతనుండియు మా గృహలక్ష్మికి అమూల్యమగు వ్యాసములు కథలు వ్రాసిపంపుచున్నది. ప్రస్తుతము ఆమె వ్రాసిన "సాధ్వి" యను కథను క్రమముగా మా సంచికల ప్రకటించుచున్నాము. ఈమె ఈ విధముగా విద్యావైదుష్యములతో గృహకృత్యములతో సుఖసంసారము చేయుచుండ దైవము ఓర్వజాలక ఇట్టి ఓర్వరాని దుర్భర దుఃఖమున కామెను గురిచేసినాడు. ఇందుకు మాసంపూర్ణమగు సానుతాపము నామెకు తెల్పుచున్నాము. విద్యావంతురాలగు వాణీబాయిగారు, భర్త తన పరమొనర్చిన కుటుంబభారమును మెలకువతో నిర్వహించుటలోను, విద్యావ్యాసంగములను హెచ్చుగా అవలంబించుటలోను సహింపరాని ఈ దుఃఖము నెట్లో సహించుగాకయని కోరుచున్నాము.

హారతి గీతము



వాకిట నిలచిన వదినమ్మా
నేటికి పుణ్యం నెగ్గిందా!
మమ్ముల బ్రోచి మరదన్న
మాలిన్యము బాపి మరదులకు!

ముడిపొందిన నుదుటి రేఖలలో
పదములు వాడే పాపలలో
జీవమునిచ్చేటి దీవెనల
శ్రావణము చిందిన కోయమ్మా!


పదిల పదములన్ పిండాను
కట్న్యాల శానుక లిఖిగోనా!
అని మీ బాబు అందరిలో
పలికిన పుణ్యం పండిందా?

సరిగా పదములు తెలిపినవకలోక
'సరిగమ పదనిప' వత్వంటా
పరిపరివిధములు మీ బాబు
పలికిన సత్యం విన్నావా?

పోన్నా చెట్టు పూలలలో
పోతేరమ్మా కొలువులలో
బ్రతికిన రోజులు పోయాయి
మరి కెక్కిందా మానాటి!


లోకం తీరులు వరికించు
లోతు గుండెలను కదిలించు
విజ్ఞానాంబుధి జలికించు
విజయగీతమే పాడించు!

అమాయకమ్ముగ ఆనందం
అనవేకమ్ముగ ఆవేదన
పవిత్రముగ మా ప్రణయమ్ము
పావనమైనదో వదినమ్మా!



ఏం, ఎందుకీ సిగ్గు?

ఫోటో: శ్రీ, వరసుంటలా నేదివరాయ



శాంతిసమాజం బావుటలు
నేల నేర్చేది నినాదములో
పోరటిబుట్టిన ఆవేదనము
అమరీయుమ్మా వదిన సమ్మతిని!

సుంకర రామమోహనరావు



సుజాత-సంపాదకులు : గడియారం రామకృష్ణశర్మగారు-రామకోటి - సుల్తాను బజారు, హైదరాబాదు-వర్క ౯. సాలుచందా రు 6-0-0.

ఇదియొక మాసపత్రిక. నైజాము రాజ్యమునుండి వెలువడునది. పూర్వపు తెలుగువారు బౌద్ధశిల్పములను తెలంగాణమున విరివిగా పోషించి నెలగొల్పియున్నారు. అందుచే బుద్ధుని జీవితమున ప్రశస్తిగాంచిన సుజాత పేరట నీపత్రిక వెలువడుచున్నది. అన్ని మాసపత్రికలలోవలెనే, కథలు, వ్యాసములు, పద్యములు, పాటలు ఇందు ఉత్తమ రచయితలనుండి సేకరించి ప్రచురించుచున్నారు. ఉభయభాషాప్రవీణ శ్రీ కందాళ వెంకట నరసింహాచార్యులవారు "తెలంగాణములోని తెలుగు పలుకుల తీరులు" అనే వ్యాసమును వ్రాసియున్నారు. వాడుకభాష వ్యాప్తిచెందియున్న ఈ కాలమున తెలంగాణములో ప్రచారమునందుండి ఇతర ప్రాంతములకు క్రొత్తవైన పదముల అర్థవివరణము నీవిధముగా తెల్పుట భాషపెంపునకు తోడ్పడుచున్నది. వీరు సంచిక కడపట "మా రచయితలు" అని - వారివారిని విశేషములతో పాఠకులకు పరిచయమొనర్చుటయు మెచ్చదగినది.

సంఘర్షణ : రెంటాల గోపాలకృష్ణగారు, సాహితీ స్రవంతి గాంధీనగర్. విజయవాడ. వెల రు 0-12-0 లు.

ఇదియొక ఖండకావ్య సంపుటి. భావకవులలో అతివాస్తవిక కవితా సాంప్రదాయకుల వర్గమునకు చెందినవారీగోపాలకృష్ణగారు. ఇందు పొందుపరుపబడిన ఖండకావ్యములే గాక - తుదిని కవియు, ఈ వర్గమునకు "వంశపురుషులము" అని చెప్పుకొను శ్రీరంగం నారాయణబాబుగారును వ్రాసిన వివరణములను బట్టి నవ్యసాహిత్య వీధులలో వీరిది అత్యంత విశృంఖల పంథాయని స్పష్టమగుచున్నది. నేడు ప్రపంచమును, అందరితోపాటు భారతీయులను అనేక సమస్యలు, భౌతికముగను, భావరూపకముగను ఎదుర్కొనుచున్నవి. వానివల్ల భావోద్రేకులు, భావప్రచారకులునగు కవులకు కొందరికి ఊహాపోహల కల్గుచున్న సంఘర్షణమే ఈ కవితలలో వెల్లడియగుచున్నది. సంఘర్షణలోనుండి బయటపడదలచినవానికి విశృంఖలవృత్తియే శరణ్యముకదా. అది మోక్షప్రదమగునా, కాదాయన్నది ప్రశ్నగాదు. అట్టి భావస్థితి సైజము.

అభిరామ సంకీర్తనములు : గ్రంథకర్త : శ్రీమతి యస్. నీలాంబగారు. ఛత్రపురం, గంజాంజిల్లా.

ఛత్రపురం వాస్తవ్యులగు శ్రీ వేంకటపతిగారి భార్య శ్రీమతి వెంకటసుబ్బ నీలాంబగారు.

ఆమె చిరకాలము గ్రహబాధచే పీడింపబడుచుండెను. ఆ బాధను శ్రీ సప్తముఖీ అంజనేయమంత్ర ప్రభావమున శ్రీమంథాబుచ్చి వెంకయ్యశర్మగారు, ఆయూరి హైస్కూలు తెలుగుపండితులు, కొంత శాంతింపజేసి తదుపరి ఆమెను తమ గురువులగు శ్రీ పరమహంస అభిరాములవారికి పరిచయమొనర్చిరి. పరమహంసలు చిలుక సరస్సు మధ్యస్థమైయున్న కొరమెళ గ్రామమందు వేంచేసియుండిరి. ఆ గురువులదయవల్ల శిష్యురాలికి గ్రహబాధ పూర్తిగా తొలిగినది. అంతగుర్వాజ్ఞచే శ్రీ నీలాంబగారు వారిని స్తుతించుచు భక్తిపూర్వకముగా నీ సంకీర్తనములను, 118 టిని రచించినారు. శిష్యులకు అభిరాములు శ్రీమన్నారాయణావతారులని విశ్వాసము. ఈ సంకీర్తనములు భక్తిప్రపూరితములు. సంకీర్తనములన్నియు రాగతాళముల కూర్చబడియున్నవి. కవిత్వసంపత్తి విశేషములేకున్నను భక్తిసంజనితములు కావున ఆదరింపదగినవి. భార్యకొక్క గ్రహబాధయే; భర్తకో, గ్రహబాధయు, గ్రహపీడిత భార్యాబాధయు - దుర్భరము! అట్టి బాధ తొలుగుటకు మూలమైన పరమహంస సంకీర్తనములనుభార్య రచియింపగా అనుకూలుడైన భర్త అచ్చొత్తించి పంచిపెట్టుట న్యాయమేకదా,

యువజన కర్తవ్యాలు : చెన్నుపాటి శేషగిరిరావుగారు. నాస్తిక ప్రచురణాలయం, పడమట (వయా) బెజవాడ.

నూతనంగా సంప్రాప్తమైన స్వాతంత్ర్య ఫలితాలు సంపూర్ణంగా ప్రజలకు భోగ్యం కావాలంటే తదనుగుణ్యంగా మనప్రజలశీలం వృద్ధికావాలి. అట్టిస్థితి కల్పించే బాధ్యత యువకులదని ఈ గ్రంథకర్త అభిప్రాయం, అందుకని యువకులను హెచ్చరిస్తూ వారి కర్తవ్యాలను రూపించే ఈ చిన్నకరపత్రము తయారు చేయబడినది, వయోజనవిద్య, వ్యాయామ కౌశలం, పఠనకేంద్రాలు, సమిష్టిభోజనాలు, మూఢాచార నిరోధక సమితులు, వైజ్ఞానిక కార్యక్రమాలు, అంతర్వర్ణ వివాహాలు అట్టి కర్తవ్యాలు అని ఇందులో వివరింపబడినాయి. సాంఘిక విప్లవకరమగు కార్యక్రమము అందరికీ అంగీకారమైనా కాకపోయినా ఇందలి విజ్ఞానమును పెంపొందించే కార్యక్రమాలు జాతిజవ సత్వములు వృద్ధిచేసేవి అయిన కార్యక్రమాలు సర్వజన సమ్మతములు.

ఎస్. ఎస్. ఎల్. సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్స్ (S. S. L. C. New Model Test Papers.) దిలిటిల్ ఫ్లవర్ కంపెనీ. సోల్ ఏజంట్స్ (మద్రాసులో) ఎమ్. దామోదరం అండు కంపెనీ. అప్పా బిల్డింగ్స్, యస్ప్లనేడ్. జి. టి. మద్రాసు. 1. వెల రు 0-10-0.

మద్రాసు సెకండరీ యడ్యుకేషన్ బోర్డువారు 1951 సం॥ మార్చి నెలలోను, ఆ పిదప సంవత్సరములలోను స్కూలు ఫైనల్ పరీక్ష పత్రముల నిచ్చుట కొరకు నూతనవిధానము నేర్పరచి ఇటీవల ప్రచురించిరి, 'తిలకాష్ఠమహిషబంధనము'గానున్న ఆ విధానమునంతటని వివరించి, విమర్శించడానికిది స్థలము కాదు; సాధ్యమూ కాదు. పాఠశాలల కుపయుక్తమగు పుస్తకముల ననేకము ప్రచురించుచున్న దిలిటిల్ ఫ్లవర్

కంపెనీ (లిఫ్కో) వారు ఆ నూతన విధానమును వివరించుచు, అట్టి ప్రశ్నాపత్రములకు జవాబిచ్చు పద్ధతిని జవాబులను, విశదముగా నచ్చొత్తించి చౌకగా వీనిని విద్యార్థుల కందచేయుచున్నారు. 1. ఇంగ్లీషు రెండు పార్టులు, 2. సోషల్ స్టడీస్ 3. జనరల్ సైన్సు 4. గణితము 5. తెలుగు 1, 2, 3 పరీక్షా పత్రములు. 6. తమిళము 1, 2, 3 ప. ప. 7. సంస్కృతము - అనేవానికి ఈనమూనా ప్రశ్న పత్రములను ఉత్తరములను పైవిధముగా ప్రచురించిరి. ఇందు శాస్త్రవిషయములగు 2, 3, 4 హంశములకు తెలుగున తమిళమునగూడ ప్రకటించిరి. ఉత్తరువులైన అచిరకాలములోనే - బాలబాలికలకును, వారివిద్యావ్యాసంగములలోతు లరయగల ఓపికయు, తీరికయు, అవకాశములును విస్తారముగలేని వారిపోషకులకు వీనినింత వివరముగా తెలివిడిపరచి ఉత్తరములువ్రాయు ఉపాయములను, ఉత్తరములను తెల్పుచు నీగ్రంథములను ప్రకటించిన ఈకంపెనీవారి నభినందింతుము.

ఆంధ్రవాణి. ప్రథమ వార్షిక సంచిక : సంపాదకులు : ఏ. చంగల్ రెడ్డిగారు. 2, తట్టా ముత్తియప్పన్ వీధి, జి. టి. మద్రాసు. వెల రు 0-6-0 మాత్రమే.

ఆంధ్రవాణి జాతీయ వారపత్రిక. సంవత్సరం రోజులు అవిచ్ఛిన్నంగానడిచి ప్రథమ వార్షికోత్సవ సంచికను రిపబ్లిక్ దినోత్సవమునాడు ప్రచురింపగల్గడం సంతోషదాయకం. ఆచారానుసారం ముఖపత్రమందు ప్రసిద్ధ సినిమాతారల బొమ్మలున్నాయి. పలువురు ప్రసిద్ధ తెలుగు రచయితల వ్యాసములు, కథలు, నాటకాలు ప్రచురింపబడ్డాయి. ముఖ్యంగా వానిలో శ్రీ కళా వెంకట్రావుగారి వ్యాసము పరిపాలనా సంబంధమైన అనేక వివరాలు తెల్పుతూ నేటిమన ఆర్థిక పరిస్థితులువిప్పి చెప్పతున్నది. పురిపండా అప్పలస్వామిగారి వ్యాసం పూర్వంనుంచీ ఓఢ్రదేశంలో సాగుతూన్న తెలుగుతనము వివరిస్తు నేటి అచటి తెలుగు వారి కష్టాలు మరిపిస్తున్నది. శ్రీ బులుసు వెంకట రమణయ్యగారి వ్యాసం రెడ్డిరాజుల సారస్వతసేవను వెలువరిస్తున్నది. సంపాదకులు ముఖ్యరచయితలనుగూర్చి తెలుపుతు వ్రాయడం బాగా ఉన్నది. నూతన రచయితలనుకూడా పాఠకులకు తెలియచేసి ఉన్నట్లైతే, రచయితలకు ఉత్సాహకరంగా ఉండును. పురాణం సుబ్రహ్మణ్యశర్మగారి ప్రహసనములో కొంత అశ్లీలము ద్యోతకమవుతున్నదని వ్రాయడాకిని చింతిస్తున్నాము.

వీరకంకణము : రచయిత : విద్వాన్ దండిపల్లి వేంకట సుబ్బశాస్త్రిగారు. బాల సరస్వతి బుక్ డిపో, కర్నూలు. వెల రు 1-0-0

తూర్పు గోదావరిజిల్లా కోనసీమయందలి ముంగడ గ్రామవాసి ఉపద్రష్ట కేశవభట్టు శ్రీ కృష్ణ దేవ రాయలను దర్శించి తన అద్భుత అభినయ కళావిశేషమును ప్రదర్శించి మెప్పించి ముంగండ అగ్రహారముగా బడసి, రాయలకు రాచూరు విజయమునకై ప్రాప్తించిన వీరకంకణమునుగూడ బహూకృతినంది ఇల్లుచేరినాడు. ఆయన అసూయాపరులైన గ్రామస్థులు వేసిన వెలికిగురియై తనకుమారుడు పేరుభొట్లుకు శాస్త్రవిద్యలు

కావ్యనాటకాలంకారములు మాత్రమే చెప్పించారు. ఆయన కుమారుడు జగన్నాథుడున్న అట్లే పండితుడు కవియునై భరతశాస్త్రమునుచదివి కూచిపూడి భాగవతులఇంట భరతశాస్త్రాభ్యస్తను వివాహమాడినాడు. విజయనగర ప్రభువులఆజ్ఞ కొరవడగా, ఈ కుటుంబం అగ్రహారాన్ని కోలుపోగా, జగన్నాథుడు ఉత్తర దేశమున సంచారమొనర్చి తుదకు మొగల్ సామ్రాజ్యకవియై, నూర్జహాన్ రాణికి సంస్కృత గురువై, షాజహాన్ కుకూడ ఆస్థానకవియై పండితరాయలై - అస్సాం యుద్ధమున పాల్గొని వీరవరేణ్యుడుకూడనై మెరసినాడు. తండ్రిఇంట భరతనాట్యము నేర్చిన జగన్నాథ పండితరాయల భార్యామణి మొగల్ సామ్రాజ్యాస్థానకవియై తమ్ము (తల్లిదండ్రులను తన్నుకూడ) మరచినభర్త నన్వేషించుకొనుచు ఢిల్లీకి వెళ్లి "లవంగి యను నర్తకి"యై భర్తకు తెలియకుండనే అతని ప్రియురాలై కొంతకాలముగడిపి అస్సాం విజయవీరుడుగా ఇంటికి మరలివచ్చిన భర్తకు, ఇంటనుండి ఆనవాలుగా తెచ్చిన 'వీరకంకణము'ను శ్రీకృష్ణ దేవరాయలిచ్చిన దానిని అర్పించి, తన్నావ్యాజమున నెరుకపరచుకొని భర్తతోకూడ తిరిగి స్వగ్రామము చేరుకున్నది. ఈ గాథ నీకవి ఎంతో హృద్యముగా చక్కని తేటతెనుగున వచనముగా రచించినాడు. దీనినాంధ్ర గృహలక్ష్ములెల్లచదివి, నేడు స్వరూప స్వభావములు మరుగుపడియున్న ఆంధ్రజాతికి, మరల ఢిల్లీ ఆస్థానమున పేరుగాంచగల పుత్రీ, పుత్రులగని యర్పింతురుగాక.

సౌందర్యలహరి : కర్త శ్రీ సాహిత్య స్థాపక, దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు. గ్రంథకర్తపేరట రాయజీవీథి, నెల్లూరుఅని వ్రాయవలయును. వెల రు. 1-4-0 మాత్రము.

మూల గ్రంథము శ్రీమచ్ఛంకర భగవత్పాదులవారు రచించినది. అనువాదకులు సాహిత్య స్థాపకులు, శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారివల్ల "అభినవతిక్కన" బిరుదుగొన్నవారు. విషయము, "బ్రహ్మము (శక్తి) నెట్లెట్లు ఆరాధించిన ఏయేఫలములు సులభముగా బడయవచ్చునో సూచించు స్తోత్రము. అనువాద పద్యములతోపాటు మూలశ్లోకములునే (100సి) గాక-శర్మగారే రచించిన 70 పుటల సమీక్షయు నిందుగలదు. ఇట్లన్నిట ప్రశస్తమైన కావ్యమిది. జిజ్ఞాసువులకు కొంగుబంగార మనదగినది.

జై భారత్ : సంపాదకులు : శ్రీ న్యాపతి నారాయణమూర్తిగారు. 38, మౌంటు రోడ్డు, మద్రాసు 6. సాలుచందా రు 12-0-0 లు, విడిప్రతి రు 0-4-0.

ఇది క్రొత్తగా వెలువడిన సచిత్ర తెలుగువారపత్రిక. "శుభోదయ పబ్లిషింగ్ హౌస్" వారు ప్రారంభించిన "ది ఇండియన్ రిపబ్లిక్" అనే ఆంగ్లదినపత్రికను ఒడుదుడుకులనుండి తప్పించి వడ్డుచేర్చి 10 సం॥లు సాగిస్తానని జమీందారు శ్రీ కర్లపాటి అప్పారావుగారు చేపట్టారుట. వారే ఈ జైభారత్ నున్నూ ప్రారంభించారుట. మరొక తమిళ పత్రికను ప్రారంభిస్తారుట. లక్ష్మీపుత్రుడు, వ్యాపార కుశలుడు చేపట్టినాడు కాబట్టి ఇది లంకణములు చేయకుండా నడుస్తుంది. పత్రికా సంపాదకులుగా ప్రతిభావంతులని పేర్గాంచిన శ్రీ నారాయణ మూర్తిగారు సంపాదకత్వము వహించారు. మంచిమంచి

వ్యాసాలు, కథలు, గాథలూ ఉన్నాయి. రాజకీయాలూ ఉన్నాయి. వ్యంగ్య చిత్రాలుకూడా ప్రచురిస్తున్నారు. రచనలలో క్రొత్త పోకిళ్లు కన్పిస్తున్నాయి. దాదాపు 50 పుటల గ్రంథం ప్రచురిస్తున్నారు. బహుజనాకర్షణీయమగు పజిల్స్‌కూడా చేర్చబడినవి. ఎటుచూచినా పరికాలాలపాటు సాగే శుభలక్షణాలే ఇందులో కన్పిస్తున్నాయి.

సంఘం : తృతీయవర్షారంభ సంచిక : సంపాదకులు : శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు. పడమట, (వయా) విజయవాడ. వెల రు 0-8-0

'సంఘం' అనేది ఒకవారపత్రిక. ఇది నాస్తికత్వాన్ని ప్రచారం చేస్తుంది. దీని సంపాదకులు గోపరాజు రామచంద్రరావుగారు విద్యాధికులు; విశ్వవిద్యాలయ పట్టభద్రులు. వీరు చిరకాలంగా నాస్తికత్వ ప్రచారం చేస్తున్నారు. ఆ ప్రచారాన్ని కాలేజీ అధికార్లు అంత్యం చేసేదాకా కాలేజీలో లెక్చరర్‌గా ఉన్నవారు. వీరి నాస్తికత్వం వ్యతిరేకవాదంగాదు; అసలు కేవలం వాదమేగాదు; ఆచరణాత్మకమైన కార్యక్రమమని వీరంటారు; సత్ప్రవర్తన అని దానినిర్వచనం. వీరు అట్లా ఆచరించి సత్ఫలితాలుచూపి పరమఆస్తికుడైన గాంధీజీతో సన్నిహిత సంబంధం యేర్పరచుకున్నారు. ఈ తృతీయ వర్షారంభ సంచికలో గాంధీజీకి తనకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు సంభాషణలు, ఉదహరిస్తూ, వివరిస్తూ 'గోరా' గారు (రామచంద్రరావు గారట్లా వ్యవహరింపబడుచున్నారు) ఇంగ్లీషులో వ్రాసిన గ్రంథం పూర్తిగా తర్జుమా అయి ప్రకటింపబడినది. గోరాగారు తమ నాస్తికత్వాన్ని మేలైన ఆస్తికత్వం అనే (గాంధీ) ఒరిపిడి రాయిమీదగీచి దాని మేలిమిని ప్రపంచానికి చూపడానికి యత్నించారు. ఆ యత్నంలో ఎంతవరకు సఫలం చెందారు అనేది ఆ గ్రంథం ఆమూలాగ్రంచదివి ఎవరికివారు తెలుసుకోవలసినది. ఇంకా 'నాస్తికత్వం' ఇన్నాళ్లు ఎంతెంతపనులు చేసింది తెల్పేవ్యాసాలు చాలా ఇందులో ఉన్నవి. నాస్తికత్వమంటే ఉజ్వలమైన సత్ప్రవర్తన అని ఆయన నిర్వచించి సాధిస్తున్నప్పుడు దాని నంగీకరింపజాలనివాళ్లుకూడా ఆక్షేపింపలేరు గదా. శీలచ్యుతి బాహుళ్యంగాసాగే ఈ రోజులలో సత్ప్రవర్తన ప్రచారమేగాక, సాధనగూడ కావిస్తున్నప్పుడు - నాస్తికత్వపుగురువులైనా - "ఆవుల మళ్లించినవాడు అర్జునుడు" అని 'గోరా'గారి నందరు అభినందిస్తారు. మామూలు వారపత్రికలవలె పుటలుత్రిప్పి పారేయదగినదికాదిది; జాగ్రత్త పెట్టుకొని పలుమారు చదువదగినది; నెమరువేయదగినది.

విద్యాప్రభ : సంపాదకుడు : చిరంజీవి ఎం. ఏ. ఆచారి. జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా. విడిపత్రికవెల - రు 0-3-0

ఇది ఆ వూరి 5-వ ఫారము విద్యార్థులు ప్రకటించే కథలమాసపత్రిక. సైక్లోస్టయిల్ పత్రిక. ఇందులో విస్తారంగా విద్యార్థులు వ్రాసేవ్యాసాలు కథలు మాత్రమే ప్రచురమవుతున్నవి. పజిల్స్‌కూడా ఉన్నవి.

ఈ పత్రికా నిర్వహణం విద్యార్థుల ఆసక్తి, శ్రద్ధ, దీక్ష తెల్పుతున్నది. విద్యార్థులందరు దీనిని ప్రోత్సాహించదగును.

సౌభాగ్య : ప్రత్యేక వార్షిక సంచిక : మద్రాసు ప్రభుత్వ స్త్రీ జనాభ్యుదయ శాఖ, గవర్నమెంటు హౌస్, మౌంటురోడ్డు, మద్రాసు. వెల 0-8-0

మద్రాసు ప్రభుత్వ స్త్రీ జనాభ్యుదయశాఖవారు "సౌభాగ్య" అనే తెలుగుపత్రికను 5 సం॥లుగా ప్రకటిస్తున్నారు. ఇది ఆరవ సం॥పు ప్రథమ సంచిక. ప్రత్యేక వార్షిక సంచికగా ప్రచురింపబడినది. తెలుగులో సుప్రసిద్ధ రచయితలైన పలువురు స్త్రీలు, పురుషులు చక్కని వ్యాసములు, కథలు పాటలు పద్యాలు, ముగ్గులు ప్రచురించినారు. అన్నియు స్త్రీల కుపయుక్తమైన రాజకీయార్థిక సాంఘిక భాషా విషయమైనవిగానున్నవి. మద్రాసు ప్రభుత్వమువారు తెలుగువారికి, తెలుగుభాషకు ప్రోత్సాహమును తగినంత ఇవ్వడములేదు అనే అపోహను ఈ పత్రిక అసత్యవాద మొనర్చుచున్నది. సమర్థులైన అధికార్లు శ్రద్ధతో పనిచేస్తే తెలుగువారికి, తెలుగుభాషకు అనేక రకాల సేవచేయడానికి ఈ ప్రభుత్వం రెక్కల చాటునే చాలా తావున్నదని ఈ సంచిక ఋజువు చేస్తున్నది. ఈ ప్రత్యేక సంచికతోసహా సాలుచందా రు. 2-0-0 లు పంపితే - ఈ సంవత్సరం అంతా ఈ మాసపత్రిక వస్తుంది. ఈ చందా నామమాత్రమే అంటే పత్రిక అసలు విలువకు చాలిందికాదు. స్త్రీల విజ్ఞాన వికాసాలకు తోడ్పడడానికేఇట్లా నిర్ణయించినట్లు తోస్తుంది.

శ్రీ వికృతినామ సం॥ర మాఘ, ఫాల్గుణ మాసములు.

	16	శు	ద 33-52 మృగ 45-52 దివి 23-25
	17	శ	ఏ 38-26 ఆర్ద్ర 51-37 దివి 10-1 సర్వేషాం భీష్మైకాదశి
	18	ఆ	ద్వా 42-53 పున 56-52 దివి 25-20 భీష్మద్వాదశి
	19	సో	త్రయో 46-7 పుష్య 60-10 దివి 19.35
	20	మం	చతు 48-35 పుష్య 2-57 దివి 7-46
	21	బు	○ పూర్ణి 50-17 ఆశ్లే 6-23 రావి 8-45
ఫిబ్రవరి నెల	22	గు	కృ॥పా॥ 51-9 మఘ 9-11 రావి 0-39
	23	శు	వి 49-7 పుబ్బ 10-42 దివి 27-35
	24	శ	త 48.9 ఉత్త 10-56 రావి 2-17
	25	ఆ	చ 44-50 హ 9-27 దివి 29.5 అమృతసిద్ధియోగం
	26	సో	పం. 40-7 చిత్త 7-42 దివి 20-59
	27	మం	ష 34.2 స్వా 4.36 దివి 17-50
	28	బు	స 28-51 విశా 0-48 అనూ 56-11 దివి 10-4
	1	గు	అ 23-36 జ్యే 52-31 హ 14-19 దివి 9-15 సీతాష్టమి
	2	శు	నవ 18-14 మూల 48-9 దివి 10-18. గురుమౌఢ్యం.
1951 సం॥	3	శ	ద 12-39 పూషా. 43-19 దివి 10-1 స్మార్తానామేకాదశి.
	4	ఆ	ఏ 6.47. పుష్య 55-17 దివి 2.5 మధ్వవైష్ణవానామేకాదశి.
	5	సో	త్ర 54-42 శ్రవ 37-10 రావి 17-4.
	6	మం	చ 51-52 ధని 35-28 రావి 23-12 మహాశివరాత్రి
	7	బు	● అమా. 49.31 శత 34-16. రావి 20.50. పిండపితృయజ్ఞం.
			ఫాల్గుణ మాసం
	8	గు	పా 48-1 పూ.భా 34-34 రావి 30-8.
	9	శు	వి 49-11 ఉ.భా. దివి 24-30. చంద్రోదయం.
	10	శ	త 49-36 రే 38-37 దివి 7-18.
మార్చి నెల	11	ఆ	చ 52-15 అశ్వ 42-29 రావి 2-22
	12	సో	పం 56-13 భర 47-26 దివి 8.27.
	13	మం	ష 60-10 కృ 53-14 దివి 20-19
	14	బు	ష 1.31 రో 59-38 రావి 7-52
	15	గు	స 6-25 రో 5 దివి 13-17.

Printed and Published by Dr. S. Seshagiri Rao at the Lodhra Press, Kesari Kuteeram Ltd
15, Westcott Road, Royapettah, Madras. Editor : Dr. K. N. Kesari.

లోధ్ర

Lodhra Press, Royapettah, Madras.